ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 30.06.2024 | సంపుటి : 10 సంచిక : 351 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## హైదరాబాద్‌తో పోటీపడేలా
# వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం
## హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దుతాం



- ఇన్నర్,ఔటర్‌రింగ్ రోడ్లు, ఏయిర్‌పోర్టు నిర్మాణం కోసం సత్వరమే భూసేకరణ
- వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయండి
- నగరంపై ఇక ప్రత్యేక దృష్టి సారిస్తా
- స్మార్ట్‌సిటీ పనులను వేగవంతం చేయాలి
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

వరంగల్ బ్యూరో(జనంసాక్షి): వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని

మిగతా 2లో..

### టెక్స్‌టైల్‌పార్కు అభివృద్ధికి కృషి
- భూములిచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం
- సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సీఎం ఆదేశం

2లో




కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్కును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రు లు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

# బాంబు పేల్చిన నితీశ్



### ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీ ఇవ్వండి
### కొత్తమెలికతో ఎన్డీయేలో మొదలైన దడ

జనతాదళ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈమేరకు తీర్మానం



దిల్లీ(జనంసాక్షి): కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీ మోదీ సర్కారుకు గట్టి మెలిక పెట్టింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా కాకముందే తమ డిమాండ్లకు తెరతీసింది. తమ రాష్ట్రం బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని అడిగింది. ఈమేరకు పార్టీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసింది. జనతాదళ్ జాతీయ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఇందులో బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకొచ్చిన తీర్మానాన్ని పార్టీ ఆమోదించింది. దీంతోపాటు ప్రశ్నపత్రాల లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్ష విధించాలని

మిగతా 2లో..

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు
# డీఎస్ ఇకలేరు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విడిచిన తుదిశ్వాస • పలువురు ప్రముఖుల సంతాపం

నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు • హాజరు కానున్న సీఎం రేవంత్, మంత్రులు



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్.. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు తుదిశ్వాస విడిచారు.దీంతో బంజారాహిల్స్ లోని ఆయన స్వగృ హానికి భౌతిక కాయాన్ని తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు పార్టీ నాయకులు,


మిగతా 2లో..

# సరిహద్దుల్లో విషాదం

చైనా బోర్డర్‌లో సైనిక విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు

నీటి వరద ఉధృతికి కొట్టుకుపోయిన యుద్ధ ట్యాంక్

ఐదుగురు జవాన్లు గల్లంతు



10లో

# విశ్వవిజేతగా భారత్
### టీ 20 ప్రపంచకప్ మనదే • ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం



టీ20 ప్రపంచకప్‌ను టీమ్ ఇండియా కైవసం చేసుకుంది. దక్షిణాఫ్రికాతో రసవత్తరంగా జరిగిన ఫైనల్లో 7 పరుగుల తేడాతో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేసింది. ఫైనల్లో కోహ్లి (76; 59 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన సఫారీ జట్టు 169 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. క్లాసెన్ (52) అర్ధశతకం, డికాక్ (39), స్టబ్స్ (31) రాణించారు. భారత బౌలర్లు హార్దిక్ 3, అర్ష్‌దీప్ 2, బుమ్రా 2, అక్షర్ 1 వికెట్ తీశారు.





## బంగాళాఖాతంలో
# అల్పపీడనం

తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు

మిగతా 10లో..





ఆదిలాబాద్ మాజీ ఎంపీ
# రామేశ్ రాథోడ్ మృతి

సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు

2లో

## రహదారుల నిర్మాణంలో కేంద్రానికి
# పలు ప్రతిపాదనలు

విజయవాడ-జగదల్‌పూర్ హైవేలో మార్పులు కోరాం:మంత్రి తుమ్మల



ఖమ్మం(జనంసాక్షి):విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రహదారుల నిర్మాణంలో కేంద్రానికి పలు ప్రతిపాదనలు పెట్టినట్లు చెప్పారు. "ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తునందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరాం. ఖమ్మం చుట్టూ రింగ్‌రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశాం. గత ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేక రింగ్‌రోడ్డును పక్కన పెట్టేసింది. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం వరకు.. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకి ప్రతిపాదనలు పంపించాం" అని మంత్రి తెలిపారు. కోదాడ-ఖమ్మం మధ్య రూ.1.039 కోట్లతో నిర్మించిన 32 కి.మీ రహదారి ఆగస్టు 30 కల్లా అందుబాటులోకి వస్తుందన్నారు. ఖమ్మం-కొరివి మధ్య రూ.445 కోట్లతో 37 కి.మీ రహదారి నిర్మాణానికి గతంలోనే అనుమతులిచ్చామని తెలిపారు. దీని నిర్మాణానికి మరో రెండేళ్లు పడుతుందని వెల్లడించారు.

# మహిళలకు తీపికబురు

- ఆర్థికచేయూత దిశగా ప్రభుత్వం చర్యలు
- గ్రామాల్లో మీ సేవ కేంద్రాల అప్పగింత
- శిక్షణతోపాటు, రుణమంజూరుకు కసరత్తు

హైదరాబాద్(జనంసాక్షి): స్వయం సహాయక సం ఘాలకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర

మిగతా 2లో..

# నిబంధనల మేరకే ఒప్పందాలు

అవసరాల మేరకే విద్యుత్ కొనుగోళ్లు • జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు జగదీశ్‌రెడ్డి లేఖ



హైదరాబాద్(జనంసాక్షి):భారాస హయాంలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ కొనుగోళ్ల విషయంపై విచారణ జరుపుతోన్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉన్న విద్యుత్ అవసరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ వాతావరణం దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. 2003 కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడే ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది దోహదపడిందేగానీ, ఎలాంటి

మిగతా 2లో..



# నెహ్రూ విధానాలు భేష్

పంచశీల ఒప్పందంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రశంసలు

బీజింగ్(జనంసాక్షి): వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదానికి సంబంధించి భారత్‌తో ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత విదేశాంగ విధానంలో ప్రధానమైన పంచశీల ఒప్పందాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలకడానికి ఆ ఐదు సూత్రాలు మెరుగ్గా పని చేస్తాయన్నారు. భారత్ - చైనా మధ్య కుదిరిన ఒప్పందాన్ని 'పంచశీల ఒప్పందాని'కి 70 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా బీజింగ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ ఒప్పందం అనివార్యమైన చారిత్రక పరిణా మం. శాంతి, అభివృద్ధికి ఈ ఐదు సూత్రాలు సమాధానమిచ్చాయి. చైనా- భార త్, చైనా- మ యన్మార్‌తో సంయుక్త ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా

మిగతా 2లో..

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
# పోస్టుల భర్తీ

జులై 4 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ : టీజీపీఎస్సీ

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. జులై 4 నుంచి 8వ తేదీ వరకు టీజీపీఎస్సీ కార్యాలయంలో ఎంపిక చేసిన అభ్యర్థులకు

మిగతా 2లో..



# కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

జులై 12 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీకి, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్లైంది. కేజ్రీవాల్‌ని మరి తీహార్ జైలుకు తరలించనున్నారు.

మిగతా 2లో..

### ఆస్పత్రికి వచ్చినవారు

# నవ్వుతూ వెళ్ళాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**వరంగల్ ఈస్ట్, జూన్ 29 (జనంసాక్షి)**

వివిధ సమస్యలతో అనారోగ్యంతో హాస్పటల్ కు వచ్చిన రోగులు తిరిగి నవ్వుతూ వెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వరంగల్ హంటర్ రోడ్ లోని మెడికవర్ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య బలోపేతం చేయడమే కాకుండా మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ అతిపెద్ద నగరం అన్నారు. ఇక్కడ మెడికవర్ హాస్పిటల్ ఇక్కడ నెలకొల్పడం సంతోషకరమన్నారు. ఈ హాస్పిటల్ యాజమాన్యం రోగులకు మంచి వైద్యం అందించి మంచి సేవలు చేస్తారని నమ్మకం తనకున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ కొండ సురేఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేమ్ నరేందర్ రెడ్డి మేయర్ గుండు సుధారాణి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తోపాటు మెడికవర్ హాస్పిటల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ, హరికృష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి, సిద్ధారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బాంబు పేల్చిన నితీశ్

డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక, కఠినచట్టం చేయాలని కోరింది. బిహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని రాష్ట్ర కేబినెట్ గతేడాది నవంబరులో ఆమోదించింది. అయితే, అప్పటికి నీతీశ్ కుమార్.. ఆర్జేడీ, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. ఈ ఏడాది జనవరిలో ఈ కూటమికి గుడ్‌బై చెప్పిన సీఎం.. మళ్లీ భాజపా గూటికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా మారారు. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా జేడీయూ ఉంది. ఈ క్రమంలోనే 'ప్రత్యేక హోదా' అంశాన్ని నీతీశ్ పార్టీ తాజాగా లేవనెత్తడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం అనంతరం జేడీయూ సీనియర్ నేత ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. "బిహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీ కాదు. రాష్ట్ర వృద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ" అని అన్నారు. ఇక, ఇదే సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సీనియర్ నేత సంజర్‌ఝాను ఎన్నుకొన్నారు.

### ఆదిలాబాద్ మాజీ ఎంపీ

# రామేశ్ రాథోడ్ మృతి

**ఆదిలాబాద్(జనంసాక్షి):** ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్(59) కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకువస్తుండగా.. మార్గమధ్యంలో ఇచ్చోడ వద్ద తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని ఉట్నూర్‌కు తరలించారు. రమేష్ రాథోడ్ మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. తెదేపా తరఫున 1999లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా రమేష్ రాథోడ్ ఎన్నికయ్యారు. 2009లో ఆ పార్టీ నుంచి ఆదిలాబాద్ ఎంపీగా గెలుపొందారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెదేపా నుంచి భారాసలో చేరారు. అనంతర పరిణామాల్లో కాంగ్రెస్‌లో చేరి 2019లో ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత భాజపాలోకి వెళ్లారు. ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. శనివారం ఉదయం ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆయన మరణించారు. శుక్రవారం రాత్రి రమేశ్ రాథోడ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. అయితే శనివారం ఉదయం మెరుగైన వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఆ క్రమంలో ఆయన మృతి చెందారు. ఖానాపూర్ ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గానే కాకుండా లోక్‌సభ సభ్యుడిగా రమేష్ రాథోడ్ పని చేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో రమేశ్ రాథోడ్ కీలక నేతగా పని చేశారు. ఆయన స్వస్థలం నార్నూర్ మండలం తాడిహాత్నూర్. రాతోడ్ మృతికి సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన మృతి తెలంగాణకు తీరని లోటని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయ నేత అని అన్నారు. మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకుడు రమేశ్ రాథోడ్ మృతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమేశ్ రాథోడ్ బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ చాలా ఉత్సాహంగా పార్టీకోసం కష్టపడ్డారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. జడ్పీటీసీగా ప్రస్థానం ప్రారంభించి.. జడ్పీచైర్మన్ గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిరంతరం ప్రజలతో గడపడానికే ఇష్టపడే వారన్నారు. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడే.. రమేశ్ రాథోడ్ ఇకలేడనే వార్త బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మిృథి పార్టీకి తీరని లోటని బిజెపి ఎంపి లక్ష్మణ్, మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది దిగ్భ్రాంతి కలిగించే విషయమని అన్నారు.

# మహిళలకు తీపికబురు

వ్యాప్తంగా గ్రామాల్లో మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ సేవ, మీ సేవ పేరుతో కేంద్రాలను మంజూరు చేస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ సేవలు అందడంతో పాటు వాటి నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు కూడా ఆర్థికంగా లాభం పొందనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 4525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. అయితే వీటిలో మూడు వేల వరకు పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. పన్నెండు వేలకుపైగా పంచాయతీలు ఉంటే.. వెయ్యి గ్రామాల్లోనే మీ సేవ కేంద్రాలున్నాయి. ఈ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్న పనులకు కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వీటిని కేటాయించాలని నిర్ణయించింది. గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు పెట్టుకునేందుకు స్వయం సహాయ సంఘాలకు రెండున్నర లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారు. ఈ ధనంతో ఈ సేవ కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తారు కాబట్టి.. ఆ కేంద్రాలకు అవసరమైన స్థలం కూడా ప్రభుత్వ భవనాలలోనే లభ్యతను బట్టి కేటాయించే అవకాశం ఉంది. ఇంటర్ పాసైన వారిని ఆపరేటర్లుగా పని చేసేందుకు శిక్షణ ఇప్పిస్తారు. మీ సేవ అధికారుల పర్యవేక్షణలో ఇవి పని చేస్తాయి. మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఆగస్టు 15నాటికి గ్రామాల్లో మీసేవ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. మహిళల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల మహిళాశక్తి క్యాంటీన్లను కూడా ప్రారంభించారు. నే ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ పర్యటనలో రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. మహిళా సంఘాలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రేవంత్ సర్కార్ క్యాంటీన్




# హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

ఆదేశించారు. హైవేలను అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్కును అనుసంధానించాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో భాగంగా భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయాలని, నాలాలు ఆక్రమణలకు గురికా కుండా చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన.. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు సీఎస్ శాంతికుమారి,డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల అంచనాల వ్యయం ఎందుకు పెరిగిందని అధికారులను ప్రశ్నించారు. ఈపీసీ పద్ధతిన పనులు చేపడుతున్నందున అలా పెంచే వీలు లేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల విలువ అంచనాల పెంపుపై ప్రత్యేక రిపోర్టు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ 2050 సంవత్సరం వరకు డిజైన్ చేయాలని సూచించారు. సమగ్ర వివరాలతో డిజైన్ రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ లో హైదరాబాదులో ఉన్న నిలోఫర్ ఆస్పత్రి లాగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. మమునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 9 నాటికి కాళోజి కళాక్షేత్రం నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. పనులు పూర్తి చేసి ప్రారంభించ డానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో ఆపరేషన్లు ఇతర వైద్య సేవలకు నిమ్స్ లో అందిస్తున్నట్లుగా ఎంజీఎం ఆస్పత్రిలో ఎన్ఓసి ఇచ్చే అంశంపై పరిశీల జరుపుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు, వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు సిబ్బందికి తగిన పారితోషికం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. స్కూల్ విద్యార్థుల యూనిఫాంలో సంబంధించిన పెండింగ్ బిల్స్ ఉంటే వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉందని ఈ విషయాన్ని చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందిరా మహాశక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సమగ్రంగా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో సమగ్ర వివరాలతో ప్రణాళిక రూపొందించాలని వరంగల్ నగర అభివృద్ధికి 6115 కోట్ల నిధులు అవసరమని ప్రాథమికంగా గుర్తించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం స్వశక్తి మహిళలకు 518 కోట్ల 71 లక్షల 20వేల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు.

# టెక్స్‌టైల్‌పార్కు అభివృద్ధికి కృషి

**భూములిచ్చిన రైతులకు**
**ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం**
**సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని**
**అధికారులకు సీఎం ఆదేశం**

**వరంగల్ ప్రతినిధి జూన్ 29 (జనంసాక్షి):** టెక్స్టైల్ పార్కు కు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల స్థలాలు మాత్రమే ఇస్తామని ప్రకటించిందని ప్రస్తుతం వారికి ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు అధికారులకు ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట పరిధిలోని టెక్స్టైల్ పార్క్ పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును ప్రత్యేక జోన్గా అభివృద్ధి చేసి సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాంత పురోభివృద్ధికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు మొక్కలు నాటిన అనంతరం మంత్రి పార్క్ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు, పార్కు ప్రాంతంలో 1200 కు పైగా ఇల్లన్ నిర్మిస్తే ప్రత్యేక గ్రామపంచాయతీగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సాగు తాగు నీటి వనరుల కోసం ఏర్పాటు చేయాల్సిన అన్ని వనరులు సమకూర్చేలా ప్రత్యేక గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు అన్ని వనరులు సమకూర్చేలా ప్రత్యేక గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు యంగ్ వన్ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి దోహదపడతామని ముఖ్యమంత్రి కి హామీ ఇచ్చారు. పార్క్ సమీపంలో వర్షపు నీరు నిల్వ చేయడానికి చెరువు నిర్మాణం చేపడితే నీటి స్టోరేజ్ని ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్నటువంటి ఇతర చెరువులకు గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగునీటిని పరిష్కరించుకోవచ్చు అన్నారు. నీటి వనరుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ ధనసరి అనసూయ సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంపీ కడియం కావ్య మేయర్ గుండు సుధారాణి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్ సత్య శారదా దేవి అధికారులు కాకతీయ మెగా టెక్స్టైల్ ప్రతినిధులు పాల్గొన్నారు..

### వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్

# పోస్టుల భర్తీ పక్రియ

సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి 8 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పక్రియ ప్రారంభమవుతుందన్నారు. జులై 3వ తేదీ నుంచి ఆప్షన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. గతేడాది జులై నెలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో నిర్వహించారు. క్లాస్-ఏలో 170, క్లాస్-బీలో 15 ఉద్యోగాలకు 1,172 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్లాస్-ఏ ఉద్యోగాలకు ఉదయం పేపర్-1 పరీక్షకు 835 మంది హాజరయ్యారు. పేపర్-2ను 810 మంది రాశారు. క్లాస్-బీ ఉద్యోగాల నియామక పరీక్షకు 103 మంది హాజరయ్యారు.

### నెహ్రూ

# విధానాలు భేష్..

గత నాయకత్వం చేర్చింది. దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని సంయుక్తంగా పిలుపునిచ్చింది" అని జిన్‌పింగ్ గుర్తుచేశారు. "మొదట ఈ పంచశీల ఒప్పందం ఆసియాలో పుట్టింది. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. 1960ల్లో మొదలైన అలీనోద్యమానికీ ఈ ఐదు సూత్రాలు మార్గదర్శకంగా నిలిచాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈ సూత్రాలు ఓ ప్రమాణాన్ని నిర్దేశించాయి. వర్తమాన సంఘర్షణలను అంతం చేయడంలోనూ ఇవి ఉపయోగపడతాయి. ప్రపంచ భద్రత కోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ ఇనిషియేటివ్‌లోనూ ఈ విధానాలను అనుసరించాలనుకుంటున్నాం" అని చైనా అధినేత వెల్లడించారు.పొరుగు దేశాలకు సంబంధించి ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో భారత్ - చైనా మధ్య ఈ ఒప్పందం కుదిరింది. 1954లో ఇరు దేశాల అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ చౌ-ఎన్‌లై దీనిపై సంతకాలు చేశారు. 1960లో నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయి. సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించడం. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం. దాడులు, ఆక్రమణలకు దిగకపోవడం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం.అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషి చేయడం. పొరుగు దేశాలతో శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహించడం

### కేజ్రీవాల్‌కు 14 రోజుల

# జ్యుడిషియల్ కస్టడీ

అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి.

### నిబంధనల మేరకే ఒప్పందాలు

నష్టం జరగలేదని తెలిపారు. భద్రాద్రి విద్యుత్ కేంద్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణం విషయంలో అప్పుడు ఉన్న చట్టాలకు, నిబంధనలకు లోబడే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్‌ఈఎల్ ముందుకురావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొనే నల్గొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

# డీఎస్ ఇకలేరు

అనంతరం నిజామాబాద్ పట్టణానికి తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సొంత నియోజకవర్గమైన ఇందూరు పట్టణంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులు కూడా వెల్లడించారు.పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం డీఎస్ భౌతిక కాయాన్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్‌కు తరలించున్నారు. డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నేత కెటిఆర్, తదితరులు డిఎస్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు.

**డిఎస్ మృతిపట్ల ప్రధాని మోడీ,సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పనిచేసిన డీఎస్.. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తుచేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింప జేసిన కీలక నేతల్లో డీ.శ్రీనివాస్ ఒకరని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డీఎస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పీసీసీ అధ్యక్షుడిగా డీఎస్ సేవలు గుర్తు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్?, వారి కుటుంబసభ్యులకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఆయన భౌతికకాయానికి నివాళు లర్పించారు.ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీఎస్ మృతిపట్ల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. డీఎస్ పార్థివదేహానికి మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాళులు అర్పించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డి.శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, డీఎస్ గొప్ప నాయకునిగా ఎదిగారని కొనియాడారు. సామాన్య స్థాయి నుంచి పీసీసీ అధ్యక్షుడు, మంత్రిగా పని చేసే స్థాయికి ఆయన ఎదిగారని గుర్తు చేశారు. డీఎస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు. సీనియర్ నేత, మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మృతిపట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని చెప్పారు. 2004-2009లో అసెంబ్లీలో వారందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని, బీజేపీ ఎంపీ అరవింద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆదివారం ఉయదం నిజామబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు.

**కెసిఆర్ సంతాపం**

మాజీ మంత్రి డి శ్రీనివాస్ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు శనివారం తెల్లవారుజామున 3 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. 2004, 2009లో మంత్రిగా సేవలందించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. ఆయన పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నసమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అంతా ఆయనను డీఎస్ అని పిలిచేవారు. ప్రస్తుతం ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంట్లోనే ఉంచారు. సాయంత్రం నిజామాబాద్ ప్రగతినగర్‌లోని ఆయన నివాసానికి పార్థివదేహాన్ని తరలించనున్నారు. డీఎస్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహిం చనున్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం నన్ను ఎంతగానో బాధించిందని పేర్కొన్నారు.

**నేడు నిజామాబాద్‌లో అంత్యక్రియలు**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలకు ఆదివారం సిఎం రేవంత్ సహా కాంగ్రెస్ ప్రముఖులు హాజరు కానున్నారు. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్.. తెల్లవారు జామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. అయితే కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థీవదేహంపై పార్టీ కండువా, జెండా కప్పి కాంగ్రెస్ నేతలు గౌరవించారు. డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని ఆయన స్నేహితులు చెబుతున్నారు.కాగా.. డీఎస్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం నిజామాబాద్‌లో డీ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.డీఎస్ అంత్యక్రియల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. నిజామాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

### కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు

**మరో రెండు నెలలు కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెలతో పీసీ ఘోష్ కమిషన్ గడువు పూర్తికానుంది. విచారణ కొనసాగుతోన్న నేపథ్యంలో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. కమిషన్ ముందు విచారణకు హాజరైన ప్రాజెక్టుకు సంబంధించిన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సీఈలు, ఇతర ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన విచారణ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్(ఆర్&బి)**

టెండరు నోటీసు

Nit NO.EE/R&B/MNCL/2/1/2024-25 Dt:25.06.2024

మంచిర్యాల జిల్లాలో గల కాజీపేట-బల్లార్ష సెక్షన్ వద్ద గల బ్రిడ్జీ నం.165ఏ 2 వరుసల ఆర్‌వోబీ నిర్మించుట, బెల్లంపల్లి-మందమర్రి మధ్య మూడవ బీజీ లైన్ నిర్మించుట.(కోల్‌బెల్ట్ రోడ్డులో శ్రీరాంపూర్-మందమర్రి మధ్య 18/8-10 వద్ద) (ఉపపని: శ్రీరాంపూర్ వైపు జంక్షన్ అభివృద్ధి పనులు చేయుట) రెండవ పిలుపు. అంచనా విలువ రూ.6.50 లక్షలు.బిడ్లు స్వీకరించు చివరితేది: 08.07.2024 సా॥ 3.30 గం॥లకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 08.07.2024 సా॥ 4గం॥లకు. ఫోన్: 08736-252098 మిగతా వివరాలకు https://eprocurement.gov.in లో చూడగలరు.

**ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు(ఆర్ & బి) డివిజన్,మంచిర్యాల**

DIPR No.202-DP/CL/ADVT/1/2024-25

# రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయ అభివృద్ధికి ప్రణాళిక

- మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు
- ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం..
- దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు



**వరంగల్ బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :** రూ. 30 కోట్లతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని దేవాదాయ, ధర్మాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు వెల్లడించారు. శనివారం ఉదయం వరంగల్ లోని భద్రకాళి ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు కమిషనర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదమంత్రోత్సారాణాల మధ్య ఆశీర్వచనలు ఇచ్చారు. కమిషనర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కమిషనర్ కు ప్రసాదం అందజేశారు. అనంతరం దేవాలయం అభివృద్ధిపై కమిషనర్ అర్చకులతో చర్చించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అర్చకులు, ఆలయ అధికారులు కమిషనర్ ను కోరారు. ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ 30 కోట్ల నిధులతో భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం ఆలయం పక్కన ఉన్న భూమిని పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాలు శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జే రాములు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కిరణ్మయి, దేవాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ఇంతటి నిర్బంధమా?

- గృహ నిర్బంధంపై బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి



**వరంగల్, జూన్29 (జనంసాక్షి) :** ప్రజా పాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకు అని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ అంక్షలు ఎందుకు అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఏనుగుల రాకేశ్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. రాకేశ్ రెడ్డి సహా 40 మంది మంది ముఖ్య కార్యకర్తల నిర్బంధించారు. దీంతో ప్రభుత్వం తీరుపై రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల పాలనకే ఇంత అభద్రతాభావమా.. ఇంతటి అరాచకమా? అని ఏనుగుల రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. తమకు కొట్లాడటం కొత్తకాదని తెలిపారు. కేవలం నిర్మాణాత్మక సూచనలను ప్రజల కోణంలో విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహా సగం కేబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓ ప్రైవేటు హాస్పిటల్ ఓపెనింగ్ కోసం ఎగవేసుకుని వస్తున్నారని.. అయినప్పటికీ వరంగల్‌కు సీఎం వస్తున్నాడన్న వాతావరణమే ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తన ప్రెస్ మీట్ తర్వాతే సీఎం పర్యటనలో మార్పులు వచ్చాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించేదాక సీఎం హోదాలో ఎలా పర్యటించాలో ఆయనకు తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కాకతీయ కళాతోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగించడంపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకతీయ కళా తోరణం రాచరిక దర్పం అన్న వ్యాఖ్యలు ఓరుగల్లు ప్రజలను తీవ్రంగా బాధించాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. కాబట్టి, సీఎం రేవంత్ రెడ్డి ఆ మాటలు వెనక్కి తీసుకొని, ఓరుగల్లు ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ దాటేలోగా కాకతీయ తోరణం తొలగింపుపై స్పష్టత ఇవ్వాలన్నారు. లేకపోతే, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులంతా రేవంత్ రెడ్డి ఇంటిముందు టెంటు వేసుకొని ధర్నా చేయాలని సూచించారు. లేదంటే మీ క్యాంప్ ఆఫీస్‌ల ముందు ప్రజలు కుర్చుకుంటారని చెప్పారు. కడుపు మీద కొట్టినా ఓర్చుకుంటాం. కానీ, మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ

- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మెరుగైన ఉద్యోగాలకోసం, అత్యధిక ఉద్యోగావకాశాలు గల లేటెస్ట్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్ పాస్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఈ క్రింది కోర్సుల్లో చేరేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 50 కి పైగా లేటెస్ట్ ఇంటర్నేషనల్ సాఫ్ట్వేర్ కోర్సులు: ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లార్నింగ్ , బిజినెస్అనలిటిక్స్ , దేవోప్స్ , ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, ప్రాజెక్ట్ మేనేజిమెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, జావా, ఒరాకిల్ లాంటి 50 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది,కోర్సు ఫీజులో 80 %రాయితీ, శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు **www.nationalskillacademy.in** వినియోగించాలని, జూలై 5 వరకు దరఖాస్తులకు చివరి గడువు అని నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి తెలిపారు.

# అపెండెక్స్ ఆపరేషన్ కోసం వస్తే ప్రాణమే పోయింది!

- డాక్టర్ నిర్లక్ష్యం వల్లే బాలిక మృతి అంటూ బాలిక కుటుంబ సభ్యులు ఆందోళన



**భైంసా, జూన్ 29 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా కుబీర్ మండల కేంద్రానికి చెందిన పల్లవి 14 మృతి చెందింది.నిన్న లక్ష్మీ-శంకర్ దంపతులకు కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.పెద్ద కుమార్తె అయిన పల్లవికి కడుపు నొప్పి అని ఆసుపత్రిలో చేరారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి అపెండెక్స్ అని తేలడంతో ఆపరేషన్ చెయ్యాలని కుటుంబీకులకు తెలియ జేయడతో వైద్యుల సూచన మేరకు ఆపరేషన్ చేస్తే రోగం తగ్గిపోతుందని చెప్పిన డాక్టర్ మాటలు విని పల్లవికి ఆపేరేషన్ చేయమని చెప్పారు.రాత్రి వైద్యులు చేసి రత్రాంగా పర్యవేక్షణలో ఉంచిన ఉదయం పది గంటల సమయంలో పల్లవి మృతి చెందింది.వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ పాపా మృతి చెందిందని కుటుంబీకులు ఆరోపిం చారు. ఆసుపత్రి ముందర రోడ్డుపై కుటింబికుకు బైటాయించారు. డాక్టర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ,డాక్టర్ పట్టా తొలగించాలని నినాదాలు చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల పల్లవి 14 మృతి చెందిందని కుటుంనికుల ఆరోపించారు.కుటుంబీకులు మాట్లాడుతూ డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే తమ పాపా మృతి చెందిందని, సాయి సుప్రియ ఆసుపత్రిని సీజ్ చేసి, రజినీకాంత్‌కు డాక్టర్ పట్టా తొలగించాలని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ రాజారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబీకులతో మాట్లాడారు.

# కాంగ్రెస్ పాలనపై అక్కసెందుకు?

- ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది
- మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో బండకేసి కొట్టినా ఇంకా బుద్ధి రాలేదా?
- పథకాలు ప్రకటించి మోసం చేయడం కేసిఆర్‌కే సాధ్యం
- నూరు ఆరైన ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చి తీరుతాం
- ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు వాస్తవాలను తెలుసుకోండి
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ నియంత పాలన మాకొద్దు కాంగ్రెస్ ప్రజా పాలన ముద్దు అని ప్రజలు ఒక్కసారి కాదు మొన్నటి పార్లమెంట్ ఎన్నికలతో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీని బండకేసి కొట్టినా బుద్ధిరాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శిస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుతూ ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఒక్కసారి గత బిఆర్ఎస్ పాలనలో ప్రజలను ఎన్ని రకాలుగా మోసం చేసింద్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం, ఐదు వందలకు గ్యాస్ సిలిండర్ అమలు జరుగుతున్నాయని ఆరు నూరైనా ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చే చిత్తశుద్ధి గల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇంఛార్జి మంత్రి ఎప్పుడు సమీక్ష చేయాలో బిఆర్ఎస్ నాయకులు నిర్ణయించేది కాదని ప్రజా పాలనలో ప్రజలకు ఎప్పుడు ఏది అవసరమో మాకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వనోల్లు రేషన్ కార్డులు ఇస్తలేరని మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ఉనికి కాపాడుకోవడం కోసం పాపం బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి తంటాలు పడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. విలేఖరుల సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, కుర్ర పోచయ్య, పోరండ్ల రమేష్, షబానా మహమ్మద్, షేక్ షేహెన్షా, కొట్టే ప్రభాకర్, గంగుల దిలీప్, పాంద్రాల లింగమూర్తి, దీకొండ శేఖర్ బాబు, మామిడి సత్యనారాయణ రెడ్డి, మిరాజ్, అష్రాఫ్, ఆమెర్, మాసుం ఖాన్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ఆరుగురు అధికారుల పదవీ విరమణ

- నలుగురు ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ , జూనియర్ అసిస్టెంట్
- పోలీసు అధికారులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (జనం సాక్షి) :** కరీంనగర్ కమీషనరేట్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు బాపు రెడ్డి స్పెషల్ బ్రాంచ్ 41 సంవత్సరాలు , కాశెట్టి కిషన్ 35 సంవత్సరాలు, పి.విజేందర్ ఆర్మ్డ్ రిజర్వు విభాగం 33 సంవత్సరాలు, ఎన్. లింబా 43 సంవత్సరాలు, బి. బాల్ రెడ్డి 34 సంవత్సరాలు, ఎం.ఎ. ముతాలిబ్ జూనియర్ అసిస్టెంట్ 37 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం రోజు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ... ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్నఅధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమీషనర్ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించి వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ , రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ గ్లాస్ కంపెనీ ప్రమాద మృతులకు రూ.40 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**హైదరాబాద్, జూన్ 29 (జనం సాక్షి) :** సౌత్ గ్లాస్ కంపెనీ ప్రమాద మృతులకు రూ.40 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. సౌత్ గ్లాస్ ప్రయివేట్ కంపెనీలో కంప్రెషర్ పేలి ఆరుగురు కార్మికులు మరణించడం, మరి కొంత మంది గాయపడడం చాలా బాధాకరమని, మరణాల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తున్నదని తెలిపారు. ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని తెలిపారు. వీరి మృతికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. తక్షణమే ఒక్కొక్క మృతుని కుటుంబానికి రు.40 లక్షలు, గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరంతా ఇతర రాష్ట్రాల వలస కార్మికులే కాబట్టి 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం వీరిని అన్ని విధాల ఆదుకోవాలని, అన్ని కంపెనీల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని కోరారు. ఇలాంటి ఘటనలు ఈ ప్రాంతంలో అనేకసార్లు జరిగినా, అధికారులు యాజమాన్యాల ప్రలోభాలకు లొంగి తనిఖీలు చేయడంలో విఫలమవుతున్నారని, తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపి, జాగ్రత్తలు పాటించని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజలపై రిజిస్ట్రేషన్ చార్జీలు అదనపు భారం వేయొద్దు

- ప్రభుత్వానికి వనపర్తి డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం విజ్ఞప్తి



**వనపర్తి, జూన్ 29 (జనంసాక్షి) :** ప్రభుత్వం ఆగస్టు ఒకటో తారీకు నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడానికి నిర్ణయించిందని, ప్రజలపై ఇలా అదనపు భారాలు వేయొద్దని ప్రభుత్వాన్ని వనపర్తి డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం విజ్ఞప్తి చేసింది. వనపర్తిలో విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, వనపర్తి రియల్ ఎస్టేట్ సంఘం ప్రతినిధి బొడ్డుపల్లి సతీష్ కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ప్రవేశ పెట్టడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని, గత ప్రభుత్వ హయాంలో కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు బాగా పెంచిందని, రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిని ప్లాట్లు అమ్ముడు పోలేని పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితులలో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజలపై అదనపు భారం మోపేందుకు సిద్ధమైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఎల్ఆర్ఎస్ ఎత్తివేస్తామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎల్ఆర్ఎస్‌పై దృష్టి సారించడం లేదు. కూలి పని చేసే ప్రజలు చిన్న ప్లాట్లను తీసుకొని వాటిని వివాహాలకు శుభకార్యాలకు విద్యాకర్చులకు ఉపయోగపడతాయని భావించిన ఎల్ఆర్ఎస్ వల్ల ప్లాట్లు విక్రయానికి నోచుకోక వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇట్లాంటి పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిని ఉందని, కేవలం హైదరాబాద్‌లాంటి నగరంలో ఉన్న రియల్ ఎస్టేట్ ను చూసి తెలంగాణ రాష్ట్రం మొత్తంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకున్నది అని అనుకోవడం చాలా తప్పు అని, రాష్ట్రంలో గల జిల్లా కేంద్రాలు అలాగే మండల కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా రియల్ ఎస్టేట్ రంగ పరిస్థితి క్షీణించిపోయిందని, ఇటువంటి పరిస్థితులలో రియల్ ఎస్టేట్‌పై ఆధారపడి రియల్టర్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు డాక్యుమెంట్ రైటర్లు వారి జీవనోపాధిని పూర్తిగా కోల్పోయారని, ఇప్పుడున్న ఈ రియల్ ఎస్టేట్ పరిస్థితులలో రిజిస్ట్రేషన్ చార్జీలు అదన భారంతో రియల్ ఎస్టేట్ రంగం క్షీణించి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా పూర్తిగా ప్లాట్లను కొనలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలపై అదనపు భారం వేయకుండా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పత్రికా సమావేశంలో దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు బందారు కుమారస్వామి, ఆదిలు, కృష్ణ గౌడ్, శివ ,జయరాం ,రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు లక్కాకుల రాము ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 29(జనంసాక్షి) :** గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి శ్రీజ తో కలిసి తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు, ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో , ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి, చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు. గ్రామస్థాయిలో రైతులు ఎక్కువగా ఎలాంటి పంటలను పండిస్తున్నారు దిగుబడి ఎంత వస్తుంది నూతన వంగడాలను సాగు చేస్తే రైతుకు మేలు జరుగుతుందా అనే అంశాలను కూడా నమోదు చేసుకోవాలని రైతుల పంట పొలాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పంటలు వేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుందో అనే విషయాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు , వెంకటాపురం, మండలాల మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి ముందున్న సవాళ్లు వెర్షన్ 3.0

**ప్రపంచ దేశాల్లో భిన్నంగా ఉండే దేశం ఏదైనా ఉంది అంటే అది ఒక్క భారతదేశం మాత్రమే అని చెప్పాలి, భిన్నత్వం లో ఏకత్వం లా ఉంటుంది, ఇక్కడ విభిన్న సంస్కృతులు ఆచారాలు సంప్రదాయాలు పద్ధతులు పాటించే వాళ్ళు ఉంటారు, ఎన్ని మతాలు కులాలు, ప్రాంతీయ అసమానతలు ఉంటాయి, ప్రజాస్వామ్య దేశం లో అతి పెద్ద దేశం మనదే అని చెప్పవచ్చు, గత రెండు పర్యాయాలు గా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం మూడోసారి కూడా మెజారిటీ లేక సంకీర్ణం తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు, మూడో సారి కూడా మోడీ నే ప్రధాని అయ్యారు, మరి ఎంటి ఈ సారి పాలన ఎలా ఉంటుంది అనేది ప్రశ్న, ఎలాంటి మార్పులు తీసుకువస్తారు అనేది తెలుసుకోవాలి.**

విద్యను బలోపేతం చేయాలి: ప్రపంచం లో ఏ దేశంలో అయిన మన భారతీయులు ఉంటారు, మన దేశం అక్షరాస్యత నేటికీ 76 శాతం మాత్రమే ఉంది, ఇది గత పదేళ్లుగా పెద్దగా మార్పులు చెందింది ఏమీలేదు, విద్యకు కూడా పెద్ద మొత్తంలో గతంలో బడ్జెట్ కేటాయింపులు చెప్పుకోదగ్గ చేయలేదు అని చెప్పవచ్చు, రోజూ రోజూ కి దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం దృష్ట్యా, ఎలాంటి మార్పులు లేవు, అభివృద్ధి చెందుతున్న దేశంలో మనది కూడా ఒకటి, ఉచిత విద్య మరియు నిరుద్యోగ కల్పన, వృత్తి కోర్సుల కల్పన కార్యక్రమాలు చేయాలి, ప్రపంచానికి విశ్వగుర్వు అన్న నినాదాన్ని నిలబెట్టాలి, కుటీర పరిశ్రమలు, కొత్తగా స్టార్టప్ లు పెంచుకొనే యువత కి మౌలిక సదుపాయాలు కల్పించాలి, వడ్డీలేని రుణాలు ఇప్పించాలి, విద్య అక్షరాస్యత ను పెంచే విధంగా నిరంతరం కృషి చేయాలి.

వైద్యాన్ని సేవలు పెంచాలి: ప్రధానంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కపించాల్సిన సదుపాయాల లో వైద్యం అని చెప్పాలి, గత మూడేళ్ళ క్రితం ప్రపంచాన్ని కుదిపేసిన మహమ్మారి కరోనా వల్ల ఎంతో మంది విగత జీవులుగా మారరు, కరోనా నీ తేలికగా తీసుకున్న ప్రభుత్వం ముందస్తు చర్యలు చేయలేదు, దానివల్ల ఎంతో మంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి, ప్రభుత్వ దవాఖానా లలో ఆక్సిజన్ కొరత ఎక్కువగా అయ్యి ఎన్నో ప్రాణాలు గాల్లో కలిశాయి, అయితే ఈసారి మోడీ ప్రభుత్వం చేయాల్సినవి వైద్యం సౌకర్యాలు పెంచాలి, పెరుగుతున్న జనాభా కి అనుకూలంగా వసతులు లేవు అని చెప్పవచ్చు, అదే విధంగా వైద్య ఆరోగ్య కళాశాల లు పెంచి, తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్యం అందించాలి, గతంలో చేసిన నిర్లక్ష్యం ఇప్పుడు పునరావృతం కాకూడదు అని చెప్పవచ్చు.



ఉపాధి అవకాశాలు: దేశంలో యువత ఉద్యోగాలు లేక ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు, గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కూడా కొన్ని రోజులు మాత్రమే పెట్టడం సమంజసం కాదు, దాని ద్వారా ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు, మోడీ ప్రభుత్వం గతంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసింది, అలా కాకుండా ఇంకా పని దినాలు పెంచే విధంగా చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో చక్కగా నడిచే పథకం ఇది, గ్రామాలే దేశానికి వెన్నుముక కాబట్టి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేయాలి, భారత దేశంలో సైన్స్ నీ అభివృద్ధి పరిచి సైన్స్ రంగాన్ని అభివృద్ధి పరచాలి, రోజుకు రోజుకు కి పెరుగుతున్న నిరుద్యోగం కి చెక్ పెట్టాలి, ఇది మోడీ కి ముందున్న సవాలుగా భావించాలి. వెర్షన్ 3.0 లో ఇవన్నీ చేసేవిధంగా చెయ్యాలి.

రైతులను ఆదుకోవాలి: ముఖ్యంగా రైతాంగం లేనిది దేశం లేదు, రోజూ రోజూ పెరుగుతున్న టెక్నాలజీ పుణ్యమా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, ఎందుకంటే శ్రామిక వర్గానికి పని లేకుండా పోతుంది, రైతులకు పండించిన పంట కు కూడా గిట్టుబాటు ధరలు లభించడం లేదు, ఇంకా రైతు ఏమి అభివృద్ధి చెందుతాడు, గతంలో మోడీ నల్లా చట్టాలు తెచ్చి రైతులను చాలా ఇబ్బందులకు గురి చేసిన సంఘటన మనకి తెలిసిందే మరల రైతులు తిరుగుబాటు చేయడం తో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది, కాబట్టి అలాంటివి మరల తీసుకురాకుండా ఉండాలి , రైతులు కు తక్కువ ధరలతో ఎరువులు విత్తనాలు అందించాలి, ప్రజల మీద భారం లేకుండా చేయాలి. కౌలురైతులకు కూడా కిసాన్ నిధి ద్వారా ప్రత్యేక ఫండ్ అందించాలి.

ప్రైవేటిజేషన్ తగ్గించాలి: దేశం మొత్తం కార్పొరేటు మిద నడుస్తున్నది ఇప్పుడు, గతంలో మోడీ ప్రభుత్వం ఆస్తులు లీజు కి ఇవ్వడం చేసినది చూశాం, ఒక పక్క ప్రభుత్వం ఆస్తులు కూడా కాపాడాలి, కాబట్టి మోడీ ప్రభుత్వం ఈసారి అయిన అభివృద్ధి లో భాగంగా దేశంలో ఉన్న సమస్యలు ను అధిగమించి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అవతరించే విధంగా చేయాలి, జై హింద్ జై భారత్

**-కిరణ్ ఫిషర్ అడ్వకేట్**
**సెల్: 7989381219**

# సింగరేణి పోరుబాట పడుతున్నది!

**తెలంగాణ గుండె కాయ అయిన సింగరేణి తన అస్థిత్వం కోసం, తన భవిష్యత్ భరోసా అయిన బొగ్గు బ్లాక్ ల కేటాయింపు కోసం మరో సారి పోరు బాట పట్టనున్నది. అందుకోసం కార్మికులు అంతా, కార్మిక సంఘాలు అంతా విడి విడి గా అయితే నేమి సిద్ధం అవుతున్నాయి. ఒకరు తక్కువ, మరొకరు ఎక్కువ అనేది ఇక్కడ ఏమి లేదు. అందరు ఒకే ఒక లక్ష్యం ను, డిమాండ్ ను ముందు పెట్టుకుని పోరాడుతున్నాయి. నల్ల బ్యాడ్జి ల తో నిరసనలు, సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు కూడ జులై 6 న ఇందుకోసం దీక్ష చేయనున్నట్లు, దశల వారి పోరాటంకు పిలుపు నిచ్చారు. జులై 5 న కోల్ బెల్ట్ బంద్ కు ఏఐటీయూసీ పిలుపునిచ్చింది. హెచ్ఎమ్మెఎస్, ఐఎఫ్టీయు, టిఎన్టియుసి, సింగరేణి ఉద్యోగుల సంఘం, ఏఐఎఫ్టియు, తదితర సంఘాలు జేఏసీ గా ఏర్పడి బొగ్గు బ్లాక్ల కోసం పోరాటం చేస్తున్నాయి.**





ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223






జులై 3 న ఈ జేఏసీ హైదరాబాద్ లోని ప్రెస్ క్లబ్ లో ఒక రౌండ్ టేబుల్ ను ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జులై 9 న గోదావరిఖని లో దీక్ష చేయనున్నారు. సీఐటీయూ విడిగా ఇదే బొగ్గు బ్లాక్ ల డిమాండ్ మీద ఆందోళనలు చేస్తున్నది. టీబిజీకెఎస్ ఇప్పటికే నిరసనలను ఇతర యూనియన్ ల మాదిరే తెలియ జేస్తూ వస్తున్నది. బిఎమ్మెస్ మాత్రం సింగరేణి వేలంలో పాల్గొనాలని కోరుతున్నది.సింగరేణి సంఘాలు గతంలో ప్రైవేటికరణకు వ్యతిరేకం గా, సర్వేస్ మైనర్ ప్రవేశంకు వ్యతిరేకం గా యూనియన్లు సమ్మెలు కూడ చేసిన దాఖలాలు సింగరేణి లో ఉన్నాయి. విప్లవ సంఘాలు, 'సాజాక్' ట్రేడ్స్ మెన్ సంఘాలు, ఫిల్లర్స్ అసోసియేషన్, ఎంటిఎస్ఏ, సిక్క, ఇలా దాదాపు 28 క్రాఫ్ట్ కార్మిక సంఘాలు అన్నీ కూడ సింగరేణి లో ప్రైవేటికరణ, కాంట్రాక్టికరణ కు వ్యతిరేకం గా పోరాటాలు చేసినవే,అంటే అతిషయోక్తి కాదు!ఒకరు ముందు, ఒకరు వెనుక అన్నట్లే గాని సింగరేణి లో ప్రతీ కార్మిక సంఘం ప్రైవేటికరణకు వ్యతిరేకం గా పోరాడినవే, కావడం సింగరేణి ప్రత్యేకత! దేవగౌడ పీఎం గా ఉన్నప్పుడు కూడ సింగరేణి నేతలు ఆయనను కలిసి సింగరేణి ని ప్రైవేట్ పరం చేయవద్దని కోరిన దాఖలాలు ఉన్నాయి.అయితే ఏ సందర్భంలోనూ ప్రజా ప్రతినిధులు అయిన ఎంపీ లు, ఎమ్మెల్యే లు ఇందులో కలిసి రాలేదు. ఐక్యంగా రాలేదు. ఏదో ఒకరిద్దరు తప్ప ఎవ్వరు కూడ గట్టిగా సంఘాలతో కలిసి నిలబడలేదు!

## సింగరేణి మనుగడ కోసం బ్లాకులు!


కనీసం మారిన పరిస్థితులలో ఇప్పుడైనా సింగరేణి మనుగడ కోసం, బొగ్గు బ్లాక్ లను మనవి మనకు వేలం లో పాల్గొనకుండా కేటాయించడం కోసం జరుగుతున్న ఆందోళన, పోరాటంలో కలిసి రావాలి. మద్దతు ఇవ్వాలి, పార్లమెంట్ సభ్యులు గా ఈ ప్రాంతం ప్రజల ఆకాంక్షల అమలు, సాధన కోసం కృషి చేయాలి. ప్రభుత్వ రంగం లోనే అత్యంత సీనియర్ అయిన సింగరేణి ని కాపాడుకోవాలి! పరిరక్షించుకోవాలి!వేలం చట్టంలోని ప్రభుత్వ రంగం వెసలు బాటును సింగరేణి కి, అటు కోల్ ఇండియా కు అమలు అయ్యే విధంగా, వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలి!ప్రజా ప్రతినిధులు, బొగ్గు బ్లాక్ల కేటాయింపు కోసం కృషి చేసి, సంస్థను నాలుగు కాలాల పాటు బతికే విధంగా చూడాలి. బొగ్గు బ్లాకులు వస్తేనే ఉద్యోగాలు వస్తాయి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు నెరవేరుతాయి,సంస్థకు లాభాలు వస్తాయి,అందులో కార్మికులకు లాభాల వాటా వస్తుందని గుర్తుంచుకోవాలి!దీనికి అంతా కారణం బొగ్గు గనుల విస్తరణ! విస్తరణ జరుగాలంటే, సింగరేణి సంస్థ లోని ప్రాస్పెక్టింగ్ విభాగం గుర్తించిన తెలంగాణాలోని బొగ్గు బ్లాక్ లు సింగరేణి కి దక్కినప్పుడే అది సాధ్యం అనేది, జగమెరిగిన సత్యం!

## వేలంలో పాల్గొనక తప్పదా?

కేంద్రం 2015 లో చేసిన చట్టం ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థ కూడ వేలంలో పాల్గొనాల్సిందే!అది కుదరదు, గత ప్రాక్టీస్ మాదిరే బొగ్గు బ్లాకులను సింగరేణి దరఖాస్తు చేసుకోగానే కేటాయించే పద్దతిని అమలు చేయాలని,కోరుతున్నారు. సింగరేణి అనేది 'అటామస్' అంతిమ నిర్ణయం సీఎండీ, డైరెక్టర్ లదే అనేది వాస్తవం! నిజం!మన బొగ్గు మనకు కావాలె! మన ఉద్యోగాలు మనకు కావాలె! అంటే కచ్చితంగా పోరు బాటే మార్గం! ఈ రోజు కాకుంటే రేపు ఏమీ మిగులదు!దొరుకదు!అదాని, అంబాని, లకు దాసోహం అంటున్న పాలకులున్న రాజ్యాంలో పోరు బాట పట్టుడు మినహా,వేరే బాట లేదు! మాట ముచ్చటకు కాలం కాదిది!

# వైద్యుని ఉనికి రోగ నివారణకు నాంది

**వైద్యో నారాయణ ! ఈ ఒక్కమాట చాలు వైద్యుని గొప్పతనం గురించి చెప్పడానికి. శత్రువుల నుండి దేశాన్ని రక్షించేది సైనికులు. రోగాల నుండి దేహాన్ని కాపాడేవారు వైద్యులు. వైద్యుని ఉనికి రోగ నివారణకు నాంది. మందులు రోగాలను నయం చేస్తాయి. కాని వైద్యులు మాత్రమే రోగులను నయం చేస్తారు. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని, వారికి ఎన్ని బాధలు ఉన్నా బయటకు మాత్రం నవ్వుతూ రోగుల బాధలు విని వారి జబ్బుల నుండి ఉపశమనం కలిగించే వారు వైద్యులు. వారి ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యం చేస్తారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ కోవిడ్లో రోగి బంధువులు కూడా దరి చేరని పరిస్థితులలో వారి ప్రాణాలకు లెక్క చేయకుండా కొన్ని లక్షల మంది జీవితాలను కాపాడారు. మనలను కాపాడే క్రమంలో చాలా మంది వైద్యులు అసువులు బాసారు.**




బిధాన్ చంద్ర రాయ్ జయంతి మరియు వర్ధంతి అయిన జూలై 1 నాడు జాతీయ వైద్యుల దినోత్సవంగా మనదేశంలో జరుపుతారు. భారతదేశంలో వైద్యుల యొక్క ముఖ్యమైన పాత్రలు, బాధ్యతలను గుర్తించి, అభినందించేందుకు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2024 సం. థీమ్ "హీలింగ్ హ్యాండ్స్, కేరింగ్ హార్ట్స్". మానవాళికి వైద్యుల మానవీయ సేవ యొక్క సహకారాన్ని గుర్తించడం దీని లక్ష్యం. డాక్టర్ బి సి రాయ్ 1జూలై 1882న బీహార్‌లోని పాట్నాలో జన్మించారు. అతను కలకత్తాలో తన మెడికల్ గ్రాడ్యుయేషన్ లండన్‌లో ఉన్నత విద్యను పూర్తి చేశాడు. అతను 1911లో భారతదేశంలో వైద్యునిగా తన వైద్య వృత్తిని ప్రారంభించాడు. తర్వాత అతను కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా చేరాడు. అతను ప్రసిద్ధ వైద్యుడు. ప్రఖ్యాత విద్యావేత్త. స్వాతంత్ర్య సమర యోధుడు. శాసనోల్లంఘన ఉద్యమం సందర్భంగా మహాత్మా గాంధీతో పనిచేశారు. గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా ఈయనే ఉన్నారు. పశ్చిమ బెంగాలుకు రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. మంచి వైద్యునిగా లాభాపేక్ష లేకుండా వైద్యాన్ని అందించారు. చిత్తరంజన్ క్యాన్సర్ ఆసుపత్రి, కమలా నెహ్రూ మెమోరియల్ ఆసుపత్రి, జాదవ్ పూర్లో టి.బి ఆసుపత్రి, అలాగే 1926లో మహిళలు పిల్లల కోసం చిత్తరంజాన్ సేవాసదన్ నెలకొల్పడంలో కీలకపాత్ర వహించారు. దేశానికి 80 ఏళ్లు చేసిన గొప్ప సేవలను నమోదు చేసుకున్న ఆయన 1 జూలై, 1962న కన్నుమూశారు. 1962లో ఆయన స్మృతి చిరస్థాయిగా నిలిచిపోయేలా డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డును, 1976లో డాక్టర్ బిసి రాయ్ జాతీయ అవార్డును ఏర్పాటు చేశారు. భారతీయ పౌర పురస్కారం "భారతరత్న"తో దేశం సత్కరించింది.

వైద్యరంగ సమాచారం: డిసెంబర్ 2022 నాటికి దేశంలో డాక్టర్ జనాభా నిష్పత్తి 1:834 గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిష్పత్తి 1:1000 కంటే మెరుగ్గా ఉంది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకారం డిసెంబర్ 2023 నాటికి వైద్య కళాశాలల సంఖ్య 706, యం.బి.బి.యస్ సీట్లు 1,08,940, పీజీ సీట్లు 70,674 ఉన్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ ప్రకారం జూన్ 2022 నాటికి 13,08,009 అల్లోపతి వైద్యులు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్స్ మరియు నేషనల్ మెడికల్ కమిషన్ వద్ద రిజిస్టర్ చేసుకున్నారు. 80 శాతం రిజిస్టర్డ్ అలోపతి వైద్యులు, 5.65 లక్షల మంది ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారు. 36.14 లక్షల మంది నర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మానవ అభివృద్ధి సూచిక 2023-24 నివేదిక ప్రకారం 193 దేశాలలో 134 వ స్థానంలో ఉంది. మానవ అభివృద్ధి సూచిక సుదీర్ఘమైన ఆరోగ్యకరమైన జీవితం, జ్ఞానం, మంచి జీవనప్రమాణాలను సూచికగా తీసుకుంటుంది.

**భారత్ ఎదుర్కుంటున్న సవాళ్లు:** ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మన దేశంలోనే ఉన్నారు. ఇందులో ఉబకాయం, క్యాన్సర్, మధుమేహం, గుండె, వివిధ అవయవాలకు సంబందించిన జబ్బులు గలవారు ఉన్నారు. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, సరైన నిద్రించక పోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడంలాంటివి ఉన్నాయి. ముఖ్యంగా యువతలో నిత్యం పొగాకు మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతే కాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలి కాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యము వలన, శుద్ధి చేయని నీరు త్రాగడం వలన పొట్టకు సంబందించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంబించింది.

**పరిష్కారాలు:** వేళకు భోజనం చేయడం, మాంసాహారాన్ని తగ్గించడం , మద్యం తీసుకోకపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యడం, యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం మొదలగునవి పాటించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజలు ఆరోగ్యబీమాలని తీసుకుంటున్నారు. మన దేశంలో కూడా ఆరోగ్య బీమాలను తీసుకుంటే అత్యవసర సమయంలో వారిని ఆదుకుంటుంది.

**(జూలై 1 జాతీయ వైద్యుల దినోత్సవం)**



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# పార్టీ పోతదా!




**ఒక రాజకీయ పార్టీ లేదా ఆ పార్టీ నేతా గణం తలుచుకుంటే మరో పార్టీ ముఖ్యంగా చరిత్రాత్మక నేపథ్యం గల పాపులర్ పార్టీ కాలగర్భంలోకి పోతదా? పోదు, పోనే పోదు! ఒక పార్టీని మరో పార్టీలో విలీనం చేస్తే, సపోజ్ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజారాజ్యం మాదిరిగా లేదా పార్టీ తనంతట తానే మూసి వేసుకుంటే తప్ప ఎవరో ప్రత్యర్థి తలుచుకున్నంత మాత్రాన మామూలుగా ఓ పార్టీ కనుమరుగు అవదు. పైగా ప్రజలతో పెనవేసుకున్న పార్టీని ప్రజలతో నిమిత్తం లేకుండానే గతం చేయడం దాదాపు అసంభవం.**

కాంగ్రెస్ ముక్త భారత్ అంటే మన దేశానికి కాంగ్రెస్ పార్టీ నుంచి విముక్తిని గాఢంగా కోరుకుంది కాషాయ పార్టీ. తీరా ఏం జరిగిందో ఇపుడు లోకం చూస్తోంది. వయోభార పార్టీ, దాని పని అయిపోయిందనే వెక్కిరింత బాపతుల గొంతులో పచ్చి వెలక్కాయ పడింది మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో. అదే కాంగ్రెస్ పార్టీ బీజేపీ లీడ్ చేస్తున్న ఎన్డీయేను ప్రధానంగా బీజేపీని బీరిపోయేలా చేసింది. ఒక్క ఉదుటున స్ట్రాంగ్ ప్రతిపక్షంగా అవతరించింది. ఇంకా చెప్పాలంటే అధికార కూటమిలో లుకలుకలు గనుక ఉత్పన్నం అయితే..అధికార పీఠాన్ని అందిపుచ్చుకునే సమరోత్సాహం హస్తంలో తొణికిసలాడుతోంది. పోతుందని, పోవాలని తపించిన పార్టీనే మళ్ళీ సమీప తీక్షణ పోటీనిచ్చింది.

ఆ దెబ్బకి అంతెత్తు మోదీ ఒక్కసారిగా దిగొచ్చారు. బీజేపీ అలయెన్సులోని పార్టీలు, నాయకత్వాలు, ఎంపీలను అక్కున చేర్చుకుని ఆప్యాయతలు పంచుతున్నారు. గత పదేళ్ళలో ఏనాడూ కనిపించని ఆత్మీయతల సన్నివేశాలు రొటీన్ అవుతున్నాయి. ప్రజలు ఏమనుకుంటాన్నరనేది కాకుండా..తాను అనుకునేదీ, చెప్పేదే వినాలనే పంథా ఎంత పని చేసిందో నేడు అనుభవంలోకి వచ్చింది.

## తెగువ నేల..తెలంగాణలో..

మరో పొరుగు తెలుగు రాష్ట్రం ఏపీలో బాబు అరెస్టు తదనంతరం టీడీపీలో సంక్షోభం ఖాయమని తలచిన వైసీపీ 151 మధ్యలో గల 5 మాయమై 11 సీట్లతో అమాంతం చతికిలపడింది. అదే "దేశం" దశ తిరిగింది. వర్తమాన దేశ రాజకీయాలలో రూలింగ్ లోకి వచ్చిన పార్టీ/కూటమికంటే సెంటరాఫ్ ఎట్రాక్షన్ అయిన కాంగ్రెసే తెలంగాణలో తొలిసారి ప్రభుత్వంలో ఉంది. తెగువ నేల మీద ఏ ఒక్క పార్టీవి అయినా అంత తేలికగా పప్పులు ఉడకవు. ఈ తత్వం ఎరుగకుండా ఏదో చేయబోతే మరేదో తప్పదనే గుణపాఠాన్ని ఆల్రెడీ బీఆర్ఎస్ చవిచూసింది. కేంద్రంలో కాంగ్రెస్ ఉనికిని బీజేపీ భరించలేని తరహాలో మన రాష్ట్రంలో బీఆర్ఎస్ అస్తిత్వాన్ని అస్థిరం చేయాలని ఇదే కాంగ్రెస్ తలపోయడం వికారమే అవుతుంది. తన ప్రభుత్వాన్ని రక్షించుకోవడానికి నెంబర్ గేమ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావులు కదపడాలను తప్పు బట్టే వారు ఎందరుంటారో.. సమర్థించే వారు అంతకు మించే ఉంటారు. కానీ ఏదైనా అతిగా ఉండకుండా పబ్లిక్ కోణంలో, వారి పట్ల భయభక్తులూ ఉండితీరాలి. లేదంటే మొదటికే మోసం వస్తుంది. అది ఎంతలా అంటే ప్రస్తుతం సెంట్రల్ లో బీజేపీకంటే ఎక్కువ సంకటంగా! ఎందుకంటే మన తెలంగాణ నేల స్వభావం అలాంటిది కాబట్టి! ఇది ఔత్సాహిక యువనేత, సీఎంకు ఆ పార్టీ రాష్ట్ర దిగ్గజాలకు తెలియంది కాదు. ప్రధాన ప్రతిపక్షంలో ఎమ్మెల్యేల అంకెను ఎంత మినిమైజ్ చేస్తారో అంత చేసేందుకే డిసైడ్ అయినట్లు తెలుస్తూనే ఉన్నది. కానీ బీఆర్ఎస్ ను లేకుండా చేస్తామనేదే ఎబ్బెట్టు. ఓ దిక్కు కేంద్రంలో ఇదే శైలి పోకడలతో గెలిచిన ఆనందాన్ని కడుపారా ఆస్వాదించలేని బీజేపీని చూస్తూనే తామూ అదే తొవ్వలో పోవాలనుకోవడం అంతిమంగా జాలి కూడా మిగలకుండా చేయొచ్చు. శాసనసభ్యులు, ఇతర లీడర్లు అధికార పార్టీలోకి మారడం వారికి కమ్మగానే ఉన్నా.. గులాబీ కేడర్ మాత్రం నిశ్చలంగానే ఉన్నది. కేసీఆర్ పొలిటికల్ మేథస్సుపై అచంచలమైన నమ్మకం, గురి శ్రేణుల్లో సజీవం. ఈ ఒక్క పాయింటు మేరకైనా బీఆర్ఎస్ ను అదే పనిగా కాంగ్రెసే కాదు, ఏ పార్టీ తక్కువ అంచనా కట్టినా ఆఖరుకు ఆరున్నొక్క రాగం తీయక తప్పక పోవచ్చు. రాజకీయాల్లో ఎవరికి ఎవరూ పర్మనెంట్ విరోధులు ఉండరనేది జగద్వితం. ఈ మాత్రం దానికి ఒక పార్టీనే ఉండొద్దనే తలంపే అన్యాయం. మహా సంద్రం లాంటి కాంగ్రెస్ లో ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో కామన్. కాంగ్రెస్ ఎన్నటికీ ఉంటుందనేదీ రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో దాని శక్తినే నిదర్శనం. తెలంగాణలో ఇంతటి పార్టీ సర్కారులో ముఖ్యమంత్రిగా సంభాళించుకోవడంలో నానా తంటాలతో రాటుదేలుతున్న రేవంత్ రెడ్డినే ఈ తిరుగులేని అనుభవంతో ఏదో ఒకనాటికి ఓ ప్రాంతీయ పార్టీకే సొంతంగా పురుడుపోసే ఘడియలు రావొచ్చు! ఇపుడు కేసీఆర్ పార్టీ రేవంత్ కు టార్గెట్ అయినట్టే.. అపుడు రేవంత్ పార్టీ మరొకరికి లక్ష్యం కావొచ్చు. ఒక పార్టీ మనుగడ..నిలదొక్కుకోవడం, నిలదొక్కుకోకపోవడం అనేది ఆ పార్టీ యంత్రాంగం, ప్రజలకే వదిలేయాలి. దీనిపైనే నాయకత్వాలు, పార్టీల పరిపక్వత ఆధారపడి ఉంటుంది.



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY



# నిస్సహాయత లేని చిరునవ్వులే మన లక్ష్యం

- చిన్నారుల మొహంలో చిరునవ్వులు చిందించేలా చేద్దాం
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజవత్




**వనపర్తి బ్యూరో జూన్ 29 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్.పి శ్రీరామదాసు తేజవత్ ఆధ్వర్యంలో జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్-లో జిల్లా పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులు సిబ్బందితో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవాత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని, అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కలిసి పనిచేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాలకార్మికులు వారు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్‌లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ మరియు వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నపిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందిని చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాట, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా జిల్లాలోని ఆపరేషన్ ముస్కాన్ బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. బాలకార్మికులుగా పట్టుకున్న పిల్లలను స్టేట్ హోమ్‌కు పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అడిషనల్ ఎస్పీ తెలిపారు. బాలకార్మికులను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి (డిసిపిఒ) రాంబాబు, లేబర్ ఆఫీసర్ రఫీ, చిన్నమ్మ తామస్ ఎన్‌జిఓ, ఎస్ఐ రవి ప్రకాష్, ఎస్ఐ అంజద్, హెడ్ కానిస్టేబుల్ సుగుణ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, నరసింహ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**నాచారం జూన్ 29 (జనంసాక్షి) :**

నాచారం ఓల్డ్ విలేజ్ కుమ్మరి బస్తీలలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను అధికారులు డిజిఎం సతీష్ కుమార్, మేనేజర్ వేణుగోపాల్‌తో కలిసి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు. నాచారం ఓల్డ్ విలేజ్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి మిగిలిన కొద్ది పైప్ లైన్ పనులు వివిధ కారణాలవల్ల ఆగడంతో శనివారం ఆ సమస్యలను కూడా పరిష్కరించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బారాసా నాయకులు భూపాల్ రెడ్డి, రమణారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, భరత్, రాంజీ, సాయిజెన్ శేఖర్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికై కృషి చేస్తా

**కార్పొరేటర్ కొలుకుల జగన్**



**కుత్బుల్లాపూర్ జూన్ 29(జనంసాక్షి)**

జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి శాయశక్తుల కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్‌లో సుమారు రూ.15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక బస్తీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజల సహకారాలతో అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం సోమయ్యనగర్ మాగ్దుమ్ నగర్ లింక్ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు కొలుకుల జైహింద్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ వేణుయాదవ్ సోమయ్యనగర్ కమిటీ అధ్యక్షులు యాదగిరి, బస్తి నాయకులు నరసింహారెడ్డి, విట్టల్ ముదిరాజ్, సతీష్, మనోజ్, మహేష్, మాగ్దుమ్ నగర్ కమిటీ సభ్యులు లక్ష్మణ్, రాజేష్, మహమూద్, సతీష్ మైలారం రాజు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు నివసించే ప్రాంతాల్లో సౌకర్యాలపై దృష్టి


## నగరాలంటే ధనికులకే కాదు శ్రామికులకు కూడా

- తెలంగాణలో అర్బన్ కమిషన్ ఏర్పాటు చేయాలి
- సిపిఎం సెమినార్‌లో ప్రొఫెసర్ కె నాగేశ్వర్




**హైదరాబాద్ జూన్ 29 (జనం సాక్షి)**

తెలంగాణలో నగరీకరణ-ప్రభుత్వ విధానాలు-ప్రత్యామ్నాయాలు అంశంపై సిపిఎం నగర కమిటీ నిర్వహించిన సెమినార్‌లో ప్రారంభ ఉపన్యాసం చేసిన ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ కె నాగేశ్వర్ మాట్లాడుతూ శ్రామికులు లేకుండా నగరాల అభివృద్ధి లేదని శ్రామికుల నివసించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వారు కూడా ఆనందంగా జీవించేలా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ కార్మికులకు ఉపాధి గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, నగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే ఆదాయపన్నులో 10% కేటాయించాలని, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకునే విధానాలు చేపట్టాలని భూ వ్యాపారమే ప్రధాన లక్ష్యంగా నగరాల అభివృద్ధి వ్యూహం ఉండకూడదని చెప్పారు. పట్టణ విధానాల నిపుణులు డా.డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ నగరాల అభివృద్ధి సహజంగా జరగడంలేదని ప్రభుత్వాలు బలవంతంగా గ్రామాలను విలీనం చేస్తున్నాయని, ప్రకృతి వనరులను కొల్లగొట్టే విధంగా నగరాల అభివృద్ధి పదం నడుస్తుందని, సంస్కరణల పేరుతో ప్రజలపై పన్నుల భారాలు ప్రభుత్వాలు మోపుతున్నాయని, పట్టణ విధానాలు ఎక్కడ నిర్ణయిస్తున్నారో తెలియడం లేదని పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మెట్రో రైల్ పై సమీక్ష చేసిన ముఖ్యమంత్రి సామాన్యులకు అందుబాటులో ఉండే ఎంఎంటిఎస్ రైళ్లపై కూడా సమీక్షించాలని, ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెద్ద సంఖ్యలో పెంచాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో తక్షణమే సదుపాయాలు కల్పించాలని, రేషన్ కార్డుల జారీ వెంటనే ప్రారంభించాలని, నగరంలో మురికివాడల్లో సదుపాయాలు పెంచే చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ ఇండీవర్ మాట్లాడుతూ నగరంలో పేదల ప్రాంతాల నిర్లక్ష్యం కొనసాగుతుందని, సంపన్నులు పేదల ప్రాంతాల పట్ల ద్వంద్వ విధానాలు విడనాడాలని, పేదల ఇళ్లకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్ లో పట్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజినరసింహారావు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు, ఎం దశరథ్, ఎం మహేందర్, కే ఎన్ రాజన్న, కే నాగలక్ష్మి, ఎం వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రయంలో 67 లక్షల విదేశీ కరెన్సీ పట్టివేత

### ప్రయాణికుడి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**శంషాబాద్, జూన్ 29 (జనంసాక్షి)**

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి దుబాయికి విదేశీ కరెన్సీతో వెళ్తున్న ఒక ప్రయాణికుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన శంషాబాద్ ఆర్‌జిఐ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఒక ప్రయాణికుడు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దుబాయ్ వెళుతు అతని వెంట తెచ్చుకున్న బ్యాగును డిఆర్ఐ అధికారులు ఎయిర్ పోర్టులో శుక్రవారం తనిఖీ చేశారు. పాలిథిన్ కవర్లను చుట్టి రహస్యంగా తరలిస్తున్న విదేశీ కరెన్సీని అధికారులు గుర్తించారు. బయటకు తీసి లెక్కిస్తే రూ. 67, 11,250 /- విలువైన యూఎస్ డాలర్లు ఉన్నాయి. కరెన్సీని స్వాధీనం చేసుకొని నిందితుని అరెస్టు చేసి ఆర్‌జిఐఏ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించారు.

## నాటు సారా తయారు కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

- ఆరువందల లీటర్ల బెల్లం పానకం ధ్వసం
- ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు
- ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్



**తాండూరు జూన్ 29 (జనంసాక్షి)**

వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం ఎక్సైజ్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో పాషాపూర్ తండా, రామ్ సింగ్ తండా, ఓమ్లా నాయక్ తండాలలో నాటు సారాయి తయారు చేసే వారిపై దాడులు చేసి, నాటు సారాయికి ఉపయోగించే (600) లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. బెల్లం పానకాన్ని నిలువ ఉంచిన ముగ్గురు వ్యక్తులపై రాథోడ్ రాములు పాషాపూర్ తండా ,కిషన్ పాషాపూర్ తండా, రాథోడ్ సుభాష్ లపైఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ బా లగంగాధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. నాటుసారాయికి ఉపయోగించే నల్లబెల్లం విక్రహించిన కోనుగోలు చేసిన చర్యలు తప్పవన్నారు. ఈ దాడిలో ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# రెండు ఎస్టీపీల ట్రయల్ రన్ ప్రారంభం



**హైదరాబాద్ జూన్ 29 (జనం సాక్షి)**

ఫతే నగర్, ఖాజాకుంట ఎస్టీపీలను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఎస్టీపీ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ-3 లో నిర్మిస్తున్న ఫతేనగర్, ఖాజాకుంట ఎస్టీపీలను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా ఫతేనగర్ ఎస్టీపీ వెళ్లిన ఆయన.. అక్కడ వెట్ వెల్, ఎస్బీఆర్, బ్లోయర్ రూమ్ పరిశీలించారు. అనంతరం.. వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. తర్వాత ఖాజాకుంట ఎస్టీపీకి వెళ్లారు. ఎస్టీపీ ప్రాంగణంలో పర్యటించి సీసీ రోడ్లు, లైటింగ్ పనుల్ని పరిశీలించారు. ముగింపు దశలో ఉన్న పనుల్ని పూర్తి చేసి.. ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. ఖాజాకుంట ఎస్టీపీని ఆనుకుని ఉన్న మిగిలిన ఖాళీ స్థలంలో ల్యాండ్ స్కేపింగ్, పూల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు.

**ప్రారంభానికి సిద్ధంగా మరో 7 ఎస్టీపీలు..**

జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 4 ఎస్టీపీలు (కోకాపేట, దుర్గం చెరువు, పెద్ద చెరువు, నల్లచెరువు) ప్రారంభమయ్యాయి. మరో 6 ఎస్టీపీలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో మిరాలం, మియాపూర్-పటేల్ చెరువు, సఫిల్ గూడ, వెన్నెల గడ్డ, నాగోల్ ఎస్టీపీలున్నాయి. ఆగస్టులో నల్లగండ్ల, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, పాలపిట్ట దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ రఘు, సీజీఎం, జీఎం, ఎస్టీపీ ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




## భర్తను చంపిన భార్య

**దౌల్తాబాద్ జూన్ 29 (జనంసాక్షి):**

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య. ఎస్సై రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలంలోని బిచ్చల గ్రామానికి చెందిన కొరిడే అశోక్ (40) జీవనాధారం కోసం హైదరాబాదులో పాప్కాన్ అమ్ముకొని వచ్చిన డబ్బులతో గ్రామంలో ఉన్న భార్య పిల్లల్ని పోషించేవాడు. గ్రామంలో ఉన్నటువంటి కొరిడే అశోక్ భార్య కొరిడే రేణుక (36) అదే గ్రామానికి చెందిన బదిగే అనిల్ తండ్రి చంద్రప్ప (27)తో అక్రమ సంబంధం పెట్టుకుంది. విషయం తెలుసుకున్న అశోక్ అందాజా ఐదు నెలల క్రితం హైదరాబాద్ నుండి గ్రామానికి తిరిగి వచ్చి అప్పటినుండి ఇక్కడే ఉండడంతో రేణుక అనిల్‌లకు అక్రమ సంబంధం విషయంలో అశోక్ అడ్డుగా ఏర్పడడంతో అడ్డు తొలగించుకుంటే వారి అక్రమ సంబంధానికి ఎవరు అడ్డు ఉండరని 12.06.2024 తేదీన రాత్రి అశోక్ తన ఇంట్లో పడుకొని ఉండగా మధ్య రాత్రి సమయంలో రేణుక అనిల్‌లు ఇద్దరూ కలిసి అశోక్ గొంతు పిసికి చంపి ఎవరికి అనుమానం రానట్లు మరుసటి రోజు ఉదయం అశోక్ మద్యం తాగి చనిపోయాడని నమ్మించారు. 13. 06. 2024న అందరి సమక్షంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. అశోక్ అన్న అయినటువంటి కొరిడే నరసింహులుకు తమ్ముడి చావుపై అనుమానం కలిగి 18.06.2024 దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు జరపగా అక్రమ సంబంధం విషయంలో అడ్డు తొలగించుకోవడానికి అశోక్‌ను చంపడంతో వారిని పోలీసులు పట్టుకొని వారిపై మర్డర్ కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు పంపారు.

# నాపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదు

**సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ కుమార్**




**రాజేంద్రనగర్, జూన్ 28 (జనం సాక్షి)**

చిత్రపురి వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీలో అనర్హులకు కేటాయించకపోవడంతోనే నాపై అవినీతి ఆరోపణలు, కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని దీనిపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నానని చిత్రపురి కో పరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్రపురి హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 సం, లో సినీ కార్మికుల శ్రేయస్సు కోసం అప్పటి నటుడు స్వర్గీయ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సినీ వర్కర్స్ కోవపరేటివ్ హౌసింగ్ సొసైటీకి 67 ఎకరాల 16 గుంటల స్థలం కేటాయించారని ఇప్పటివరకు 4600 సభ్యులకు రిఫరెండం ఇచ్చామన్నారు. గత కమిటీలు తీసుకున్న నిర్ణయాలతో మాకు అవినీతి అంట గడుతున్నారని, తాను, తన కమిటీ సభ్యులు ఎక్కడ కూడా ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని, అహర్నిశలు సినీ కార్మికులపై శ్రమించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం సొసైటీ రూ. 147 కోట్ల డెఫ్‌షీట్‌లో ఉందన్నారు. సభ్యులు సకాలంలో సొమ్ములు చెల్లించక పోవడం వల్ల డెవలప్‌మెంట్ పనులు ఆగిపోతాయన్న భయంతో ఎస్‌బిఐ నుంచి రుణాలు తీసుకుందామని, ఆ తర్వాత వాటిని తిరిగి కట్టలేని స్థితికి చేరుకుంటున్నారు. కొందరు సభ్యుల ఫ్లాట్‌లను రద్దు చేసి, వేరే వారికి కేటాయించామని అంటున్నారు. సొసైటీ బ్కెలాను అనుసరించి గడువుతీరినా డబ్బులు చెల్లించని సభ్యులను ముందుగా నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత మాత్రమే వారి ఆ చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం హయాంలో '51 ఎంక్వయిరీ' కూడా వేశారు. మా పాలకవర్గం హయాంలో కేవలం 20 సభ్యత్వాలను మాత్రమే ఇచ్చాము. ట్విన్ టవర్స్ ప్రాజెక్టను కూడా సొసైటీని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేయాలనే తపనతో చేపట్టిందే. ఇప్పటికి దానికి అప్లైచేసిన వారు 15మంది మాత్రమే. కానీ వందల కోట్ల అవినీతి జరిగింది అని ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి ప్రచారంవల్ల మన సొసైటీకే నష్టం జరుగుతుందని రూ. 147 కోట్లు డెఫ్‌షీట్‌లో ఉంది. ఇటువంటి తరుణంలో కేసులు, గొడవలు, ఆధిపత్య పోరు వంటి వాటితో కాలం గడిపితే 750 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్ట్‌ను, వేలాదిమంది సినీకార్మికుల కుటుంబాల మనగడకే ఆటంకంగా మారుతుందని అందుకే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. త్వరలో జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యదర్శి దొరయ్య , ఉపాధ్యక్షుడు వెంకట్ యాదవ్, కమిటీ మెంబర్స్ రఘు బత్తుల, కొంగర రామకృష్ణ అలహరి పాల్గొన్నారు.

## ఎలిమినేడు భూ బాధితులకు నష్ట పరిహారంపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**ఎలిమినేడు భూ పోరాట సమితి అధ్యక్షులు బుస్సు శ్రీకాంత్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జూన్ 29(జనం సాక్షి)

ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ప్రజల సౌకర్యార్థం ఇండస్ట్రియల్ పార్క్ కోసం టీఎస్ఐఐసీ ద్వారా భూమి కోల్పోయిన ఎరుకల కులానికి చెందిన 40 మంది రైతులకు, పూర్తిస్థాయి నష్టపరిహారం అందించాలంటూ శనివారం రోజున జాతీయ ఎస్టీ కమిషన్ కు ఎలిమినేడు భూపోరాట సమితి అధ్యక్షులు బుస్సు శ్రీకాంత్ రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఎలిమినేడు గ్రామంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రజా ప్రయోజనం కోసం భూమిని సేకరిస్తోంది. ప్రభుత్వం ఎటువంటి విధి విధానాలను అనుసరించలేదు, ఎలిమినేడు గ్రామంలోని షెడ్యూల్డ్ తెగ ప్రజలకు నష్టం కలిగించింది. స్వాధీన ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని, చాలా మంది అణగారిన ప్రజల పేర్లను పరిహారం జాబితా నుంచి అక్రమంగా తొలగించారని, పరిహారం పొందిన వారికి న్యాయంగా పరిహారం అందలేదన్నారు. బాధితులకు సరైన న్యాయమైన పరిహారం, 300 చదరపు గజాల స్థలం, భూసేకరణ వల్ల నష్టపోయిన ప్రజలకు ఉపాధి లభించేలా చూడాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. పరిహారం తీసుకునేందుకు ఆసక్తి చూపని బాధితులకు అదే విస్తీర్ణంలో భూమి ఇవ్వాలని, భూసేకరణ బాధితులుగా, ఎలిమినేడు గ్రామంలోని షెడ్యూల్డ్ తెగల ప్రజల పక్షాన నిలబడి మా కోసం పోరాడి, తెలంగాణాలోని ఎస్టి ప్రజల సమస్యలను పరిష్కరించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము అని తెలిపారు.



## ఐదు రూపాయల ప్రభుత్వ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి సిపిఐ, ఏఐటీయూసీ నాయకుల వినతి**

**శంషాబాద్, జూన్ 29 (జనంసాక్షి)**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అడ్డపైన పనిచేసే భవన నిర్మాణ కార్మికుల కోసం శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ క్యాంటీన్లు ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని సిపిఐ మండల్ నాయకులు శనివారం ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అడ్డ కూలీలు కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రతి చిన్న విషయానికి శంషాబాద్ రావడం జరుగుతుంది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి సిపిఐ నాయకులు ఏఐటియుసి మండల్ అధ్యక్షులు ప్రభు, మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు యాదాగిరి ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు.

## అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మల్కాజిగిరి,జూన్29 (జనంసాక్షి)**

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్,(3) బయోటెక్నాలజీ(1),మైక్రో బయాలజీ(1) సబ్జెక్టులలో అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్జెక్టులలో పిజీలో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మరియు ఇతరులకు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్ డీ నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు జూలై 4వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపల్ కోరారు. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి శ్రీనివాసులును సంప్రదించాలని తెలిపారు.

# విద్యా రంగంలో పేటను ఉన్నత స్థాయిలో నిలబెడదాం

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకు వెళ్దామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో 15 వ స్థానానికి తీసుకువచ్చారని, ఉమ్మడి జిల్లాలోనే నారాయణ పేట ను ప్రథమ స్థానంలో నిలిపారని చెప్పారు. ఈ సారి కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకును మరింత మెరుగు పరిచేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని ఆమె సూచించారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ (విఐపి) ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు మాధ్యమంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం సమీపంలోని వృత్తి నైపుణ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా విఐపి సంస్థ మహబూబ్ నగర్ జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహించడం గర్వ కారణమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవార్డుతో పాటు నగదు, మెరిట్ ధ్రువ పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మన జిల్లాలో కలెక్టర్ హర్ష,డిఇఓ అబ్దుల్ ఘని,విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా పెట్టుకుంటే 9.8 సాధించారని, ఈ సారి ఖచ్చితంగా 10 జీపీఏ సాధించడానికి విద్యార్థులకు గత సంవత్సరం పెట్టినట్లు స్లిప్ టెస్టులు, నెలవారీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగు పరుస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సారి జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. 9.8 జీపీఏ సాధించిన జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, అధ్యాపకులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా పదో తరగతిలో 9.5 నుంచి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆ సంస్థ తరపున కలెక్టర్ ప్రశంసాపత్రంతో పాటు రూ.5 నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్ లు,జ్ఞాపికల ను అందజేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమ తో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు మరోసారి కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు. డీఈవో అబ్దుల్ ఘని మాట్లాడుతూ.. సమిష్టి కృషితో పది ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చామని, 9.8 జీపీ ఏ సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. కాగా తాము 10 జీపిఏ సాధించేందుకు చాలా ప్రయత్నించామని, సాధించ లేక పోయామని కానీ ఇంటర్ లో ఉత్తమ ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తీసుకువస్తామని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో తాము ఇంతటి జీపీఏ సాధించేలా తమ ప్రతిభ పెంచేలా చేసిన గత కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తమ తమ పాఠశాలల అధ్యాపక బృందానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. పలువురు హెచ్ ఎం లు కూడా తమ అభిప్రాయాలను పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ (విఐపి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మ, జీసీడీఓ పద్మ నలిని, డీపీఆర్ఓ ఎంఏ. రషీద్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, కస్తూర్బా పాఠశాలల ఎస్ఓలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి జూన్ 29, (జనం సాక్షి)** ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పేరెడ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఆర్మూడ్ రిజర్వ్ డియస్పి నరేందర్ ఆద్వర్యంలో రాజశేఖర్ రెడ్డి, రామ రావ్, హన్మి రెడ్డి ఆర్ఐలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులకు, ట్రాఫిక్ సిబ్బందికి, హెూంగార్డ్ సిబ్బందితో వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు, రోజువారీ విధులలో భాగంగా మెళకువలు నేర్చుకోవడం, డ్రిల్స్ ప్రాక్టీస్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు వ్యాయామం ఆరోగ్యానికి శ్రేయస్కరం అని సిబ్బంది, అధికారులు ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. శారీరకంగా శక్తి సామర్థ్యాలతో ఉన్నప్పుడే తమ విధులు సక్రమంగా నిర్వహించగలమని, ప్రతి ఒక్కరికి ఫిజికల్ ఫిట్నెస్ తప్పనిసరి అన్నారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ పరేడ్ నందు అధికారులకు విన్నవించుకోవడానికి వీలుంటుందని, పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, జిల్లాకు, తెలంగాణ పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

### సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కమిషనర్ పలు సూచనలు చేశారు.

**ఆర్డీవో, తహశీల్దార్‌లతో సమీక్ష**

ఆర్డిఓ, తహశీల్దార్‌లతో మండలంల వారీగా ధరణి దరఖాస్తుల పెండింగ్‌పై జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి సమీక్షించారు. జిల్లాలో పెండింగ్ పెండింగ్‌లో ఉన్న 4194 దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, అర్‌డిఓ నవీన్, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో జూన్ 29 (జనంసాక్షి)** జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులన్నీ వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్ వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్థులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసీల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువ భాగం పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, టీఎల్33, డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. అవసరం అనుకున్న చోట భౌతికంగా ఫీల్డ్ కి వెళ్లి పరిష్కార మార్గం చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేట అభివృద్ధికి కృషి చేద్దాం..!

- ఎమ్మెల్యే చిట్టెం
- 69 జిఓతో అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలి
- ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి
- ఆసక్తిగా సాగిన పేట మండల సభ




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట మండల అభివృద్ధిలో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించబోమని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి సుతిమెత్తగా హెచ్చరించారు. శనివారం జరిగిన నారాయణపేట మండల పరిషత్ సమావేశానికి ఎంపిపి అమ్మకొల్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమావేశాలకు హాజరు కావాలని అన్నారు. లేకపోతే సమస్యలు తన దాకా వస్తాయని అన్నారు. గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో కృషి చేసిపరిష్కరించాలన్నారు. అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలను ప్రత్యేక అధికారులు వారానికి ఒకసారి సందర్శించి అక్కడే పరిష్కారం చూపాలని అన్నారు. గ్రామ కార్యదర్శులు ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. వివిధ శాఖలపై చర్చించారు. సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎంపిపి అమ్మకొల్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న 69 జిఓ అభినందనీయం అన్నారు. కానీ మండలంలోని కొటకొండ, బండగొండ, తిర్మలపూర్, అమిరెడ్డి పల్లి,అపిరేడ్డి పల్లి, అప్పక్ పల్లి గ్రామాలకు సాగు నీరు అందేవిధంగా చర్యలు తీసుకుని మండలాన్ని సస్యశ్యామలం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మండలం మొత్తం సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఈ సమావేశం ఈ పాలక వర్గానికి చివరి సమావేశం కానుండడంతో అధికారులు మండల సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అభ్యులందరిని శాలువా పూలమాలలతో సన్మానించారు.

# అభివృద్ధి పథంలో అగ్రగామిగా వనపర్తి జిల్లా పరిషత్

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి




**వనపర్తి బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా ఏర్పడ్డాక ఎన్నుకోబడ్డ మొదటి జిల్లా పరిషత్ పాలకవర్గం హయాంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిచిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి కొనియాడారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. చిన్నా రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. 2019లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీతో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమావేశం చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా మొదటి జిల్లా పరిషత్ కార్యవర్గానికి చైర్ పర్సన్‌గా తనకు మొదటి అవకాశం రావడంపై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా వనపర్తి జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానని అందుకు కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ఎంతో సహకారం అందించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పి సిఈఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం



**నాగలి గిద్ద జూన్ 29 (జనం సాక్షి)** నాగలిగిద్ద మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎస్కిశిఖర్ ఖానా,గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీలలో మురికి నీరు తో పాటుచెత్తాచెదారం నిండి రోడ్లపై ప్రవహించడంతో వివిధ రకాల రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు సర్పంచ్ పదవి కాలం పూర్తి కాగానే ప్రత్యేక అధికారుల నియామకమైన నేటి వరకు గ్రామాలకు కార్యదర్శులు సందర్శించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిగ్రామాల్లో పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహబూబ్ నగర్‌ను మాధకద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ నిర్మూలనకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్.పి. డి.జానకి, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ అధికారులతో జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ పై కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై ఆయా శాఖల అధికారులతో వాళ్ళు సూచనలు చేశారు. జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం పై పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించకుండా , వినియోగిస్తే వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి కళాశాలలు, విద్యా సంస్థల్లో, మెడికల్ కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం ఉంటే పోలీస్ లకు సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి పేర్లను వారు గోపికంగా ఉంచుతారని కలెక్టర్ తెలిపారు. కళాశాల, పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేసి అవగాహనకు కార్యాచరణ రూపొందించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు వారు ఉంటే మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి సాగు చేస్తే వ్యవసాయ, అటవీ శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, మత్తు కోసం వినియోగించే ఆల్ఫ్రా జోలం లాంటి మందులను డాక్టర్‌ల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే అమ్మాలని, ఇందుకు విరుద్ధంగా మెడికల్ షేపుల వారు అమ్మకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా గట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీస్ స్టేషన్ వారీగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కలిగిస్తామని తెలిపారు. ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి పోలీస్ శాఖ ద్వారా నిఘా మరింత పెంచనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌బి డీఎస్పీ జి.వి. రమణా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఇంటెలిజెన్స్ ఏఎస్‌పి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ దాడులతో..రెవెన్యూ సిబ్బంది మార్పులు..!

**న్యాల్ కల్, జూన్ 29 (జనం సాక్షి)** న్యాల్ కల్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో చేతివాటం ప్రదర్శిస్తేనే ఇక్కడ పనులు చకచకా సాగిపోతుంటాయి. పని ఏదైనా మధ్య దళారీలతోనే పనులు ముందుకు సాగే పరిస్థితి. ఓ రైతు నుండి న్యాల్ కల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దుర్గయ్య ఏకంగా రూ: 70 వేల లంచం తీసుకుంటూ ఈ నెల 21న ఏసీబీ డి.ఎస్.పి సుదర్శన్ అధికారుల బృందం దాడులు చేసి ఆర్ ఐ దుర్గయ్యను పట్టుకున్న విషయం తెలిసిందే. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంటున్న అవినీతి, ఆరోపణలు, మధ్యదళారులను కట్టడి చేసేందుకు జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి బీ.రాజు చర్యలు చేపట్టారు. ఇటీవల స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివకుమార్ ను రాయికోడ్ తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. సస్పెండ్ అయిన దుర్గయ్య ఆర్ ఐ స్థానంలో మొగుడం పల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సిద్ధారెడ్డి ని న్యాల్ కల్ మండలం ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ( ఆర్ ఐ)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ భాను కిరణ్, ఉప తహసిల్దార్ రాజిరెడ్డిలు స్థానిక సిబ్బందితో ఇటీవల సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మధ్య దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా సమస్యలేవైనా తమ దృష్టికి తీసుక రావాలని సిబ్బందిని ఆదేశించారు.

# డిఎంఎచ్ఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే చిట్టెం పార్నిక రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది వివరాలు అందుతున్న మందులు అమలు చేస్తున్న కార్యక్రమాలను అధికారుల పనితీరును సమీక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే అధికారులు సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా డిఎంఎచ్ఓ సౌభాగ్యాలక్ష్మి పూర్తి స్థాయి అధికారులు, సిబ్బందిని నియమించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు శైలజ, రాఘవేందర్ రెడ్డి, కీర్తి, నవనీత పాల్గొన్నారు.

# పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ డి. జానకి ఘనంగా సన్మానించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో ఫోటోగ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తూన్న ఏఎస్ఐ శ్రీనివాసులు, ఏ.ఆర్ హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తూన్న ఏఆర్ ఎస్ఐలు అబ్దుల్ నయీమ్, సయ్యద్ యూసఫ్ అలి, అబ్దుల్ జమీర్‌లను పూలమాలలు, శాలువలతో ఎస్పీ సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 35/40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించారన్నారు. పోలీస్ శాఖలో పని చయడం అంటే ప్రజాసేవలో పనిచేయడమే అన్నారు. పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఏవో రుక్మిణి బాయి, ఆర్ఐఎంటిఓ నగేష్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల జీవితం ఇంతేనా

***అనారోగ్యంతో ఉన్న తండ్రిని చూడాలన్నా అత్తింటి వారి వైపు ఆంక్షలు. చావు బ్రతుకుల్లో ఉన్న కన్న తండ్రిని పట్టించుకోలేదని పుట్టింటివారి విమర్శలు...***

***పుట్టినింటికి, అత్తింటికి మధ్య నలిగి పోయిన ఒక ఆడ పిల్ల కథను చాలా చక్కగా వివరించారు రచయిత్రి రమ్య నముడూరి గారు.***

" అమ్మా సుజాతా..! నాన్నకి అస్సలు బాగోలేదు. నిన్నే చూడాలని కలవరిస్తున్నారు. నువ్వు బయలుదేరి రామ్మా.!" అంటూ ఏడుస్తూ ఫోన్ చేసింది సుజాత తల్లి వనజ.

" అమ్మా.. నేను ఆయన్ని ఎలాగోలా ఒప్పించి, రాత్రి బస్సుకే బయలుదేరి వస్తాను.! నువ్వు ఏడవకు. నాన్న జాగ్రత్త.!" అని చెప్పి ఫోన్ పెట్టేసింది సుజాత.

' భర్త కి ఈ విషయం ఎలా చెప్పాలి.. క్రిందటిసారి పుట్టింటికి వెళ్ళినపుడు తండ్రి చేసిన పనికి, ఇప్పటికీ కోపంతో రగిలిపోతున్న భర్తతో..

'ఇప్పుడు తన తండ్రి గురించి ఎలా చెప్పాలి?

పుట్టింటికి వెళ్తాను అని ఎలా అడగాలి?'

అనుకుంటూ, జరిగిపోయిన సంఘటనలే తలుచుకుంటూ.. వాటివల్ల జరుగుతున్న, జరగబోతున్న పరిణామాల గురించి కుమిలిపోతోంది సుజాత.

ఇప్పుడు తను పుట్టింటికి వెళ్తాను అని ఏం మొహం పెట్టుకుని అడగాలో..

అనుకుంటూ ఆలోచనలలో మునిగిపోయిన ఆ దీనురాలు, కాలింగ్ బెల్ మ్రోగడంతో ఉలిక్కిపడి, ఈ లోకం లోకి వచ్చింది. కన్నీటిని కొంగుతో తుడుచుకుని, మొహం కడుక్కుని, ఒకసారి అద్దంలో చూసుకుని, ఏడ్చినట్టు ఆనవాలు లేకుండా దిద్దుకుని వెళ్లి తలుపు తీసింది.

" ఏంటి ఇంత లేటు.. తలుపు తీయడానికి ఎంత సేపు? ఆకలేస్తోంది అన్నం పెట్టు.! కాళ్ళు కడుక్కుని వస్తా.!" అంటూ విసురుగా వాష్రూమ్లోకి వెళ్ళిపోయాడు విజయ్.!

ఈలోగా సుజాత తల్లి మళ్ళీ ఫోన్ చేసింది. లిఫ్ట్ చేసిన సుజాత,

" అమ్మా..! నేను మళ్ళీ చేస్తాను. మీ అల్లుడు గారు భోజనానికి వచ్చారు.! " అంటూ ఫోన్ కట్ చేసింది.

విజయ్ వచ్చి సోఫా లో కూర్చున్నాడు.

ప్లేట్ లో భోజనం పట్టుకుని వెళ్లి విజయ్ కి అందించి పక్కనే కూర్చుంది సుజాత.!

అన్నం తింటూ, టీవీ లో లీనం అయిపోయిన భర్త తో..

" ఏమండీ..! మా అమ్మ ఫోన్ చేసింది.!" అంటూ ఏదో చెప్పబోతు ఉండగానే విజయ్ ఫోన్ రింగ్ అయింది.

అది వాళ్ళ ఇంటి నుండి కావడంతో.. వెంటనే ఫోన్ లిఫ్ట్ చేసాడు విజయ్.! ఫోన్లో అవతలి వ్యక్తి ఎం చెప్తున్నారో కానీ.. విజయ్ మొహం వెలిగిపోతోంది.!

"సరే నాన్న.. ఓకే నాన్నా..!" అంటూ ఫోన్ పెట్టేసాడు విజయ్.!

తనవైపే ప్రశ్నర్ధకంగా చూస్తూ ఉన్న సుజాత తో..

" మా తమ్ముడి ఉపనయనానికి ముహూర్తం కుదిరింది. కాకపోతే టైం తక్కువ ఉంది. ఇంక పది రోజులలో కుదిరింది ముహూర్తం. అమ్మ ఒకతే కష్టపడలేదు. నువ్వు ఇవాళ రాత్రి బస్ కి బయలుదేరి ఊరు వెళ్ళు. అమ్మకి సాయంగా ఉంటుంది. నేను ఒక నాలుగు రోజుల్లో వస్తాను.!" అంటూ మాట్లాడుతున్న భర్త వైపు ఏ భావం లేకుండా చూస్తూ ఉండిపోయింది సుజాత.!



'ఇప్పుడు తన పుట్టింటి విషయం ఎలా చెప్పాలి?' అనుకుంటూ ఉండిపోయింది.

ఇంతలో విజయ్.. సుజాత భుజం పై చేయవేసి కదిపే సరికి ఈ లోకంలోకి వచ్చింది.

" ఏం ఆలోచిస్తున్నావ్? పెరుగు వెయ్.!" అన్నాడు విజయ్.

పెరుగు తీసుకువచ్చి వడ్డీస్తూ.. ఏదైతే అది అయింది అని ధైర్యం తెచ్చుకుని...సుజాత తన తల్లి బాధ గురించి చెప్పింది విజయ్ కి.

తింటున్న వాడల్లా.. ప్లేట్ లో చేయ కడిగేసుకుని... " మీ నాన్న చేసినది మర్చిపోయి, ఇప్పుడు నిన్ను మీ పుట్టింటికి సాయం పంపించమంటావ్ అంతే కదా..!" అన్నాడు విజయ్ ఉక్రోషంగా.!

" అది కాదండి... మీ ఊరికి మా ఊరికి అరగంట ప్రయాణం కదా...ఎలాగో ఊరు పంపుతున్నారు కదా.. పగలంతా అత్తయ్యగారికి సహాయం చేసినా.. రాత్రి పూట మా అమ్మకి సాయంగా మా ఊరు వెళ్ళడానికి అయినా ఒప్పుకోండి.!" అంటూ దీనంగా అడిగిన సుజాత మొహం చూసిన విజయ్ మనసు చలించింది.

" నీ బాధ చూడలేక ఒప్పుకుంటున్నాను. కానీ మీ నాన్న ని మాత్రం ఈ జన్మలో క్షమించను.!" అంటూ వెళ్ళిపోయాడు విజయ్.! అతను వెళ్ళిపోయాక, తల్లికి ఫోన్ చేసి విషయం చెప్పింది సుజాత.!

" పోనీలేమ్మా.. అల్లుడు ఒప్పుకోవడం గొప్పవిషయం. మీ నాన్నగారి ప్రవర్తన అతని మనసుని అంత గాయం చేసింది మరి. ఏమి చేస్తాం. జాగ్రత్తగా రా తల్లి.!" అంటూ ఏడుస్తూ ఫోన్ పెట్టేసింది సుజాత తల్లి వనజ.

ప్రయాణానికి బట్టలు సర్దుకుంది.. తన తండ్రి గురించే బాధపడుతూ..ఆ ఆలోచనలలో మునిగిపోయింది సుజాత. నెల రోజుల క్రితం జరిగిన సంఘటన ఆమె కళ్ళలో కదలాడుతోంది.

ఒక నెలక్రితం..

అనారోగ్యంతో బాధపడుతున్న సుజాత తండ్రిని హాస్పిటల్ లో చేర్చారు. అతనికి లివర్ సంబంధిత కాన్సర్ వచ్చింది అని, అది కూడా ఆఖరి స్టేజి లో ఉంది అని డాక్టర్స్ చెప్పారు.

కొంత చికిత్స అందించి, ఇంటికి పంపించేశారు.

ఆ వ్యాధి పర్యవసానంగా తీవ్రమైన అనారోగ్యం చేస్తూ ఉండేది ఆ పెద్దాయనకి.

కడుపు మొత్తం నీటితో ఉబ్బిపోయి, నీరు కృత్రిమ పద్దతిలో తీయవలసి వచ్చేది. ఆ ప్రక్రియ చాలా బాధాకరంగా ఉంటుంది.

'ఇక ఈ వ్యాధిని భరించే శక్తి, ఆ నొప్పి తట్టుకునే శక్తి నాకు లేదు' అంటూ 'నాకు మెర్సీకిల్లింగ్ కావాలి' అని ప్రాధేయపడేవాడు.

కానీ చూస్తూ చూస్తూ అలా ఎవరూ ఒప్పుకోలేదు.

తండ్రికి బాగోలేదు అని చూడడానికి వెళ్లిన సుజాత, ఆమె భర్త ఇంటికి వెళ్లే సరికి ఇంటి తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి.

లోపలికివెళ్లి చూసేసరికి రక్తపు మడుగులో పడి ఉన్నాడు సుజాత తండ్రి. పీక కోసుకున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ప్రధమచికిత్స అందిస్తూనే అంబులెన్సు కి కాల్ చేసాడు విజయ్.

పది నిముషాలకి వచ్చిన అంబులెన్సు లో హాస్పెటల్ కి తీసుకువెళ్తుండగా, కూరల బ్యాగ్ తో ఇంటికి వచ్చిన సుజాత తల్లి వనజతో కలిసి , అన్నీ అక్కడే పడేసి హాస్పిటల్ కి ఆఘ మేఘాల పై చేరుకున్నారు.

ఇది అసలు ఎవరూ ఊహించని ఘటన కావడంతో ఎవరికీ గుండె దడ తగ్గలేదు.

డాక్టర్ కుట్లువేసి, మెడిసిన్ ఇచ్చి, నయం చేసినా..

అలా కోసుకోవడం చట్టరీత్యా నేరం కాబట్టి పోలీస్ లు ఇంటికి రావడం, విజయ్ ని స్టేషన్ కి రమ్మనడం లాంటివి జరగడం... విజయ్ మనసులో బాధతో నిండిన కోపానికి తెర లేపింది.

ఆనాటి నుండీ విజయ్ ప్రవర్తనలో మార్పు వచ్చింది.

"ఇంత మంది బంధువులు, అయిన వాళ్ళు, నేను, అందరం ఆర్ధికంగా ఆదుకుంటున్నా కూడా... ఇలాంటి పిరికి పనీ ఏమిటి?

ఆయన వల్ల ఎప్పుడూలేనిది నేను పోలీస్ స్టేషన్ కి వెళ్లాల్సి వచ్చింది.! " అంటూ సుజాత మొహమ్మీదే చాలా సార్లు అనేస్తున్నాడు.

అదే సుజాత మనసుని క్షోభ కు గురిచేస్తోంది.!

ఇప్పుడు కూడా తమ్ముడి ఉపనయనం ఉంది కాబట్టి ఊరు పంపిస్తున్నాడే కానీ, తన తండ్రికి చివరి రోజులు అని కాదు. ఒక పూట అయినా వెళ్ళడానికి, తల్లి దగ్గర ఉండడానికి ఒప్పుకున్నాడు అదే చాలు అనుకుంటూ ఉండిపోయింది సుజాత.

అలా సాయంత్రం అయింది. విజయ్ వచ్చి, ఊరు వెళ్ళడానికి బస్సు ఎక్కించాడు. మనసంతా బాధతో మెలిపెట్టేస్తోంది సుజాతకి.

" నాకు చాలా కష్టంగా ఉంది. నా పుట్టింటికి నేను వెళ్ళడానికి స్వేచ్ఛలేదు. ఒక్క పూట మాత్రమే, అది కూడా రాత్రిళ్ళు ఉండడానికి మాత్రమే ఒప్పుకుంటారా?



ఇదే సమస్య అతని తండ్రికి వస్తే...!" అని మనసులోనే బాధపడుతూ...తన తలరాత ఇంతే అని సర్దిచెప్పుకుంటూ... ఎప్పటికో నిద్రలోకి జారుకుంది సుజాత.

కదిలే బస్సు.. కాలానికి మల్లె ఆగకుండా.. ఆమెతో పాటే ఆమె బాధను కూడా మోస్తూ... ముందుకు సాగిపోయింది.తెలవారుతూనే అత్తవారి ఊరు చేరుకుంది సుజాత. ఆమె మరిది వచ్చి ఆమెను ఇంటికి తీసుకువెళ్ళాడు.

ఎప్పటిలాగే ఆమెకు ఈపూటా ఏ ఆదరణ లేదు.

ఇంటికి రాగానే అత్త, మామల కాళ్ళకి దండం పెట్టి, అత్తగారు చెప్పిన పనులన్నీ చేస్తూ పగలు వెళ్ళబుచ్చింది.

రాత్రి భోజనాలు కూడా సిద్ధం చేసి పెట్టి , పుట్టింటికి బయలుదేరింది. అరగంట ప్రయాణం తరువాత పుట్టి పెరిగిన ఇంటికి చేరింది.

ఆఖరి రోజులలో తండ్రి పడుతున్న దీనావస్థ, తల్లి చేస్తున్న సపర్యలు చూస్తూ.. మౌనంగా రోదించింది సుజాత.

ఆ పూట అంత ఆ తల్లి కూతుర్లు.. ఆ పెద్దాయన మంచం దగ్గరే కూర్చుని, వారి పేదరికపు,దీన స్థితి కి తోడైనా అనారోగ్యం గురించి బాధపడుతూ... వారి కష్టాన్ని కన్నీటి రూపంలో కరిగించుకుంటూ.. ఆ రాత్రిని కరింగించారు.

వారి బాధ నేను చూడలేనంటూ... చంద్రుడు బాధాతప్త హృదయుడై.. మబ్బులను కౌగాలించుకుని ఏడుస్తూ...

సూర్యుడ్ని ముందుకు తోసాడు.

తెలవారంగానే.. మళ్ళీ అత్తింటికి వెళ్ళిపోవాలి కదా...

తన కోడలి బాధ్యత నెరవేర్చందుకు వెళ్ళిపోయింది.

రేపటి సంచికలో

**రమ్య నముడూరి. నేనొక గృహిణిని**

**మాది తూర్పు గోదావరి జిల్లా, ముక్కామల గ్రామం.**

## పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలి

- **మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి**
- **గుర్రం గూడా నుండి అల్మాస్గూడ రోడ్డుకు మోక్షం**



**మహేశ్వరం, జూన్ 29 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం 250 కోట్లు మంజూరు చేయగా దయచేసి దాన్ని అడ్డుకోవద్దని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కి విన్నపించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల కంటే ముందు ఎక్కడైతే అసంపూర్తిగా రోడ్డు పనులు మిగిలి ఉన్నవో అట్టి పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యంగా గుర్రం గూడా నుండి అల్మాస్గూడ రోడ్డు వెడల్పు పనులు కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలనిఎన్నికల కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం జరిగిందని .గడ్డం ఎంక్లేవ్ , అరవింద్ నగర్, శ్రీకృష్ణ నగర్, మారుతి నగర్, ఆదిత్య నగర్, లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇన్ని రోజులుగా మీరు పడ్డ అవస్థలకు క్షమాపణ కోరిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజక వర్గంలో పెరుగుతున్న జనాభా నూతనంగా విస్తరిస్తున్న కాలనీలు దృష్టిలో పెట్టుకొని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ పునరుద్ధరణకు నియోజకవర్గ అభివృద్ధి కోసం 250 కోట్లు మంజూరు చేయగా రాజకీయ దురుద్దేశంతోనే నేడు అట్టి నిధులను అడ్డుకుంటున్నారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ అధికారులు మరియు కార్పొరేటర్లు, మహిళా నాయకురాలుపాల్గొన్నారు.



## డి.శ్రీనివాస్ నా రాజకీయ గురువు : మధుయాష్కి గౌడ్

- **ఆయన మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది**
- **డి.శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మధు యాష్కి గౌడ్**

**ఎల్బీనగర్ జూన్ 29 (జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డి శ్రీనివాస్ మృతి పట్ల టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని డి. శ్రీనివాస్ పార్థివదేహాన్ని సందర్శించిన మధుయాష్కి గౌడ్ పుష్ప గుచ్చాన్ని సమర్పించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. డి శ్రీనివాస్ తనకు రాజకీయ గురువు అని, మెంటర్‌గా తనని రాజకీయంగా ఎంతో ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి డి. శ్రీనివాస్ ఎంతో శ్రమించారన్నారు. అధిష్టానానికి, ప్రత్యేకంగా సోనియా గాంధీకి అత్యంత సన్నితుడిగా ఉండేవారన్నారు. తెలంగాణ ఏర్పాటులోనూ ఆయన కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. అనివార్య కారణాలతో ఇతర పార్టీలోకి వెళ్లి వచ్చినప్పటికీ.తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ జెండాతోనే ఉంటానని, చని పోయాక తనపై కాంగ్రెస్ జెండానే ఉండాలని డి.శ్రీనివాస్ పేర్కొన్నారని మధుయాష్కి గుర్తు చేశారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్**





**ఇబ్రహీంపట్నం,జూన్ 29(జనం సాక్షి) :** పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర భూపరి పాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లకు సూచించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాని కి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారు లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ, రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు.

ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్, మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ రెండు వారాలలో ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన 3779 దరఖాస్తులను పరిష్కరించామని, మిగిలిన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని సంబంధిత ఆర్డీఓలకు, తహసీల్దార్లకు సూచించి నట్లు తెలిపారు. చేవెళ్ళ, మొయినాబాద్, యాచారం, కందుకూరు, మంచాల్, మహేశ్వరం మండలాల్లో ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. సంబంధిత మండలాల అధికారులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా అన్నింటినీ పరిష్కరిస్తామని వివరించారు.

అపరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తులను, ఆర్డీఓ, తహసీల్దార్ లాగిన్లలోని పెండింగ్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ క్లియర్ చేస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భూపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టే అడ్డాలో ఎవడిగోల వాడిదే!!!

మా ఊళ్లోని ఉన్నతపాఠశాలలో నిన్నో విచిత్రం జరిగింది.

పదో తరగతికి స్లిప్పు టెస్టు జరుగుతోంది. ఒక అబ్బాయి కాపీపడుతూ అడ్డంగా దొరికి పోయాడు! దాన్ని గమనించిన తెలుగయ్యవారు పుల్లారావు వాని వీపు విమనం మోత మోగించాడు.

కాపీ బాబతుగాడు గాడు మరెవరో కాదు- అదేబడిలో గణితోపాధ్యాయుడైన లెక్కలరావుగారి సుపుత్రుడు. వాడి ఏడ్పుల గగ్గోలు విని ఉగ్రుడైపోయిన లెక్కలరావు "అసలు పిల్లల్ని కొట్టరాదనే చట్టమున్నప్పుడు, ఖాతరు చేయకుండా కొట్టడం ఘోరం, అతిభయంకర నేరం. కాబట్టి పుల్లారావు మీద చర్యలు తీసుకోవాలని హెడ్మాష్టరుకు కొంప్లైంట్ చేశాడు. హెచ్.ఎం.గారు అతన్ని శాంతపర్చి పంపి.తనలో తాను గుంభనంగా విచారించి, నిట్టూర్చి వివరాలు కెదకసాగాడు.

అసలు టెస్టు జరిగే గదిలో వుండాల్సింది సైన్సుమాష్టారు సునకారావు.అత్యవసరంగా అతనికి ఒంటేలు గుర్తొచ్చి,ఖాళీగా స్టాఫ్ రూంలో తచ్చాడుతున్న పుల్లారావును అలా ఇంచార్జిగ వుంచి వెళ్లాడు. పోయినోడు ఆపని ముగించాడో లేదో ఖచ్చితమైన ఆధారాలు లేవు కానీ సూబ్బికొండ అనే తొమ్మిదో తరగతి పిలగాడ్ని పిల్చి సిగరెట్ల కోసం బజారు కొట్టుకు పరుగులు తీయించాడు. గురు సేవలో భాగంగా పొగగొట్టాలు తెచ్చినవాడు అయ్యవారుకర్పించి తనమానాన తన తరగతికి వెళ్లలేదు. అయిదు నక్షత్రాల చాకోలెట్ ఒకటి తెచ్చి, దానికి చిన్న పాటి లవ్వులెటరు జత చేసి ఎనిమిదో క్లాసు గదిలోకి కిటికీ గుండా సుందరాంగి అనే తన గర్లు నేస్తానికి చేరేలా జారవిడిచాడు!!

దానికి పుల్లారావు చేటంత ముఖాన్ని స్పూనంత చేసుకొని "సారూ! నాకామాత్రం ఇంగితం లేదా?? వాడు అయ్యవారి కడుపులో పుట్టికూడా ఇంతపని చేయవచ్చా?? వాని పొట్ట వాడు శుభ్రంగా రాసుకొంటే నాకేం కడుపుమంట?? నేను కూడా చదువుకొనే పిల్లలున్న తండ్రినే కదా!! వాడెంత హేయమైన పని చేశాదనుకొన్నారు?? గైడునుండి జవాబులన్నీ మట్టసంగా కత్తిరించి, గమ్ము పూసి ఆన్సరుషీట్లకు అతికించాడు. అందుకోసం వాన్ని కొట్టానుకానీ కాపీ చేసిందానికి కాదు!!" అని సవినయంగా విన్నవించు కొన్నాడు. "అసలు ఈ మార్కులు ఎందుకు పనికొస్తాయయ్యా?? ఏదో 40 నిమిషాల కాలక్షేపానికి చిన్న ప్రయోగం చేశాడనుకోక అంతగా పేట్రేగడం మన విద్యా వ్యవస్తకే మచ్చ తెచ్చేదిగా ఉంది."అన్నాడు హెచ్.ఎం.

అదేసార్ నాబాధకూడా!!ఈ పరీక్షలు రాయకపోయినా ఏం కొంపలు మునగవు. పోనీ కత్తిరింపు పనీయినా పద్ధతిగా చేశాడా...నిన్ననే మార్కెట్టుకొచ్చిన "పదిమంది వండిన పసందైన గైడ్" ను మా అమ్మయికోసం కొన్నాను. దాన్నుండి ముఖ్యమైన జవాబులన్నీ కత్తిరించేశాడు. అందునా మా అమ్మాయికి నోడ్సురాసుకొనే అలవాటుకూడాలేదు!! ఇప్పుడు చెప్పండి సార్ నా స్తానంలో మీరే గనక ఉంటే ఏం చేసేవారో??" అని మెల్లగా దులప సగాడు. ఆ సీక్వెన్సు ముగియకుండానే హిందీ టీచరు కోమల కాళింది గురి చూసి విసరిన వడిశల రాయిలా ఆఫీసు గదికొచ్చింది.

"సార్ ఇది బడా?? లేక చేపలసంతా?? చూడు వీడు పిల్ల వెధవ ముసలవ్వ జడపొడుగంత లేడు. లవ్వు లెటరంటూ ఏం కూశాడో? అసలు ఈ మగజాతికి ఆడ శివంగుల్ని ప్రేమించే అధికారం ఎవరిచ్చారు?? అది కూడా ఉత్తి ధర్మాన కాకుండా చాక్లెట్లిచ్చి ప్రలోభ పెడ్తున్నాడు. దాన్ని కూడా కాస్సేపు పక్కనపెట్టి ఇంకా ఏం గోకాడో చూడండి.."ఇక్కడ ఎవరెవ్వరు ఎవ్వరెవ్వర్తో లవ్వాట సాగిస్తున్నారో..,మేరెవర్తో రహస్యంగా కిస్సులు కొనసాగిస్తున్నారో, తమరు లేనప్పుడు విద్యాధికారి మీ ఇంటికి ఎందుకువెళ్తున్నాడో...పచ్చిగా రాశాడు.

అంతటితో ఊరుకొన్నాడా!! నాది పాచి మొహమట!!నా జుట్టు కొత్తిమీర కట్టట!!నాకన్నా ఆ తొమ్మిదో తరగతి అమ్మాయే అదేదో సినిమా హీరోన్ను లగా సూపరుగా వుందట!! ఇప్పుడు చెప్పండి సార్ ఏం మొఖం పెట్టుకొని ఈ బడిలో ఉండాలి? ఇక్కడ ఏం జరుగుతోందో నాకిప్పుడే తెలియాలి?? "అని నిలదీయ సాగింది. ఎవరిగోల ఏమిటో అర్థం కాక సతమతమవుతూ తల్లోని వెంట్రుకలి పీకేసుకొందామని ప్రయత్నించ బోయేంతలో...పి.ఇ.టి.పోట్లదుర్థి దురుసుగా వచ్చాడు.

"ఏం సార్ మాపిల్లలు ఇక్కడికొచ్చేది చదువుకోవడానికా?? లేక మన అయవార్లకు సిగరెట్లు తేవడానికా!!మా అబ్బాయి సుబ్బికొండ ఎంతెంత అమాయకుడో లోకానికంతా తెల్సు. పుట్టుకతో వచ్చింది పుడకలతోనూ పోదన్నట్లు- అలవాట్లు మానక సిగరెట్లు తెప్పించుకోవడం తప్పు కానప్పటికీ కొట్టుకెళ్లడానికి లంచంగా చాక్లెట్లిచ్చి పిల్లల్ని చెడుమార్గం పట్టించడం ఎంతవరకు సమర్ధనీయమని నేను మిమ్ము నేరుగా ప్రస్నిస్తున్నాను??

ఆ అమాయకునికి చాక్లెట్టివ్వబట్టేగదా ఎవరికైనా దానం చేస్తే పుణ్యమొస్తుందని ఒక అమ్మాయి కిచ్చాడు. అలా ఇవ్వడం ఏలా తప్పవుతుంది?? ఆ నిజాన్ని తప్పు దోవ పట్టించడానికి ఎవరో ఆకతాయిలు రాసిన లవ్వులెటర్ని దానికి జత చేసి నీలాపనిందలు వేయడం విద్యావంతులంతా తలదించుకొనేలా చెస్తోంది. ఇక్కడ ఇంకా ఏఏ అరాచకాలు జరుగుతున్నాయో బయటికి లాగన్ని సార్??"అని బిగ్గరగా అరుస్తూ బల్ల గుద్దసాగాడు. అసలిక్కడ సమస్య ఏదో? బాధలెవరివో?? బాధితులెవరో??దేనికెవరు బాధపడాల్నో??దేనికెవరు సంజాయిషీ ఇచ్చుకోవాలో తేల్చుకోలేక హెడ్మాష్టరుగారు తలతిరిగి టేబిలుమీద దబీమని పడిపోయాడు!!

**- సద్లపల్లె చిదంబరెరెడ్డి**

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
30 జూన్ 2024
తెలంగాణ

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రూ.655 కోట్లతో 6 రోడ్లు మంజూరు

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**ఖమ్మం బ్యూరో, జూన్ 29(జనంసాక్షి)**
గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు. అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు. ఖమ్మం చుట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్లు. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము. శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు.కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్, నేషనల్ హై వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 8 సోమవారం యధావిధిగా ప్రజావాణి

**జూలై 8 సోమవారం జిల్లా స్థాయి నిర్వహిస్తాము**

**ప్రజలు ఈ సోమవారం సైతం మండల స్థాయిలో**

**నిర్వహించే ప్రజావాణిలోనే ఫిర్యాదులు సమర్పించాలి**

**కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**నల్లగొండ జూన్ 28, (జనంసాక్షి)**
తదుపరి జులై 8 సోమవారం నుండి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డ తెలిపారు.ఈ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదులు సమర్పించాలనుకొనే పిర్యాదుదారులు సంబంధిత మండలాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనే ఫిర్యాదులు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారుఅయితే తదుపరి వచ్చే సోమవారం జూలై 8 నుండి జిల్లా ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని ,ఆ ప్రజావాణిలో విద్య,వైద్యం,అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించాల్సి ఉంటుందని,అలాగే మండల స్థాయిలో పిర్యాదులు సమర్పించి15 రోజులైనా పరిష్కారం కానివి మాత్రమే జిల్లా స్థాయికి రావాలని, ఆయన పునరుద్ఘటించారు. భూములు,ధరణి కి సంబంధించిన ఫిర్యాదులు మండల స్థాయిలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకోని ఫిర్యాదులను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు.

# ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కారం

**క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీంలు**

**కలెక్టర్ సి నారాయణరెడ్డి**

నల్లగొండ బ్యూరో, జూన్ 28, (జనంసాక్షి):
ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కస్తామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని కలెక్టర్,ప్రిన్సిపల్ సెక్రెటరీ,సీసీఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ కు తెలిపారు.శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్లో ధరణి సమస్యలు,పరిష్కారాలపై రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిసిఎల్ఏ ఇంచార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పగా ప్రిన్సిపల్ సెక్రటరీ తెలుపగా,నల్గొండ జిల్లాలో మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, త్వరలోనే జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లాలో ఉన్న ఆర్డీవోలు,ఎమ్మార్వోలతో కలెక్టర్ సి నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ధరణి సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదించాలని, వీలైనంత తొందరగా పెండింగ్ లేకుండా చూసుకోవాలని,అదే తరుణంలో తప్పులు చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే శనివారం వరకు ఎటువంటి పెండింగ్ సమస్యలు లేకుండా అన్ని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీటిలో కోర్టు కేసులు,నాలా కేసులు,పిఓబి కేసులు,రివర్స్ బ్యాక్ కేసులు అన్నింటిని పరిష్కరించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# డీఏఓ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో నిర్వహించే డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శనివారం ప్రకటనలో తెలిపారు.డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కోదాడలో రెండు, సూర్యాపేటలో ఒక సెంటర్ నందు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం 10గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు ఉదయం 8.30గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షకు వచ్చే ముందు కమిషన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మాక్ టెస్ట్ లింక్ ఉపయోగించి ప్రాక్టీస్ చేసుకోవచ్చని అన్నారు.పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్లు, సెల్ ఫోన్లు, వాచ్ లు, గాడ్జెట్, లను అనుమతి లేదని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లకు అనుమతి లేదని పేర్కొన్నారు. బయో మెట్రిక్ విధానం ద్వారా చెక్ ఇన్ చేస్తుండటం వలన అభ్యర్థులు తమ చేతులపై మెహంది, ఇంక్, టాటులు వేసుకోవద్దని సూచించారు.

# భవిష్య మెడికల్ అకాడమీ విద్యార్థులకు మంత్రి తుమ్మల అభినందనలు



**కల్లూరు జూన్ 29(జనంసాక్షి):**
ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో ఖమ్మం భవిష్య మెడికల్ అకాడమీకి చెందిన ఎస్.కె సన 438/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకర్ గా, ఈ దివ్య 436/440 ఎస్ రాధాకృష్ణ, సాయి 436/440 మార్కులు సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. చక్కటి మార్కులు సాధించి తెలంగాణ నెంబర్ 1 ర్యాంకర్ గా నిలిపిన అకాడమీ చైర్మన్ బండి రామిరెడ్డిని డైరెక్టర్ శ్రీలతను, విద్యార్థులను అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత డాక్టర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్లూరు తెలంగాణ గ్రామర్ స్కూల్ లో చదివిన షేక్ సన ఈదర దివ్య లను వారి తల్లదండ్రులను ఎస్ కే. ఈసుబు, ఈదర మరేశ్ లను జిల్లా కాంగ్రెస్ నాయకులుచంద్రరావ అభినందించారు.జి ఎం. వి.ఎస్ ఎస్.మూర్తి, ఏ జి ఎం . శీలం చెన్నారెడ్డి, శీలం దుర్గలత, ప్రిన్సిపాల్ సుమలత, రజనీ సీనియర్ అధ్యాపకులు భాస్కరరావు , నరేంద్ర కుమార్, రవీంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ నాగేశ్వరరావు, నరసింహారావు రాంబాబు, రాహుల్ , సత్యనారయణ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నేడు డిప్యూటి సీఎం పర్యటన..

**ప్రయివేటు ఆసుపత్రిని ప్రారంభించనున్న డిప్యూటి సీఎం భట్టి**

**చింతకానిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**మధిర ఆర్.సి.జూన్ 29 (జనంసాక్షి):**
డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మంలో జిల్లాలో పర్యటిస్తారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్ను ప్రారంభిస్తారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేస్తారు. ఆ తరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యా క్రమంలో పాల్గొంటారు. ఆతరువాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్కు తిరుగు ప్రయాణం అవుతారు.

# విద్యుత్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండ

**ఎమ్మెల్యే బాలు నాయక్**



కొండమల్లేపల్లి జూన్ 29 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ డివిజన్ ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జనప్రియ గార్డెన్ లో దేవరకొండ డివిజన్ ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ సెక్రటరీ ఎం.డి నిరంజన్ అలీ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. యూనియన్ బలోపేతానికి సహకరిస్తూ యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వపరంగా విద్యుత్ కార్మికుల బలోపేతానికి కృషి చేయాలని యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను కోరారు వివిధ యూనియన్ల నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దేవరకొండ డివిజన్ ఐఎన్టీయూసీ 327 యూనియన్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించిన యూనియన్ కార్మికులకు అభినందనలు తెలుపుతూ దేవరకొండ డివిజన్ లోని విద్యుత్ కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తానని విద్యుత్ కార్మికులందరూ యూనియన్ బలోపేతానికి సహకరించాలని దేవరకొండ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ, ఎన్ టి యు సి కార్యాలయాలకు స్థలాలను మంజూరు కు సహకరిస్తానని అలాగే వివిధ సంఘాలకు ఇండస్థలాలకు మాటిచ్చామని ఇచ్చిన మాట ప్రకారం త్వరలో ఇండస్థలాలు మంజూరు చేస్తామన్నారు అనంతరం స్టేట్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ ఇనుగాల శ్రీధర్, స్టేట్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ ఎం సురేష్ కుమార్, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ భూపాల్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ ప్రెసిడెంట్ అమర్ కుమార్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ పి నారయ్య, సర్కిల్ ట్రెజరర్ హరిప్రసాద్, డివిజన్ సెక్రెటరీ ఎం డి.నిరంజన్ అలీ, రవి కుమార్, రాంబాబు, జగాల్ రెడ్డి, కిషన్, యాదయ్య, శేఖర్, ఠాగూర్, మహేష్ రెడ్డి, పాశం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,దేవరకొండ పట్టణ అధ్యక్షులు యూనుస్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్, ఎంపీటీసీ జగన్ నాయక్, ఐఎన్టీయూసీ నాయకులు మురళీ కృష్ణ, నాయిని మాధవరెడ్డి, కోట్ల జగదీష్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ లాలు నాయక్, వివిధ సంఘాల విద్యుత్ కార్మికులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పీసీ మహలనోబిస్ సేవలు స్ఫూర్తిదాయకం

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
గణాంకవేత్త పిసి మహలనోబిస్ జయంతిని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ లో 18వ జాతీయ గణాంక దినోత్సవాన్ని ముఖ్య ప్రణాళికా అధికారి ఎల్.కిషన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హాజరై పిసి మహలనోబిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ మహలనోబిస్ 1946లో ఐక్యరాజ్యసమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రవర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా, 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో కీలకపాత్ర వహించారని అన్నారు.1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించి, రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ఎనలేని కృషి చేశారని అన్నారు.ప్రస్తుతం రాష్ట్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం నిర్ణయం తీసుకోవడానికి డేటాను ఉపయోగించడం అనే అంశాన్ని ఎంచుకొని కృషి చేయడం జరుగుతుందని, సమాచార సేకరణలో నిబద్దత పాటించాలని, నిత్య జీవితంలో గణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022-23 పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో గణాంక అధికారి వి.శ్రీనివాస రావు, ఏవో సుదర్శన్ రెడ్డి, లెక్చరర్ చింత లింగం, టిఎన్జివోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, ఉప గణాంకాధికారులు ఏ.కిషన్, ఎం.రాజేష్, బాదే లింగయ్య, లోక్య, రామారావు,కోటేశ్వర రావు, శివలింగా ప్రసాద్, బాలాజీ, నరేందర్, అశోక్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంతో చెరువును ఆక్రమిస్తున్న నాయకులు

- చెరువు ఆనవాళ్లు లేకుండా
- దర్జాగా కబ్జా చేస్తున్న నాయకులు
- అధికారులకు తెలిపిన పట్టించుకోని వైనం..

**ఆత్మకూర్ ఎస్ జూన్ 29 (జనంసాక్షి):**
అధికారం ఉంటే ఎలాంటి అక్రమాలకైనా పాల్పడడం నాయకుల సహజలక్షణం. రాజకీయ నాయకుల అండతో దొరికిన కాడికి దోచుకుంటున్నారు. పచ్చని పల్లెల్లో రాజకీయ చిచ్చు మొదలవుతుంది. ప్రశాంతంగా ఉన్న పల్లెలు చెరువు ప్రభుత్వ భూముల ఆక్రమణలతో వర్గ విభేదాలు ఏర్పడి సామాన్యుడు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి మండలంలో నెలకొంది. . ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామంలో గత నాలుగేళ్లుగా ఊర చెరువుని పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులు రాజకీయ నాయకుల అండతో ఆక్రమించుకుంటున్నారు. ఆక్రమించుకోవడం అంటే సాదాసీదా కాదు చెరువులోని మట్టి తెచ్చి శిఖంబులను పూడ్చివేసి ఎకరాల కొద్దిగా ఆక్రమించుకుంటున్న సంఘటన గత కొంతకాలంగా కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు దీంతో చెరువు నామరూపాలు లేకుండా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం అధికారంలో సమయంలో ఆ రాజకీయ నాయకుల అండతో శివారులో రైతులు రాత్రి వేళల్లో జెసిబిలు ట్రాక్టర్లతో మట్టి తెచ్చి చెరువులు పోసి కొన్ని ఎకరాలు ఆక్రమించుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రస్తుత నాయకులు అండతో మరి కొంతమంది రైతులు చెరువు ఆక్రమించడం కాకుండా ఏకంగా అలుగుని సైతం మట్టి తో పుడ్చి వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. చెరువు నీళ్ళు బయటికి పోయేలా ఏకంగా భారీ సిమెంట్ పైపులు వేసి అక్రమించినట్లు ఆరోపించారు.ఈ విషయమై ఇటీవల జిల్లా కలెక్టర్ కు రైతులు ఫిర్యాదులు చేయగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు ఉన్న నాయకుల అండతో కొందరు చెరువును ఆక్రమించుకోగా ప్రస్తుత అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు మరికొంతమంది చెరువు భూములను మట్టితో పూడ్చివేసి ఆక్రమించుకుంటున్నారు. గట్టికల్లు ఊర చెరువు సర్వే నెంబర్ 143 లో 29.04 ఎకరాలు విస్తీర్ణం ఉండగా



అది ఇప్పుడు పన్నెండు ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైనట్లు రైతుల ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువులు సందర్శించి ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇవ్వడమే కాకుండా పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం మానేశారనీ ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎంత మంది అధికారులకు ప్రజా ప్రతినిధులకు పిర్యాదు లు చేసినా పట్టించు కోవడం లేదనీ ఇది ఇలాగే కొనసాగితే మరో 4 ఏళ్ళలో చెరువు కనుమరుగయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో పని చేయుచున్న ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పలు శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు జవాబుదారీతనంతో సేవ లందించాలని, ఉద్యోగులు, సిబ్బంది తప్పక సమయపాలన పాటించాలని సూచించారు. కార్యాలయాల్లో రికార్డ్ గదులతో పాటు హాజరు రిజిస్టర్స్ లను పరిశీలించారు.సమయానికి రాని సిబ్బందిపై వాకబ్ చేశారు, రికార్డ్స్ గదుల్లో సరైన రీతిలో రికార్డులను ఉంచాలని, అన్ని కార్యాలయా లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా రెవెన్యూ, ఎలక్షన్ సెల్, రెవెన్యూ రికార్డ్ రూమ్, డిపిఆర్ఓ, డీటీవో, డిఎంహెచ్వో, డిపిఓ, డిఆర్డిఏ, పౌరసరఫరాలు, డిఎఫ్ఓ, ఉద్యాన తదితర శాఖల కార్యాలయాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విపణి

# 'ఐవీఎఫ్‌తో కవలలకు జన్మనిచ్చా': ఈశా అంబానీ



ముంబయి: అపర కుబేరుడైన ముకేశ్ అంబానీ తనయగా, యువ వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఈశా అంబానీ పిరమాల్ తన వ్యక్తిగత జీవితం గురించి ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. ఐవీఎఫ్‌పద్ధతిలో తాను కవలలకు జన్మనిచ్చినట్లు తెలిపారు. తాజాగా ఆమె ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ మ్యాగజైన్ వోగ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. "నేను ఐవీఎఫ్‌తో పిల్లలకు జన్మనిచ్చిన విషయాన్ని చాలా త్వరగా బయటపెడుతున్నాను. అంతా ఈ పద్ధతిని సాధారణంగా భావించాలనే ఉద్దేశంతో దీనిని వెల్లడిస్తున్నాను. దీనిగురించి ఎవరూ సిగ్గుపడాల్సిన పని లేదు. అయితే ఐవీఎఫ్ చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఆ చికిత్స తీసుకుంటున్నప్పుడు శారీరకంగా చాలా అలసిపోతారు. మనకు ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్నప్పుడు.. సంతానం కోసం దానిని ఎందుకు ఉపయోగించుకోకూడదు. అది మీరు సంతోషపడాల్సిన అంశం. దాచే విషయం కాదు. దీనిగురించి మీరు ఇతర మహిళలతో మాట్లాడితే.. ఈ ప్రక్రియ సులభంగా అనిపించొచ్చు" అని ఈశా అభిప్రాయపడ్డారు. ఈశా, ఆనంద్ పిరమాల్‌కు 2018లో వివాహం జరిగింది. ఆమె 2022లో ఆద్యశక్తి, కృష్ణలకు జన్మనిచ్చారు.

**అనంత్ అంబానీ-రాధిక ప్రీవెడ్డింగ్ వేడుకల్లో సామూహిక వివాహాలు**

ఆమె తల్లి, ముకేశ్ సతీమణి నీతా అంబానీ కూడా ఈశా, ఆకాశ్‌కు జన్మనిచ్చేందుకు ఈ ఐవీఎఫ్‌నే ఆశ్రయించారు. దీనిగురించి ఓ సందర్భంలో ఆమె వెల్లడించారు. "నేను గర్భం దాల్చలేనని వైద్యులు చెప్పినప్పుడు ఎంతో వేదనకు గురయ్యా. అప్పుడు నా వయసు 23 సంవత్సరాలు. అయితే, నా డాక్టర్ స్నేహితురాలు నాకు ఆ బాధను తొలగించింది. ఐవీఎఫ్ వల్ల నేను కవలలకు జన్మనిచ్చా" అని నీతా తెలిపారు. ఈ ఐవీఎఫ్ క్లిష్టమైన ప్రక్రియే అయినప్పటికీ.. ఇది ఎన్నో జంటల్లో ఆనందాన్ని నింపుతోందని వైద్య నిపుణులు వెల్లడించారు. ఈశా ఈ విషయాన్ని బయటకు వెల్లడించడం గ్రేట్ అని, అదేమీ మచ్చ కాదని అన్నారు. ఐవీఎఫ్ నే.. టెస్ట్‌ట్యూబ్ బేబీ విధానం అంటారు. ఇందులో ఆడవారి నుంచి పక్వమైన అండా లను బయటకు తీసి, ప్రయోగ శాలలో ఒక పాత్రలో పెట్టి, మగ వారి వీర్య కణాలతో ఫలదీకరణ చెందిస్తారు. ఈ ప్రక్రియలో ఏర్పడిన తొలి దశ పిండాల్లో రెండు, మూడింటిని ఆడవారి గర్భంలో ప్రవేశపెడతారు. అవి అక్కడ కుదురుకొని పెరగటం మొదలెడతాయి. ఈ పద్ధతిలో సాధారణంగా ట్విన్స్‌కు జన్మనిచ్చే రేటు పది శాతం ఉంటుంది. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఐవీఎఫ్ ట్రీట్‌మెంట్ జరుగుతుంది.

**స్నేహితురాలే ఇంటి సభ్యురాలైంది**

ఈ సందర్భంగా ఈశా.. శ్లోకా అంబానీ, రాధికా మర్చంట్‌తో ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. "నా సోదరుడు ఆకాశ్ అంబానీ శ్లోకను పెళ్లి చేసుకోవాలనుకున్నప్పుడు నేను ఎంతో సంతోషించా. ఆమె ప్రియమైన స్నేహితురాలు కావడమే అందుకు కారణం. ఎదిగేకొద్దీ మా బంధం బలపడింది. ఇప్పుడు కూడా మేం లండన్‌లో ఒకే ఇంట్లో ఉంటాం. పిల్లలతో మేం అక్కడ ఉంటే.. ఆకాశ్, ఆనంద్ పిరమాల్ ముంబయిలో ఉంటారు. అసలు మనిద్దరం పెళ్లి చేసుకున్నామా..? అంటూ మేం జోకులు వేసుకుంటూ ఉంటాం" అని వారి మధ్య ఉన్న ఆత్మీయతను బయటపెట్టారు. త్వరలో తన తమ్ముడు అనంత్ అంబానీ.. రాధికా మర్చంట్‌ను వివాహం చేసుకోబోతున్నారు. "అనంత్ నాకు చిన్న పిల్లాడిలా అనిపిస్తుంటాడు. అందుకే నాకు రాధిక కూడా అలాగే అనిపిస్తుంటుంది. మా అమ్మ, శ్లోక, రాధిక నా జీవితంలో నాకు సన్నిహితులు" అని అన్నారు.



# పోర్టింగ్‌కు కొత్త రూల్..

## సిమ్ మార్చాక 7 రోజులు ఆగాల్సిందే..!

ఢిల్లీ: సిమ్ స్వాప్ లేదా మార్పిడి తర్వాత మొబైల్ నంబర్ పోర్టింగ్‌కు అర్హత పొందేందుకు ఏడు రోజుల నిరీక్షణ సమయం ఉంటుందని టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది.

ఈ కొత్త నిబంధన జులై 1 నుంచి అమల్లోకి రానుంది. మొబైల్ ఫోన్ నంబర్ల వినియోగించి జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ ఈ చర్యలు చేపట్టింది.

ఇంతకు ముందు సిమ్ స్వాప్ చేసిన సందర్భంలో నిరీక్షణ సమయం 10 రోజులుగా ఉండగా.. తాజా సవరణలో దాన్ని ఏడు రోజులకు తగ్గించింది. దీంతో ఇకపై ఏడు రోజుల్లోగా నంబరు మార్చు కునేందుకు యూనిక్ పోర్టింగ్ కోడ్ ను కేటాయించారు. సిమ్ స్వాప్ తర్వాత 10 రోజుల నిరీక్షణ సమయం ఎక్కువని పలు సంస్థలు అభిప్రాయపడగా, 10 రోజుల నిరీక్షణ సమయం వల్ల చందా దారులకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు మరికొన్ని సంస్థలు వెల్లడించాయి. 2-4 రోజుల సమయం సరిపోతుందని తెలిపాయి.

# భారత్ ఎలక్ట్రానిక్స్‌కు రూ.3,172 కోట్ల ఆర్డర్లు

ఢిల్లీ: నవరత్న హోదా కలిగిన ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బీఈఎల్) రూ.3,172 కోట్ల ఆర్డర్లను దక్కించుకుంది. చెన్నై కేంద్రంగా పనిచేసే ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)తో ఇందుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నట్లు బీఈఎల్ తెలిపింది.

ఇందులో భాగంగా అధునాతన, దేశీయంగా డిజైన్, అభివృద్ధి చేసిన సైటింగ్ అండ్ ఫైర్ కంట్రోల్ వ్యవస్థ(ఎఫ్‌సీఎస్) సరఫరా, ఇన్‌స్టాలేషన్ బాధ్యతలను బీఈఎల్ చేపట్టనుంది. భారత సైన్యానికి బీఎంపీ 2/2కే ట్యాంక్‌లను ఆధునికీకరణకు ఇది తోడ్పడుతుంది. అదనంగా డాప్లర్ వెదర్ రాడార్, క్లాస్‌రూమ్ జామర్స్, విడిభాగాలు, సేవల కోసం రూ.481 కోట్ల ఆర్డర్లను బీఈఎల్ పొందింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం రూ.4,803 కోట్ల ఆర్డర్లను బీఈఎల్ అందుకుంది.

# క్రెడిట్ కార్డు రూల్స్‌లో మార్పులు.. ఈ జాబితాలో మీ బ్యాంక్ ఉందా?



ప్రముఖ బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు నిబంధనల్లో కొన్ని మార్పులు చేశాయి. రివార్డు పాయింట్లు, వాటి ప్రయోజనాల్లో సవరణలు చేశాయి. జులై నెలలోనే ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సిటీ బ్యాంక్ ఈ జాబితాలో ఉన్నాయి. ఇంతకీ ఆ మార్పులేంటో చూసేయండి. ఎస్‌బీఐ: క్రెడిట్ కార్డు రివార్డులకు సంబంధించి ఎస్‌బీఐ కార్డ్స్ కొన్ని మార్పులు చేసింది. ప్రభుత్వ సంబంధిత లావాదేవీలపై రివార్డు పాయింట్ల జారీని నిలిపివేస్తోంది. జులై 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. కొన్ని రకాల కార్డులపై మాత్రం జులై 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్: క్రెడిట్ కార్డు రీప్లేస్‌మెంట్ ఛార్జీలను రూ.100 నుంచి రూ.200కు ఐసీఐసీఐ బ్యాంక్ (ఎమరాల్డ్ కార్డు మినహా) పెంచింది. అదే సమయంలో చెక్/ క్యాష్ పికప్ ఫీజు, స్లిప్ రిక్వెస్ట్, డయల్ ఏ డ్రాఫ్ట్ లావాదేవీ ఛార్జీ, ఔట్ స్టేషన్ చెక్ ప్రాసెసింగ్ ఫీజు, డూప్లికేట్ స్టేట్‌మెంట్ రిక్వెస్ట్ వంటి వాటిపై ఛార్జీలను తొలగించింది. జులై 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్: క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ పేమెంట్ యాప్స్ నుంచి చేసే రెంట్ పేమెంట్స్‌పై ఇకపై ఛార్జీలు వసూలుచేయాలని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నిర్ణయించింది. రెంట్ పేమెంట్‌పై 1 శాతం చొప్పున ఛార్జీ వసూలు చేయనుంది. ఆగస్టు 1 నుంచి ఈ కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. సిటీ బ్యాంక్: సిటీ బ్యాంక్ కార్యకలాపాలను యాక్సిస్ బ్యాంక్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఆ బ్యాంక్‌కు సంబంధించి క్రెడిట్ కార్డు అకౌంట్స్ జులై 15 నాటికి యాక్సిస్ బ్యాంక్‌లో పూర్తిగా విలీనం అవుతాయి. కొత్త యాక్సిస్ బ్యాంక్ కార్డులు జారీ అయ్యేవరకు సిటీ బ్రాండ్ కార్డులు పనిచేస్తాయని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది. అలాగే, విలీనం వరకు ఉన్న పాయింట్లు ఎప్పటికీ ఎక్స్‌పైర్ కావని, మైగ్రేషన్ తర్వాత మాత్రం మూడేళ్లకే రివార్డు పాయింట్లు ఎక్స్‌పైర్ అవుతాయని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.15 | ₹ 5.17 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
| --- | --- |
| ₹66,250 (22 క్యారెట్లు) | ₹72,280 (24 క్యారెట్లు) |

చెన్నై

| | |
| --- | --- |
| ₹66,850 (22 క్యారెట్లు) | ₹72,930 (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 94,500

# ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను సవరించిన ఐసీఐసీఐ బ్యాంక్

ప్రముఖ ప్రైవేట్‌రంగ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంకు 2024 జూన్ 29 నుంచి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను సవరించినట్లు బ్యాంకు వెబ్‌సైట్ తెలిపింది.

7 నుంచి 29 రోజుల ఎఫ్‌డీలపై కనిష్ఠంగా 3% వడ్డీని పొందనుండగా.. ఇదే కాలవ్యవధి డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు 3.50% వడ్డీ పొందుతారు. సాధారణ డిపాజిటర్లు 15 నెలల నుంచి 18 నెలల లోపు డిపాజిట్లపై గరిష్ఠంగా 7.20% వడ్డీ పొంద నుండగా, సీనియర్ సిటిజన్లు ఇదే కాలవ్యవధికి గరిష్ఠంగా 7.75% వరకు వడ్డీ పొందుతారు. సాధారణ డిపాజిటర్లు 5 ఏళ్ల ట్యాక్స్ సేవర్ ఎఫ్‌డీపై 7% వడ్డీ పొందనుండగా.. ఇదే కాలవ్యవధి డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు 7.50% వరకు వడ్డీని అందిస్తామని బ్యాంక్ ప్రకటించింది. ఈ వడ్డీ రేట్లు రూ.3 కోట్ల వరకు ఉన్న డిపాజిట్లపై వర్తిస్తాయి.

# ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

## 1ననే 90శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి


**బ్యాంకుల నుంచి ముందే నగదు తెప్పించుకోవాలి - కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**



**అమరావతి,జూన్29 (జనంసాక్షి):** జులై ఒకటో తేదీనే 90 శాతం పింఛన్లు పంపిణీ చేయాలని ఏపీ సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'జులై 1న 65,18,496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయాలి. ఇందుకోసం రూ.4,399.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పింఛన్ల పంపిణీ నిమిత్తం ఇతర ప్రభుత్వ విభాగాల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి. సోమవారం ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీ ప్రారంభం కావాలి. జులై 1న 90 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి. ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా అధికారులు విత్ డ్రా చేసుకోవాలి. ఏ బ్యాంకులోనైనా డబ్బులు శనివారం రాత్రి కల్లా ఇవ్వలేకుంటే.. అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి సంబంధిత పింఛన్ల మొత్తాన్ని అందజేయాలని బ్యాంకు అధికారులకు సీఎస్ నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లతో శనివారం సీఎస్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షన్లకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. జూలై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటి ఫించన్లు పంపిణీ చేయనున్నారు. పంపిణీకి సంబంధించి రూ.4 వేల 399.89 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర ఫంక్షనరీల సేవలను కూడా వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఫించన్లు పంపిణీ పక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6గంటలకు పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

# సిఎం పెన్షన్ల పంపిణీ షెడ్యూలు ఖరారు

## పెనుమాకలో నేరుగా అందచేయనున్న బాబు



**అమరావతి,జూన్29 (జనంసాక్షి):**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇంటికి వెళ్లి పెన్షన్లను తన చేతుల మీదుగా అందజేయనున్నారు. దేశ చరిత్రలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి సీఎం పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారి. పేదింటి మహిళకు సీఎం స్వయంగా పెన్షన్ అందచేయడం ఇదే ప్రథమం. సీఎం పర్యటనతో పెనుమాక వచ్చి అధికారులు పరిశీలించారు. పెన్షన్ లబ్దిదారుల జాబితా అధికారులు సేకరించారు. అయితే మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో సుగాలి తండాకు చెందిన తండ్రి, కూతుళ్లకు జూలై నెల 1న ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు పెన్షన్ ఇవ్వనున్నారు. పెనుమాక గ్రామానికి చెందిన ఇస్లావత్ సాయికి ఒంటరి మహిళా పెన్షన్ కింద పెంచిన రూ.1000తో కలిపి రూ.4000 వేలు ఏప్రిల్, మే, జూన్‌లో పెంచిన పెన్షన్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7వేలు స్వయంగా అందించనున్నారు. ఆమె తండ్రి బానావత్ పాములుకు పెంచిన వెయ్యి రూపాయిలతో కలిపి రూ. 4 వేలు ఏప్రిల్, మే, జూన్ నెలలను కలిపి మొత్తం మొత్తంగా రూ.7 వేలు స్వయంగా అందజేస్తారు. కాసేపు బానావత్ పాముల ఇంటి వద్దే ఉండి అక్కడ నుంచి అంగన్వాడీ కేంద్రానికి కాలినడకన చేరుకోనున్నారు. అంగన్వాడీ కేంద్రం ముందున్న చెట్టు వద్ద నిలబడి గ్రామస్థులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. సీఎం గ్రామస్థులతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా నామకరణం చేశారు. ప్రజల సమస్యలు వినే ప్రజావేదికను మాజీ సీఎం జగన్ కూల్చేసిన విషయం తెలిసిందే. పెనుమాక గ్రామంలో ప్రజలతో మాట్లాడే ప్రాంతానికి ప్రజావేదికగా సీఎం చంద్రబాబు నాయుడు నామకరణం చేయనున్నారు.

# వేమన వర్సిటీ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

## ఆమోదించిన ఉన్నత విద్యామండలి

**కడప,జూన్29 (జనంసాక్షి):**

యోగి వేమన వర్సిటీ(వైవీయూ) ఉప కులపతి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. వారి రాజీనామాలను ఉన్నత విద్యామండలి ఆమోదించింది. వీరిద్దరూ వైకాపాతో అంటకాగినట్లు ఆరోపణలున్నాయి. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. మరోవైపు విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ పదవికి రామచంద్రారెడ్డి రాజీనామా చేశారు. అనంతరం కడపలోని వైవీయూలో ప్రొఫెసర్‌గా చేరారు. నిబంధనలకు విరుద్ధంగా కడప ఆర్కిటెక్చర్ అండ్ ÷న్ ఆర్ట్స్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఉన్న సురేంద్రనాథ్‌రెడ్డి రిలీవ్ అయ్యారు. ప్రభుత్వం మారడంతో తనను రిలీవ్ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రిలీవ్ చేయాలని నిర్ణయించింది. దీంతో ఆయన తిరిగి వైవీయూలో ప్రొఫెసర్‌గా చేరనున్నారు. మూడేళ్లపాటు సురేంద్ర ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా వ్యవహరించారు.

# రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డా


## రెండోరోజూ మంత్రి నాదెళ్ల తనిఖీలు - సిఐడి విచారణ కోరుతామని వెల్లడి

**కాకినాడ,జూన్29 (జనంసాక్షి):**

రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కాకినాడలో రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖపై కాకినాడలో రెండో రోజు నిర్వహించిన సమీక్షను నిర్వహించారు. రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని ఆరోపించారు. అశోక ఇంటర్నేషనల్ హెచ్ 1 గోదాంను తనిఖీ చేసి నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యత లేని 5,300 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గోదాంలోని నిల్వలపై స్టాక్ రిజిస్టర్ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టును వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబం ఆక్రమించి అక్రమంగా బియ్యం ఎగుమతి చేస్తుందని ఆరోపించారు. రేషన్ బియ్యం అక్రమాల తనిఖీ కోసం బృందాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తనిఖీలు పూర్తయ్యేవరకు బియ్యం ఎగుమతులు ఆపేస్తామని వివరించారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళు ్తన్నాయని తెలిపారు. రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. టోల్‌గేట్‌ల వద్ద సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ జరుపుతాం. కాకినాడలో తొలిరోజు తనిఖీల్లో 6 గోదాముల్లో లోపాలు గుర్తించాం. రేషన్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తించాం. 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశాం. కాకినాడలో ఒక వ్యవస్థీకృత మాఫియా ఏర్పడింది. ఇక్కడి రేషన్ మాఫియా సొంత నౌకనే ఏర్పాటు చేసుకునే స్థాయిలో ఉంది. కాకినాడ పోర్టు అంటేనే అందరూ భయపడుతున్నారు. నిన్నటి తనిఖీల్లో ఆరు సంస్థల పాత్రను గుర్తించాం. వీటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం' అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# రసాయన పరిశ్రమలో పేలుడు

**భారీగా చెలరేగిన మంటలు**



**శ్రీకాకుళం,జూన్29 (జనంసాక్షి):**

తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమల్లో వరుస పేలుడు ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. శుక్రవారం షాద్‌నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృత్యువాత పడిన ఘటనను మరిచిపోక ముందే శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం లోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడతో ప్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. సరకా ల్యాబొరేటరీస్‌లో రియాక్టర్ పేలడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే పరిశ్రమ ప్రాంగణం ఆవరణలో ఉన్న పలు వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

జనంసాక్షి
జాతీయం అంతర్జాతీయం



## ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ మమ్మల్ని జైల్లో వేయించారేగానీ..

# ఎన్నడూ వేధించలేదు

## లాలూ ప్రసాద్ యాదవ్

పట్నా: దాదాపు 50 ఏళ్ల క్రితం ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ పై ఇటీవల రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దానికి ముందు ఆ అత్యయిక పరిస్థితిని ఉద్దేశించి ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. నాడు ఇందిర తమను జైల్లో పెట్టించారు కానీ.. ఎన్నడూ వేధించలేదని వ్యాఖ్యానించారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటు చేసిన కమిటీకి కన్వీనర్‌గా పనిచేశాను. అప్పుడు మెయింటినెన్స్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్ కింద జైల్లో పెట్టారు. 15 నెలలు జైల్లో ఉన్నాను. ఈ రోజు ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న మోదీ, జేపీ నడ్డా, ఇతర కేంద్రమంత్రుల గురించి మేం వినలేదు. ఇందిర ఎంతోమందిని జైల్లో వేయించారు కానీ.. ఎవరినీ వేధించలేదు. ఆమె కానీ, ప్రభుత్వంలోని మంత్రులు కానీ మమ్మల్ని దేశ వ్యతిరేకులని అనలేదు. మన ప్రజాస్వామ్యంపై 1975 నాటి స్థితి ఒక మరకలాంటిదే. కానీ, 2024లో విపక్షాలను గౌరవించని వారిని ఎవరూ మర్చిపోకూడదు" అని లాలూ ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. 1975" పేరిట ఒక కథనాన్ని షేర్ చేశారు. ఇటీవల పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.."ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి అధ్యాయం. రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి. అత్యయిక స్థితి నాటి రోజుల్లో దేశ ప్రజలు ఎన్నో బాధలు అనుభవించారు. కానీ అటువంటి రాజ్యాంగ విరుద్ధ శక్తులపై వ్యతిరేకంగా దేశం విజయం సాధించింది" అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించి, పౌరుల ప్రాథమిక హక్కుల్ని కాలరాసి.. రాజ్యాంగాన్ని అణగదొక్కినవారికి రాజ్యాంగంపై ప్రేమ నాటకాలాడే హక్కు లేదని ఇటీవల కాంగ్రెస్‌ను ఉద్దేశించి మోదీ ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే.



## శ్రీధర్‌కు డాక్టరేట్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
**వేములవాడ(జనంసాక్షి)**
కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఆసియ ఇంటర్ నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటి నిర్వహించిన సేర్మనీ అవార్డును వేములవాడ కు చెందిన లయన్స్ క్లబ్ జోనల్ ప్లాస్టిక్ అవేరేనెస్ చైర్మెన్ రాపెల్లి శ్రీధర్‌కు శనివారం అవార్డు ప్రదానం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీధర్ చేస్తున్న సమాజ సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగిందని ముందు ముందు మరెన్నో సేవలు చేయాలన్నారు.గత 10 సంవత్సరాలు నుండి శివదిక్ష స్వాములకు అన్నదాన సత్రం నిర్వహిస్తూ,కరోనా సమయంలో అయన చేసిన సేవలు, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చేసిన సేవలను గుర్తించి డాక్టరెట్ ఇవ్వడం జరిగిందన్నారు. యూనివర్సిటీ ఛైర్మెన్ బాబు విజయ్, యూనివర్సిటీ ఫౌండర్ డా. మనో కరణ్ మాజీ ఎమ్మెల్యే, రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి హరిదాస్, కర్ణాటక స్టేట్ బీజేపీ ప్రెసిడెంట్ నితీష్ శరణ, బెంగళూరు పురపాలక ఛైర్మెన్, శివదిక్ష ట్రస్ట్ ఇంచార్జి గుంటి కనుకయ్య, నీలూరి, బండ చందు పాల్గొన్నారు.

### అదనపు కలెక్టర్



## ఆకస్మిక తనిఖీ

**పెద్దపల్లి జూన్ 29(జనంసాక్షి):**
పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ను శనివారం లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు ట్యాంక్ బండ్ పై డస్ట్ బిన్స్ యూరినల్ టాయిలెట్స్ జట్టీలు ఇతరత్రా డెవలప్మెంట్స్ చేసి ట్యాంక్ బండ్ పరిసరాలు సుందరికరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

### బాలికలకు చట్టాలపై



## అవగాహన అవసరం

**అడిషనల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి సాయిశివ**
**ఎడపల్లి (జనంసాక్షి) :**
చిన్నతనంలోనే బాలికలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని బోధన్ అదనపు మొదటి శ్రేణి న్యాయమూర్తి సాయి శివ సూచించారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్, లీగల్ పర్యవేక్షకుడు వాజీదు హుస్సేన్, సీఐ నరేష్ కుమార్, ఎస్సై వంశీకృష్ణ, ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

## సరిహద్దుల్లో విషాదం

**లద్దాఖ్(జనంసాక్షి):** చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా-చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉద్ధృతి పెరిగి టీ-72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడం విచారకరంవారి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

# అంజన్నసేవలో ఏపీ డిప్యూటీ సీఎం

## కొండగట్టు దేవాలయంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకపూజలు



**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శిం చుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కళ్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కళ్యాణ్‌ను చేసేందుకు స్థాని కులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో శనివారం ఉద యం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమా నులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు.తుర్కపల్లి నుంచి బయ ల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కళ్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమాను లు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులి చ్చారు. అనంతరం అభి మానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు.ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేప ట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించ నున్నారు. ఈ క్రమంలోనే తమ ఇల వేల్పు అయిన కొండగట్టు ఆంజ నేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కాగా, గత ఏడాది ఎన్నికల కు ముందు ప్రచారం మొద లుపెట్టిన పవన్ కళ్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

# కనువిప్పు కలగని కేసీఆర్

**లోకసభ ఫలితాలతోనూ ఆయన వైఖరి మారలేదు ● ఎన్టీఆర్ పేరు ఎత్తడం సిగ్గుచేటు**

**టిడిపి కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి)**
ఫిరాయింపులకు పునాదులు వేసి ప్రతిపక్షం లేకుండా పది సంవత్సరాలు అవినీతి, అరాచక పాలన సాగించిన కేసీఆర్ మళ్లీ ప్రజలు ఆదరిస్తారని గజకర్ణ, గోకర్ణ విద్యలు చెప్పి తెలంగాణ ప్రజలను ఇంకా మోసం చేసే భ్రమలో కేసీఆర్ ఉన్నారని, మతితప్పితే ఎర్రగడ్డలో చూపించుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి, నగర అధ్యక్షులు రొడ్డ శ్రీధర్ ఒక ప్రకటన ద్వారా కెసిఆర్ కు సలహా ఇచ్చారు. ఎన్టీఆర్ ను గెలిపించినట్లే మళ్లీ ప్రజలు కేసీఆర్ను ఆదరిస్తారని అప్పటిదాకా ఓపిక పట్టాలని సిగ్గులేని మాటలు మాట్లాడటం, ఎన్టీఆర్ పేరుఎత్తే అర్హత కేసిఆర్‌కు ఉందా? ఉంటే నీ కొడుకు తారకరామారావు పేరును తొలగించి మాట్లాడితే బాగుంటుందన్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్ ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను అరువు తెచ్చు కొని పార్టీని నడిపి ఇప్పుడు శ్రీరంగనీతులు మాట్లాడడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని పిఎంగా కేసీఆర్ పోటీ చేస్తారని చెప్పిన కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో 17 సీట్లలో ఓడిపోయారు. కాకుండా 8 సీట్లు డిపాజిట్ కోల్పోయిన కెసిఆర్ కు కనువిప్పు కలగడం లేదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను నిన్నటి వరకు



గేటు దగ్గర కూడా రానివ్వని కేసీఆర్ ఇప్పుడు పిలిచి భోజనాలు పెట్టి పార్టీ మారొద్దని బ్రతిమాలడం కంటే ముక్కు నేలకు రాయడం మంచి దన్నారు. తెలుగు దేశం పార్టీకి మోసం చేసి ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడటం పిచ్చితనమే అన్నారు. అవినీతి అక్రమాలలో కేసీఆర్ నిర్దోషితాన్ని నిరూపించుకొని అధికారం గురించి మాట్లాడితే మంచిదన్నారు. కుటుంబం మొత్తం అవినీతిలో కూరుకుపోయిన కెసిఆర్ కు మాత్రం ఆహం తగ్గ డం లేదన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పెండింగ్ పనులపై అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేసి లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యారంగ సమస్యలు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యారంగంలో ఫీజుల దోపిడీ నియంత్రించాలని కనీస సౌకర్యాలు కల్పిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాన్నారు.



### అంబేద్కర్, జగ్జీవన్‌రాం

## విగ్రహాలు ఆవిష్కరించాలి

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతి**
**గోదావరిఖని, జూన్ 29, (జనంసాక్షి) :**
తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరణ చేయకుండా ఆర్టీసీ స్థలం అంటూ యాజమాన్యం అడ్డుపడుతుందని, ఆర్టీసీ ఎండి సజ్జనార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ అన్నారు. భారత దేశానికి వెలుగులు అందించిన మహానీ యులు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్, బాబుజగ్జీవన్ రాం విగ్రహాలను ఆవిష్కరించేలా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మినారాయణను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ శనివారం కలిసి వినతి పత్రం అందజేసి కోరారు .అదేవిధంగా విగ్రహాల ఆవిష్కరణ కోసం వెళ్లిన అంబేద్కర్ సంఘం నాయకులపై అన్యాయంగా కేసులు బనాయించారని, ఆ కేసులను తొలగించేలా చొరవ తీసుకోవాలని కోరారు.విగ్రహాలు నెలకొల్పిన సమయంలో అడ్డుపడని ఆర్టీసీ యాజమాన్యం, విగ్రహాల ఆవిష్కరణ సమయంలో అడ్డుపడటంబాధాకరమని, ఇకన్నైనా ఆర్టీసీ యాజమాన్యం విగ్రహాలు ఆవిష్కరణకు అడ్డుపడొద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నాగరాజుతోపాటు శేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## బీ-థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు జెన్కోకే అప్పగించాలి

- సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు వద్దు
- కేశోరామ్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి

**రామగుండం, జూన్ 29, (జనంసాక్షి)**
పట్టణంలోని బీ-థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానంలో. జెన్కో ద్వారానే నూతన విద్యుత్ కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని. సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తే ఉద్యమం తప్పదని. బీఆర్ఎస్ నాయకులు. కేశోరామ్ కాంట్రాక్టు కార్మిక సంగం అధ్యక్షులు కౌశిక హరి అన్నారు.శనివారం రామగుండం పట్టణంలోని అయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే తొలి వెలుగులు పంచిన స్థానిక 62.5మెగావాట్ల విద్యుత్ కేంద్రం మూత పడే పరిస్థితి నెలకొన్న సందర్భంగా. రాష్ట్ర ప్రభుత్వం దాని స్థానంలో సింగరేణి ఆధ్వర్యంలో 800 మెగా వాట్ల నూతన విద్యుత్ కేంద్ర స్థాపన కోసం మొగ్గు చూపుతుందని. సింగరేణి ద్వారా ఏర్పాటు చేస్తే ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటమే కాకుండా. కాంట్రాక్టు కార్మికులే ఎక్కువగా ఉంటారని. జెన్కో తో ఇక్కడ విడదీయరాని బంధం ఉందని అన్నారు. జెన్ కో ద్వారా ప్లాంట్ నిర్మిస్తే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గోదావరిఖని లో సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే అక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని. రా. రామగుండంలో జెన్ కో ఆధ్వర్యంలో. గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో నూతన విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు. 2010లో నూతన బీ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపన కోసం తాను మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి 660 ఐ 2 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ కేంద్రం ఏర్పాటకు ఒప్పించి నిధులు మంజూరు చేపిస్తే అప్పటి పరిస్థితులు. అప్పటి నాయకుల నిర్లక్ష్యంతో ఇతర ప్రాంతానికి తరలి పోయిందిన్నారు. రామగుండం నియోజకవర్గన్ని హాబ్ గా మార్చాలని తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయిన్నారు.నాయకులు ఇసుక. బూడిద. మట్టి మీద దృష్టి పెట్టడం మాని నియోజకవర్గం అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని అన్నారు. కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్. 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లత. కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంగం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్.నాయకులు తిరుపతి నాయక్. ముస్తఫా. మదికుంత శంకర్.కుక్క గంగ ప్రసాద్.శివరాత్రి గంగాధర్. మాడిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు

## డీఈవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**రామగిరి(జనంసాక్షి) :**పెద్దపెల్లి డిఇఓ పైన కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం బిజెపి రామగిరి బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపెల్లి విద్యాధికారి పైన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రామగిరి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ తెలిపారు. రామగిరి మండలంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా రేట్లు పెట్టుకొని పాఠ్యపుస్తకాలు, షూస్, యూనిఫామ్, పెన్నులు పెన్సిల్ లు కూడా అమ్ముతున్నారు. పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి మండల ఇన్చార్జి ఎంఈఓ పట్టించుకునే దాఖలాలు లేవు కేవలం మామూలుకే పరిమితమై విద్యాశాఖ ను అవి నీతి శాఖగా మార్చిన ఘనత జిల్లా విద్యాధికారికే దక్కిందని, పెద్దపెల్లి, గోదావరిఖని ,మంథని ప్రాంతాలలో ప్రైవేట్ పాఠశాలలు ఇష్టా రాజ్యంగా దోచుకుంటున్న అడగకుండా వారికి వత్తాసు పలుకుతూ విద్యాధికారులుగా చలామణి అవుతున్నారు ఇప్పటివరకు ఏ యొక్క పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవు, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టరా జ్యాంగ ఫీజులు తీసుకుంటూ దోపిడీ చేస్తూ విద్యను కూడా అమ్ముకుం టున్నాయి. నైపుణ్యత గల టీచర్లు కూడా లేరు కొందరు టీచర్లకు కూడా సరైన వేతనాలు ఇవ్వకపోవడం, పి.ఎఫ్ కట్ చేయకపోవడం వీటి అన్నిటి పైన చర్యలు తీసుకోవాన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం వెనుకబడిన తరగతుల వారికి ఉచిత విద్య అందించాలని, తక్కువ ఫీజులు తీసుకోవాలని నిబంధన ఉన్నా కూడా అవి పాటించడం లేదు వీళ్ళ దోపిడీకి సహకరిస్తున్న పెద్దపెల్లి జిల్లా డి ఈ ఓ పైన కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, డి ఈ ఓ ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని అన్నారు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు శ్రీధర్, శ్రీకాంత్, సురేష్, రమేష్, పిట్టల అరుణ్ పాల్గొన్నారు.

### ఉత్తర బంగాళాఖాతంలో

## అల్పపీడనం

హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి..ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది



## తట్టెడు బొగ్గు కూడా తవ్వనియ్యం

**ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఊరుకునేది లేదు: రాజురెడ్డి**

**గోదావరిఖని(జనంసాక్షి):**తట్టెడు బొగ్గును తెలంగాణలోని బొగ్గు బ్లాకుల నుండి ప్రైవేటు వ్యక్తులు తవ్వితీయకుండా అడ్డుకుంటామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి హెచ్చరించారు. శనివారం గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బొగ్గు, భూగర్భంలోని ఖనిజ నిక్షేపాలను ప్రైవేటు వ్యక్తులకు దారధత్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన దుర్మార్గమైన పద్ధతులకు మెరుగులు దిద్ది బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ బిల్లుకు టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కార్మికులు గమనించాలని ఆయన కోరారు.ఎంఎండిఆర్ 2015 చట్టాన్ని మూజువాని ఓటు ద్వారా బిజెపి ప్రభుత్వం ఆమోదించిన విషయాన్ని రాజిరెడ్డి గుర్తు చేశారు. బొగ్గు,



ఇతర ఖనిజాల తవ్వకంపై బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని రాజ్యసభలో బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు డిమాండ్ చేసిన విషయాన్ని వెల్లడించారు. బొగ్గు బ్లాకుల వేలం వేయటం అంటేనే బొగ్గు సంస్థల ప్రైవేటీకరణ అని ఆయన తేల్చి చెప్పారు. వేలం ప్రక్రియకు వ్యతిరేకంగా కలిసి వచ్చే కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలతో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి కె సురేందర్‌రెడ్డి, పర్లపల్లి రవి, జాహిద్‌పాషా, పింగిలి సంపత్‌రెడ్డి, చల్ల రవీందర్‌రెడ్డి, జాఫర్ హుస్సేన్, పోలాడి శ్రీనివాస్, దూట శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.



# శివ..శివా..

## రాజన్న కోడెలపై ఇంత నిర్లక్ష్యమా!

- ఆదాయంపైనున్న శ్రద్ధ మూగజీవాలపై లేదా?
- సరైన ఆదరణలేక పదుల సంఖ్యలో చనిపోతున్న వైనం
- గుట్టుచప్పుడు కాకుండా తీసుకొచ్చి పైపైనే పూడ్చిపెడుతుండటంతో పీక్కుతింటున్న కుక్కలు,పందులు



మృతి చెందిన కోడెను సరిగా పూడ్చకుండానే వదిలేసిన వైనం

వేములవాడ రాజన్న ఆలయానికి కోడె మొక్కుబడిన ద్వారానే సింహభాగం ఆదాయం వస్తుంది. స్వామివారికి భక్తులు సమర్పించిన నిజకోడెలను పట్టణంలోని తిప్పాపురం గోశాలలో, జగిత్యాల బస్టాండ్ ఏరియా ప్రాంతంలోని రెండు గోశాలలకు తరలిస్తారు.కోడెల సంరక్షణ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామంటూ అధికారులు ఆర్భాటాలు పలుకుతున్నా ఆ మూగజీవాల పరిస్థితి దయనీయంగానే ఉంటోంది. సరైన ఆదరణ లేక రోజుకు పదుల సంఖ్యలో కోడేలు మృతి చెందుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదు. చనిపోయిన వాటిని గుట్టు చప్పుడు కాకుండా తరలించి మూలవాగులో పైపైనే పూడ్చిపెట్టి సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కోడెల కళేబరాలను కుక్కలు,పందులు పీక్కుతింటున్నాయి. వెంటనే దేవాదయ శాఖ అధికారులు ఈ విషయమై ప్రత్యేక దృష్టిసారించివాటిని సంరక్షించాలని భక్తులు కోరుతున్నారు.

- రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

# ఆడబిడ్డకు అండగా కల్యాణలక్ష్మి

**ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట:ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,జూన్ 29 (జనంసాక్షి):**
ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీటవేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలాల అర్హులైన 208 మందికి కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి తో కలసి పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ వల్ల కాస్త ఆలస్యమైందని అన్నారు.ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగినప్పుడు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మి తోడ్పాటునందిస్తాయన్నారు. సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. మహిళా తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



కల్పించామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇండ్లు లేని వారికి త్వరలోనే వాటి నిర్మాణానికి బీసీలకు ఐదు లక్షలు ఇతరులకు ఆరు లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు కాబడి ఉన్నాయన్నారు..ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండు కూడా కొనసాగిస్తామన్నారు.. ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన ప్రజలకు అందిస్తామన్నారు.

# పేదలకు సొంతిళ్లే ప్రభుత్వ లక్ష్యం



- లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూం
- లబ్దిదారులకు ఇండ్ల కేటాయింపు
- ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి, జూన్ 29(జనంసాక్షి):**
స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొనీ లాటరీ పద్ధతిన 466 మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## జావెలిన్ త్రోయర్ మనుపై వేటు

పంచకుల (హరియాణా): ఆసియా చాంపియన్‌షిప రజత పతక విజేత, పారిస్ ఒలింపిక్స్ రేసులో ఉన్న యువ జావెలిన్ త్రోయర్ డీపీ మనుపై నాడా (జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ) ప్రాథమికంగా వేటు వేసింది. గత ఏప్రిల్‌లో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రీ సందర్భంగా మను నుంచి 'నాడా' రక్త నమూనాలను సేకరించింది. వాటిలో అనబోలిక్ ఉత్ప్రేరకం ఉండడంతో డోపింగ్ టెస్టులో మను పాజిటివ్‌గా తేలాడు. దీంతో అతడిపై ప్రాథమిక సస్పెన్షన్ విధిస్తున్నట్టు నాడా తెలిపింది. ప్రస్తుతం జరుగుతున్న జాతీయ అంతర్రాష్ట చాంపియన్‌షిప్పుకు దూరంగా ఉండాలని జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య ఆదేశించింది.



## నగాల్‌కు క్లిష్టమైన డ్రా

లండన్: ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో తొలి సారిగా ఆడబోతున్న భారత స్టార్ సుమిత్ నగాల్‌కు క్లిష్టమైన డ్రా ఎదురైంది. సోమవారం నుంచి జరిగే ఈ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో అతను తొలి రౌండ్‌లో ప్రపంచ 53వ ర్యాంకర్ మియోమిర్ కెక్మానోవిక్ (సెర్బియా)తో తలపడనున్నాడు. ఒకవేళ మెరుగైన ఆటతీరుతో ముందుకుసాగినా మూడో రౌండ్‌లో వరల్డ్ నెంబర్ వన్ జానిక్ సిన్నర్ ఎదురుకానున్నాడు. ఇక డిఫెండింగ్ చాంప్ అల్కారజ్, టాప్‌సీడ్ సిన్నర్ ఒకే పార్శ్వంలో పోటీపడనున్నారు. దీంతో అంతా సవ్యంగా సాగితే ఈ ఇద్దరూ సెమీసలో తలపడే చాన్సుంది. జొకోవిచ్ క్వాలిఫయర్ కోప్రివాతో టోర్నీ ఆరంభించను న్నాడు. పురుషుల డబుల్స్‌లో భారత్ నుంచి బోపన్న-ఎబ్డెన్ (ఆస్ట్రేలియా), శ్రీరామ్ బాలాజీ-జాన్సన్ (బ్రిటన్) తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# మహిళల టెస్టు @ 603

### 147 ఏళ్ల క్రికెట్ చరిత్రలో తొలిసారి

- పురుషులకు కూడా సాధ్యం కాని రికార్డు సాధించిన భారత ఉమెన్స్ జట్టు
- అర్ధ శతకాలు బాదిన సునే, మరిజానే..
- మహిళల టెస్టు క్రికెట్‌లో భారత్ సరికొత్త రికార్డు



మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో టీమిండియా జట్టు సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. మహిళ క్రికెట్‌లో ఇండియా అత్యధిక స్కోరును నమోదు చేసింది. దక్షిణాఫ్రికాతో చెన్నైలో జరుగుతున్న ఏకైక టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను ఇండియా ఆరు వికెట్ల నష్టానికి 603 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి రోజు తొలి ఇన్నింగ్స్‌లో 525 రన్స్ చేసిన ఇండియా, రెండవ రోజున మరో 78 రన్స్ జోడించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టెస్టు చరిత్రలోనే అత్యధిక టీమ్ స్కోరు చేసిన జట్టుగా ఇండియా నిలిచింది. గతంలో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 575 రన్స్ చేసింది. ఆ అత్యధిక స్కోరును ఇవాళ ఇండియా దాటేసింది. ఇండియన్ ఇన్నింగ్స్‌లో షఫాలీ వర్మ డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. షఫాలీ, స్మృతీ మందాన తొలి వికెట్‌కు అత్యధికంగా 292 రన్స్ జోడించారు. స్మృతీ మందాన 149 రన్స్ చేసి ఔటైంది. భారత వుమెన్ బ్యాటర్లలో రోడ్రిక్స్ 55, హర్మన్‌ప్రీత్ 69, రిచా ఘోష్ 86 రన్స్ చేశారు.

సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక టెస్టులో టీమిండియా పట్టు బిగించింది. తొలిరోజు వీరకొట్టుడు కొట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం అనంతరం దక్షిణాఫ్రికా బ్యాటర్లను బెంబేలెత్తించింది. స్పిన్ ఆల్‌రౌండర్ స్నేహ్ రానా (3/61) విజృంభణతో సఫారీ అమ్మాయిలు చేతులెత్తేశారు. ఓపెనర్లు స్వల్ప స్కోర్‌కే విఫలమైనా.. మిడిల్ ఆర్డర్‌లో సునే లుస్(65), మరిజానే కాప్(69 నాటౌట్)లు అర్ధ సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. దాంతో, ఆట ముగిసే సరికి దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 236 రన్స్ కొట్టింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో సఫారీ జట్టు 367 పరుగులు వెనకబడి ఉంది. వన్డే సిరీస్‌లో సఫారీలను వైట్ వాష్ చేసిన టీమిండియా ఏకైక టెస్టులోనూ అదరగొడుతోంది. తొలి రోజు ఓపెనర్ షఫాలీ వర్మ(205) డబుల్ సెంచరీకి స్మృతి మంధాన(149) శతకం.. జెమీమా రోడ్రిగ్స్(55) హాఫ్ సెంచరీతో తొలి రోజే 500 కొట్టేసింది. రెండో రోజు కూడా రీచా ఘోష్(86), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(69)లు సఫారీ బౌలర్లను ఆడుకున్నారు. వీళ్లిద్దరి విధ్వంసంతో 600 కొట్టేసిన భారత్.. 603 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. భారత స్కోర్ బోర్డు చూసి తొలి రోజే డీలా పడిన సఫారీలు.. అనంతరం బ్యాటింగ్‌లో తడబడ్డారు. స్పిన్నర్ స్నేహ్ రానా(3/61) ఓపెనర్లు డేంజరస్ లారా వొల్వార్ట్(20), అన్నెకె బోష్(39)లను ఔట్ చేసి సఫారీలను దెబ్బకొట్టింది. ఆ దశలో సునే లుస్(65), మరిజానే కాప్(69 నాటౌట్)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దింది. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ జట్టు స్కోర్ 150 దాటించింది.

అయితే.. దీప్తి శర్మ సూపర్ డెలివరీతో లినేను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. ఆ తర్వాత నడినే డి క్లెర్క్(27 నాటౌట్) సాయంతో మరిజానే జట్టును ఆదుకుంది. వీళ్లిద్దరూ ఐదో వికెట్‌కు 38 రన్స్ చేశారు. దాంతో, రెండో రోజు ఆట ముగిసే సరికి దక్షిణాఫ్రికా ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 367 పరుగులు వెనకబడింది.



## క్వార్టర్స్‌లో గాయత్రి- ట్రీసా జోడీ

యూఎస్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జోడీ సత్తాచాటుతోంది. మహిళల డబుల్స్ విభాగంలో అదిరే ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో చైనీస్ తైపీకి చెందిన సీ షాన్-హంగ్ జు జంటను 16-21, 21-11, 21-19తో చిత్తుగా ఓడించింది. తొలి గేమ్‌ను చేజార్చుకున్నప్పటికీ తర్వాత గాయత్రి-ట్రిసా జంట పట్టుదలతో పోరాడింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థిపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించింది. ఇక నిర్ణయాత్మక గేమ్‌లో ఎలాంటి పొరపాటు చేయకుండా మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్‌లో గాయత్రి-ట్రిసా జోడీ ఆరో సీడెడ్, జపాన్ ద్వయం రుయి హిరోకామి-యునా కటోతో తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు రజావత్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. చైనీస్ తైపీ ఆటగాడు హువాంగ్ కాయ్‌ను 21-18, 21-16తో మట్టికరిపించాడు. వరుస గేమ్‌ల్లో సత్తాచాటి ప్రత్యర్థిని చిత్తుచేశాడు. ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో చైనా ప్లేయర్ లీ లాన్ జితో అమీతుమి తేల్చుకోనున్నాడు.

మరోవైపు మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో మాళవిక బాన్సోద్ కూడా విజయఢంకా మోగించింది. తెరెజా స్వబికోవా (చెక్ రిపబ్లిక్)పై 15-21, 21-19, 21-14తో గెలుపొందింది. క్వార్టర్స్‌లో స్కాట్లాండ్ క్రీడాకారిణి క్రిస్టీ గిల్మర్‌తో మాళవిక పోటీపడనుంది.

## కొడుకుతో టెన్నిస్ స్టార్ సానియా మీర్జా




భారత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా గతంలో తన ఆట విషయంలో ఎప్పుడూ వార్తల్లో నిలిచేది. అయితే గత ఏడాది కాలంగా ఆమె తన వ్యక్తిగత జీవితం కారణంగా నిత్యం న్యూస్ లో ఉంటోంది.

పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ నుంచి ఆమె విడాకులు తీసుకుంది. 14 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలికింది. ప్రస్తుతం సానియా తన జీవితంలో చాలా కష్టతరమైన కాలాన్ని ఎదుర్కొంటోంది. అదే సమయంలో ఈ గడ్డు పరిస్థితులను అధిగమించేందుకు ఎంతో ట్రై చేస్తోందీ టెన్నిస్ స్టార్. తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ ముందుకు సాగుతోంది. సానియా ఇప్పుడు పూర్తి సమయాన్ని తన కుమారుడికే కేటాయిస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. అయితే ఎప్పుడూ షోయబ్ మూడో పెళ్లి వ్యవహారంపై కామెంట్స్ చేయలేదీ హైదరాబాదీ క్వీన్. అయితే కొన్నిసార్లు తన మసులోని భావోద్వేగాలను సోషల్ మీడియాలో వ్యక్తపరుస్తుంది సానియా. అలా తాజాగా ఆమె షేర్ చేసిన పోస్ట్ ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. సానియా మీర్జా తాజాగా తన కొడుకుతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేసింది. ఇందులో ఆమె టీ-షర్ట్‌పై 'నేను ఇప్పుడు బాగానే ఉంటున్నానని అనుకుంటున్నాను' అని అర్థం వచ్చేలా ఒక ఇంగ్లిష్ స్లోగన్ అర్థం ఉంది. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తు న్నారు.' మీరిద్దరూ చాలా అందంగా ఉన్నారు' అని ఒకరు కామెంట్ చేస్తే.. 'ఇది బెస్ట్ ఫొటో' మరొక యూజర్ రాసుకొచ్చారు. సానియా తన కుమారుడితో కలిసి ఫోటో షేర్ చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో సానియా తన కొడుకుతో కలిసి ఫోటోను పంచుకున్నప్పుడల్లా, అభిమానులు దానిని ప్రేమతో ముంచెత్తారు. తాజా పోస్ట్‌పై కూడా నెటిజన్లు క్రేజీ కామెంట్లు చేస్తున్నారు.

## జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య



**కుత్బుల్లాపూర్ జూన్ 29 ( జనం సాక్షి) :** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు స్థానికులు,పోలీస్ లు తెలిపిన ప్రకారం మెదక్ జిల్లా అల్లదుర్గం మండలం ముప్పరం గ్రామానికి చెందిన గాజుల అనిల్ కుమార్ (40)జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో ఉంటూ సొంతంగా ఉన్న అంబులెన్స్ వాహనాలను నడిపించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతని కి భార్య బాగ్య లక్ష్మి కుమారుడు,కూతురు లు ఉన్నారు.భాగ్య లక్ష్మి స్థానికంగా టిఫిన్ సెంటర్ నడిపిస్తూ ఉంది. అదే సమయంలో అనిల్ కు సమీప బంధువైన కృష్ణవేణితో వివాహేతర సంబంధాన్ని కలిగి ఉన్నాడు. అదే విషయంపై శు క్రవారం రాత్రి భార్య భాగ్యలక్ష్మి, అనిల్‌కు తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో శనివారం ఉదయం అనిల్ హత్యకు గురయ్యాడు. భాగ్యలక్ష్మి అనిల్‌ను ప్రవేట్ ఆసుపత్రికి తరలించింది. వైద్య పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి డాక్టర్లు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. భార్య భాగ్యలక్ష్మి సమాచారం మేరకు పోలీసులు ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీన పరుచు కున్నారు. సంఘటన స్థలాన్ని ఏసిపి హనుమంతరావు, సీఐ క్రాంతికుమార్‌లు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

**అక్రమ సంబంధమే కారణమా?**

మృతునికి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్‌లో ఓ వివాహితతో అక్రమ సంబంధం ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ అక్రమ సంబంధమే హత్యకు కారణమై ఉండొచ్చనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఈ మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు సకాలంలో రైతు బంధు అందజేయాలి

### సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి



**శామీర్ పేట్ (జనం సాక్షి ):** తెలంగాణ ప్రభుత్వం సూచనల మేరకు రైతులను ఉద్దేశించి ప్రత్యేక సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని శామీర్ పేట్ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి అన్నారు . శనివారం శామీర్ పేట్ మండల కేంద్రంలోని వ్యవ సాయదా రుల సేవ సహకార సంఘం కార్యాలయంలో ఉమ్మడి శామీర్ పేట్ మండలం సర్వసభ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు బంధు పై రైతులకు సూచనలు తెలియ జేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు ఇస్తే వరి సాగు చేసుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లు భాయి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్,వ్యవసాయ అధికారులు రవి, డైరెక్టర్లు భూమిరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఎంక తల చిన్న చెరువు రీ సర్వే

### చిన్న చెరువును కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపణ

**మోమిన్ పేట జూన్ 29 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్ కథల గ్రామ చెరువుకు సంబంధించిన భూమి 17. 32 గుంటలు సమానంగా ఉందని ఇరిగేషన్ శాఖ వారు ధ్రువీకరించారు అన్ని ఆధారాలు వినీత్ రాజ్ దగ్గర ఉన్నాయి మోమిన్ పేట మండల పరిధిలోని ఎంకతల గ్రామ పరిధిలోన్ని చిన్న చెరువును గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం సర్వే నిర్వహించగా చిన్న చెరువుకు సంబంధించిన భూమి17.32 గుంటలు భూమి ఉందని గతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు సైతం అంగీకరించారు ఇదిలా ఉండగా శనివారం సర్వే చేయగా15 గుంటల భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు 171..214 సర్వే నంబర్లో 15 గుంటలు అన్యక్రాంతము అయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు సర్వేలో సర్వేయర్ మహమ్మద్ గౌస్ ఆర్ఐ రాజు గ్రామస్తుల పాల్గొనగా భూ యజమాని వివరణ కోరగా2014 లో 16 ఎకరాల భూమి కొనుగోలు చేశానని రాజు సుధీర్ రాజు వినీత్ రాజు కొనుగోలు చేసినట్లు తెలిపారు అప్పటినుండి కోర్టు ద్వారా శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చారని దీంతోపాటు ఇరిగేషన్ శాఖ వారు చెరువు భూమి ఎక్కడ కబ్జాకు గురి కాలేదని విన్నవించారు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలి





- మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష
- దీక్ష శిబిరం నుంచి అరెస్టు చేసిన పోలీసు బలగాలు

**నవాబుపేట జూన్ 29( జనం సాక్షి) :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు ఈయనకు మద్దతుగా వెంకటయ్య పాండురంగారెడ్డి శ్రీనివాస్ అహ్మద్ అంజత్ రాజు శ్రీశైలం బంద్ అయ్యా రాజిరెడ్డి రవీందర్ రెడ్డి నర్సింలు శివ సురేష్ వెంకటయ్య తోపాటు దీక్ష శిబిరానికి మద్దతు తెలిపారు కొండల్ యాదవ్ ఆమరణ దీక్ష కొనసాగుతుండగానే మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మోమిన్ పేట సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఐదుగురు ఎస్ఐలతో 20 మంది అదనపు పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో దీక్ష శిబిరానికి చేరుకొని కొండల్ యాదవ్‌తో వాగ్వివాదానికి దిగారు దీంతో పోలీసులు అదనపు బలగాలని రప్పించి బలవంతంగా అరెస్టు చేసి మోమిన్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు అనంతరం దీక్ష శిబిరాన్ని పోలీసుల దగ్గరుండి తొలగించారు కొండల్ యాదవ్ తాను మరణించిన సరే యాదయ్యను పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు దీక్ష కొనసాగుతుందని పోలీస్ స్టేషన్లోని దీక్షకు దిగారు పార్టీ అధిష్టానం వర్గానికి సమాచారం ఇవ్వగా వారు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు అయినా దీక్ష విరభవించకుండా కొండల్ యాదవ్ దీక్ష కొనసాగించారు

## మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు ఇద్దరు పరార్


- నిందితుని వద్ద నుంచి 618 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్న శంషాబాద్ పోలీసులు
- విలువ సుమారు 74 లక్షల రూపాయలు



**శంషాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** నిషేధిత మత్తు పదార్థాలు వాడుతూ కలిగి ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి మత్తు పదార్థాలతో పాటు నిందితుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె .నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊటుపల్లి లోని కిషన్ గూడ లో నివాసం ఉంటున్న అంబాలాల్ సుతార్ (54) అనే వ్యక్తి ఫర్నిచర్ వ్యాపారం చేస్తు. నిషేధిత హెరాయిన్ కలిగి ఉన్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పంచులను వెంట తీసుకెళ్లి అతని ఇంటిపై దాడులు నిర్వహించారు. సోదాలలో 618 గ్రాముల హెరాయిన్/ మార్ఫైన్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పరార్ అయ్యా రు. దాని విలువ 74 లక్షల రూపాయల విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేశా రు. పట్టుబడ్డ నిందితుడు మత్తుకు బానిసగా మారాడు. పంచనామా నిర్వహించి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం

### తెలంగాణకు భారీ వర్ష సూచన



హైదరాబాద్,జూన్29: ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగు తుంది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. రెండ్రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం,కొత్తగూడెం, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి. .ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలూలతో కూడిన మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన/ స్థిరమైన ఉపరితల గాలులు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వీచే అవకాశం ఉంది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది? మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచనలు చేశారు. రానున్న రెండు రోజులు ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతుంది.

# తెలంగాణ సమస్యలపై గళం విప్పుతా

### పెద్దపల్లికి ఎంపి గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి, జూన్ 29( జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా నియంతృత్వ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గత పది ఏళ్లలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గొంతు విప్పి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను పార్లమెంట్లో గట్టిగా వినిపిస్తామని చెప్పుకొచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా జిల్లాకు వచ్చిన గడ్డం వంశీకృష్ణకు ఘనస్వాగతం పలికారు పార్టీ నాయకులు, కార్యకర్తలు.కాక అభిమానులు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

అందరం కలిసి స్పీకర్ ను ప్రశ్నించామని దీనిపై చర్చ జరపాలని కోరామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీ,అయోధ్యలో బీజేపీ ప్రభుత్వం నిర్మించిన టెర్మినల్స్,అండర్ పాస్ లు రోడ్లు పలు అభివృద్ధి పనులు ఎన్నికల కంటే ముందే తాము అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకున్నారన్నారు. ఇలాంటి జిమ్మిక్కులు వాడుకొని బీజేపీ మెజారిటీ సీట్లు సాధించిందని విమర్శించారు.

కాక ఆశీర్వాదంతో పెద్దపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పిన వంశీకృష్ణ.. తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
30 జూన్ 2024

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మహర్దశ




- **655 కోట్లతో 6 రహదార్ల నిర్మాణం**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 29 (జనం సాక్షి) :** గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రుల వద్ద లిస్ట్ లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు.

కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోదముద్ర పడిందని మంత్రి వివరించారు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో చురుకుగా కాంగ్రెస్

- **స్థానిక ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్న రాజకీయం**
- **పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టామన్న షబ్బీర్ అలీ**




**నిజామాబాద్, జూన్29 (జనంసాక్షి) :** ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి నేతలకు అవకాశం దొరికింది. ఇప్పటికే అంతా మళ్లీ పాతగూటికి చేరుతున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేలా అడుగుల వేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గత ఆరనెలలుగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలు పెరిగాయి. ఇప్పుడు కార్యకర్తలు కూడా ధైర్యంగా కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం, షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారు కావడంతో అనేక కార్యక్రమాలకు అవకాశం ఏర్పడింది. జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ ఇప్పటికే పలు కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో పార్టీ విస్తరణకు గల అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ప్రధానంగా జిల్లాలో పసుపు, ధాన్యం, ఎర్రజొన్న రైతుల సమస్యలపై పోరాడడం ద్వారా రైతుల్లో కొంత సానుభూతిని సాధించారు. ఈ విషయాల్లో బిఆర్ఎస్, బిజెపిలు విఫలం అయ్యాయని షబ్బీర్ అలీ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసామని అన్నారు. త్వరలోనే రుణమాఫీతో వారిలో మరింత భరోసా పెరగనుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీకి అడుగు పడుతోంది. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ



అనుసంధానం, పంట బీమా, వరికి క్వింటాల్‌కు రూ.2500 చెల్లిస్తామన్నారు. రేవంత్ రెడ్డి కూడా ఇప్పటికే పసుపు రైతుల పోరాటానికి మద్దతుగా నిలిచి ఇక్కడి కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. ఎన్నికల ఫలితాలు కూడా అనుకూలంగా రావడంతో ఇంతకాలం స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు నయాజోష్ వచ్చిందని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఆర్మూర్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ రైతు భరోసా దీక్ష విజయవంతమైంది. ఆశావహులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీనికితోడు మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ల వల్ల అదనపు బలంగా మారింది. జిల్లా రాజకీయాల్లో వీరు కూడా తమవంతుగా ఉత్సాహం నింపుతున్నారు. మధుయాష్కీ నిజామాబాద్ పార్లమెంట్ నుంచి రెండు పర్యాయాలు ప్రాతినిథ్యం వహించారు. ఆయనకు అధినాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలాగే, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్‌తో నాయకులకు, కార్యకర్తలకు చనువు వుంది. ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పటి నుంచి అందరితో సంబంధాలు ఉన్నాయి. మొత్తంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో క్రియాశీలకంగా ఉండాలని చాలామంది ముందుకు వస్తున్నారని అన్నారు. గత మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. అనేక చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకలేదు. కాంగ్రెస్‌కు నాయకత్వ కొరత ఉండడంతో అనేక మంది బీజేపీ వైపు మొగ్గు చూపారు. ఆ పార్టీ టికెట్ కోసం పోటీ పడ్డారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకులను పట్టించుకునే వారు లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ఈ సమస్యలు ఇక ఉండవని షబ్బీర్ అభిప్రాయపడ్డారు. మెల్లగా పాతవారందరూ మళ్లీ కాంగ్రెస్ పార్టీ గూటికి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారికి ఇప్పుడు మళ్లీ అవకాశం వచ్చింది. ముమ్మందు స్థానిక ఎన్నికలు ఉండడంతో పరిస్థితి మారుతోంది. స్థానిక ఎన్నికల్లో జిల్లాలో బలం చాటుతామని షబ్బీర్ అలీ కూడా ధీమాగా ఉన్నారు.

# స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ఉద్యోగాలపై ప్రత్యేక లైవ్

- **టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో భర్తీ చేసే కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరం జాబ్ క్యాలండర్ లో భాగంగా భర్తీ చేసే సుమారు 17,727 సిజిఎల్ పోస్టులకు సంబందించి తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేందుకు టి-సాట్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట వరకు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనుభవం కలిగిన బోధనా సిబ్బంది లైవ్ లో పరీక్షకు సంబందించిన సలహాలు-సూచనలు అందిస్తారన్నారు. పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు ఆదివారం జరిగే ప్రత్యేక లైవ్ లో పాల్గొని తమ సందేహాలను తీర్చుకునేందుకు 040 23556037, 040 23540726 టోల్ ఫ్రీ 1800 425 4039 ఫోన్ నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. ఎస్.ఎస్.సి సిజిఎల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 24వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా అక్టోబర్ లో టైర్-1(ప్రిలిమ్స్), డిసెంబర్ లో టైర్-2 (మేయిన్స్) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్.ఎస్.సి ప్రకటించిందన్నారు. జూన్ 30వ తేదీన లైవ్ అనంతరం జూలై ఒకటవ తేదీ ఉదయం 10 నుండి 11 గంటల వరకు గంట పాటు 122 రోజులు రికార్డెడ్ కంటెంట్ ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్ నెస్ అండ్ జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టులపై అవగాహన ప్రసారాలుంటాయని సీఈవో వేణుగోపాల్ రెడ్డి గుర్తు చేశారు.

# ఉభయ రాష్ట్రాల సమస్యలపై చర్చించాలి

- **ఉమ్మడిగా పోరాడితేనే సానుకూలత**



**హైదరాబాద్, జూన్29 (జనంసాక్షి) :** ఆర్థికస్థితి వెక్కిరిస్తున్న వేళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై గురుతర బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల ముందు లేవనెత్తిన వివిధ సమస్యలను నెమరు వేసుకుని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రధానంగా ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సి ఉంది. ఉదార పథకాలను పక్కన పెట్టి బొక్కసం నిండుకునేలా మెల్లగా అడుగులు వేయాలి. అనేక పథకాలను సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఆర్థిక క్రమశిక్షణ సాధ్యం కాదు. ఇందులో ప్రధానంగా ధరణి అక్రమాలను నిరోధించాలి. రైతుబంధును సరళీకరించాలి. చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే సాయం అందేలా చూడాలి. ఫామ్‌హౌజ్‌ల కోసం కొనుకున్న భూములకు రైతుబంధు అమలు చేయకుండా చూడాలి. కిలో రూపాయి బియ్యంపైనా సమీక్షించాలి. మార్కెట్లో బియ్యం ధరలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో కిలో రూపాయి బియ్యం ఇవ్వడం దోచి పెట్టడమే తప్ప మరోటి కాదు. ఇబ్బడిముబ్బడిగా ఉన్న తెల్లకార్డులను తొలగించాలి. పేదరికంపై హేతుబద్ధత ఆధారంగా ముందుకు సాగాలి. డబ్బుల పందేరం చేసే కార్యక్రమం లేదా పథకం ఏదైనా సమీక్షించాల్సిందే. ఎస్సీ కార్పోరేషన్ను పునరుద్దరించి దళితులు స్వయంశక్తితో ఎదిగేందుకు వడ్డీరహిత రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. అలాగే ఇబ్బడిముబ్బడిగా సలహాదారులను పెట్టే సంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వీటికి లక్షల్లో జీతాలు తగలేసి, ప్రభుత్వ ఖజానాను దివాళా తీయించడం మానుకోవాలి. ఇకపోతే విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడి సాధించాలి. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పార్లమెంట్ వేదికగా నిలదీయడంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు ముందుండాలి. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి పెంచలేక పోయాయి. అందువల్ల కేంద్రం నిర్మాణా త్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోవడంలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు. విభజన సమస్యల పరిష్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించలేదు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేసి..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నదో నిలదీయాలి. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి పెద్దగా పోరాడలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు ఇప్పుడు అవకాశంగా తీసుకోవాలి. ఇక్కడ కూటమి ప్రభుత్వం ఉన్నందున తగిన చొరవ తీసుకునేలా చంద్రబాబు కృషి చేయాలి. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను దెబ్బతీశాయి. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకున్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో ఎన్‌డిఎ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినందున గతంలో లాగా దూకుడు ప్రదర్శించకపోవచ్చు. కాబట్టి ఇరు తెలుగు రాష్ట్రాల నేతలు ఉమ్మడిగా పోరాటం చేస్తే మంచిది. తెలుగు రాష్ట్రాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా తెలంగాణకు సంబంధించి ఇక్కడి కాంగ్రెస్ గట్టిగా నిలదీయాల్సిందే. బిజెపి నేతలను కూడా నిలదీయాలి. లేకుంటే సమస్యలు సమస్యలుగానే ఉంటాయి.

# నార్సింగిలో ఇంజనీర్ దారుణ హత్య



**రాజేంద్రనగర్, జూన్ 29 (జనం సాక్షి) :** నగర శివారు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిర్యాల గ్రామంలో ఇంజనీర్ దారుణ హత్య కలకలం రేపింది. నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోల్కొండ చోట బజార్ కు చెందిన సయ్యద్ ఇదాయత్ అలీ (31) ఇంజనీర్ ను ఓ క్వాలీస్ కారులో మంచిర్యాలలోని గ్రీన్ ల్యాండ్స్ వద్ద నున్న నిర్మానుష్య ప్రాంతానికి తీసుకొని వచ్చి గొంతు కోసి హత మార్చినట్లు, నిందితుల కారు లో ఇద్దరు యువకులతో పాటు ఓ మహిళా ఉన్నట్లు, హత్య చేసిన అనంతరం కారును అక్కడి నుంచి వదిలిపెట్టి పారిపోయారని స్థానిక లేబర్ సమాచారంతో పోలీసులు తెలిపారు. మృతుడు సాదిలో ఇంజనీరింగ్ గా వృత్తి నిర్వహిస్తూ హైదరాబాద్ కు గత 20 రోజుల కిందట వచ్చారని, దుండగులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు.

# డిఎస్ మృతికి చంద్రబాబు సంతాపం

- **ఆయన మృతి రాజకీయాల్లో తీరని లోటని వెల్లడి**

**అమరావతి, జూన్29 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల సీఎం నారా చంద్రబాబు నాయడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న డీఎస్ మంత్రిగా, ఎంపిగా తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. శ్రీనివాస్ ఎప్పుడూ హూందాగా రాజకీయాలు చేసేవారని.. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు ప్రార్థించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్, కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వండి

- **జెడియూ సమావేశంలో నేతల డిమాండ్**

**పట్నా, జూన్ 29 (జనంసాక్షి) :** ఏపీలో అత్యధిక ఎంపీ సీట్లు సాధించిన టీడీపీ, ఇటు బిహార్‌లో గణనీయ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీయూ సాయంతో మూడోసారి ఎన్డీయే పగ్గాలు చేపట్టింది. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రధాని మోదీ ముందు పెద్ద కోరికలే కోరే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. వీటిని నిజం చేస్తూ నితీశ్ కుమార్.. మోదీ ముందు భారీ డిమాండ్ ఉంచారు. అదే ప్రత్యేక హోదా. ఏపీలాగే ఎన్నో ఏళ్ల నుంచి బిహార్ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అడుగుతోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా ఉన్నామని భావిస్తున్న జేడీయూ ఇదే అదనుగా భావిస్తూ ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తోంది. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది. హోదా లేకుంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. తీర్మానంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

# కేజ్రీవాల్‌ను విడిపించండి

- **బిజెపి కార్యాలయం ముందు ఆప్ ధర్నా**




**న్యూఢిల్లీ, జూన్29 (జనంసాక్షి) :** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. అందుకోసం శనివారం న్యూఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశాయి. కావాలనే కక్షసాధింపుతో కేజ్రీవాల్‌ను జైలుకు పరిమితం చేశారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్ పార్టీకి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో స్థానికంగా కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంకోవైపు కేజ్రీవాల్‌ను జైల్లోనే ఉంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని.. అందుకు అనుగుణంగా ఈడీ, సీబీఐ పరస్పరం సహకరించుకొంటున్నాయని ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరబ్ ఈ రోజు ఉదయం ఆరోపించారు.

# విమానాశ్రయాల్లో ప్రమాదాలు

- **కాంగ్రెస్ విమర్శలకు బిజెపి కౌంటర్**
- **నెహ్రూను నిందించొద్దంటూ ఎద్దేవా**

**న్యూఢిల్లీ, జూన్29 (జనంసాక్షి) :** భారీ వర్షాల కారణంగా దిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-1 పైకప్పులో కొంతభాగం శుక్రవారం కూలిన సంగతి తెలిసిందే. ఇది జరిగిన 24 గంటల్లోనే గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమానాశ్రయం లో పైకప్పుగా ఏర్పాటు చేసిన టెంట్ ఊడిపడిపోయింది. దీంతో వరుస ఘటనలను ఉద్దేశిస్తూ కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. వీటికి భాజపా గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ఘటనకు నెహ్రూను నిందించొద్దని, ఎందుకంటే ఆయన విమానాశ్రయాలు కట్టించలేకపోయారని ఎద్దేవా చేసింది. గుజరాత్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లో నీరు నిలవకుండా ఉండేందుకు మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో టెర్మినల్ వెలుపల ప్రయాణికుల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన టెంట్ కొంతభాగం చిరిగి కింద పడిపోయింది. దీంతో కాంగ్రెస్ నేతలు ఈ ఘటనపై స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఈ ఎయిర్‌పోర్టు ను గతేడాదే మోదీ ప్రారంభించారని, అప్పుడే కూలిపోయిం దని దుయ్యబట్టారు. దీనికి భాజపా ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందిస్తూ ప్రతిపక్ష పార్టీకి దీటు గా బదులిచ్చారు. ‘భారీ వర్షం, ఈదురు గాలుల కారణంగా రాజ్‌కోట్ ఎయిర్ పోర్టులోని క్లాత్ టెంట్ చిరిగిపోయింది. అంతేగానీ.. కట్టడం కూలినట్లు కాదు. ఇక, ఈ ఘటనకు మనం నెహ్రూ ను నిందించొద్దు. ఎందుకంటే ఆయన ప్రజలకు అవసరమైన స్థాయిలో విమానాశ్రయాలను నిర్మించలేదు. ఆయన హయాంలో మనమంతా డీఆర్‌డీవో ధ్రువీకరించిన ఎడ్లబండ్లలో ప్రయాణించాం‘ అని అన్నారు.

# సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

- **నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు**



**హైదరాబాద్, జూన్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన ’ధూం ధాం’లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గజ్జె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. ’మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా డప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం అని’ అంటూ సమాజంలో జరుగుతున్న దురాచారాలపై ఆయుధం ఎక్కుపెట్టిన సాయిచంద్ సామాజిక చైతన్యాన్ని రగిలించారు. అంతేకాదు, ’రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీకు తెలవదురా’ అంటూ నాడు ఉద్యమంలో ఆయన పాడిన పాట యావత్ తెలంగాణను ఉద్యమం దిశగా నడిపించింది. నాడు ఉద్యమ రథసారథి కేసీఆర్ ఎక్కడికెళ్లినా అక్కడికి సాయిచంద్ వెళ్లేవారు. ధూం ధాంలో కాలికి గజ్జె కట్టి ఆడిపాడే సాయిచంద్ అందరిలో తన ఆటపాటతో ఉద్యమ కాంక్షను రగిలించేవారు. అతడు పాట పాడితే సబ్బండవర్గాలు లయబద్ధంగా ఆడేవి. అతడు గజ్జె కట్టి ఆడితే ముల్లోకాలు ఊగేవి. అతడి గొంతులో అంతటి మాధుర్యం ఉండేది. అతని ఆటలో ఎంతటి మహత్తు ఉందో తెలియదు కానీ, ఊరూవాడా సయ్యాటలాడేవి. ధూం ధాం, అలయ్ బలయ్.. వేదిక ఏదైనా ఉండనీ, అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తనదైన శైలిలో పాట ద్వారా ప్రజలకు చాటిచెప్పిన సాయిచంద్.. తెలంగాణ ఎందుకు రావాలో ఘంటాపథంగా వివరించేవారు. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే నాటి ఉద్యమానికి పాటలతో ఊపిరులూదారు. తెలంగాణ సమాజాన్ని జాగృతపరిచారు. మహోన్నతమైన బాధ్యతను తలకెత్తుకొని గానమై గర్జించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370